తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

RNI NO.APTEL / 2013 /50370

సోమవారం 19.02.2024 | సంపుటి : 10 సంచిక : 220 | పేజీలు : 12 వెల: రూ. 4/- | Follow :

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ప్రపంచంతో హైదరాబాద్ పోటీపడుతోంది

శాంతి భద్రతలకు హైదరాబాద్ కేరాఫ్ • విజన్-2050 దిశగా ముందుకు

- తెలంగాణ అభివృద్ధికి మెగా మాస్టర్ ప్లాన్
- ఓఆర్ఆర్ సమీపంలో 25వేల ఎకరాల్లో హెల్త్, స్పోర్ట్స్, కాలుష్య రహిత పరిశ్రమలతో సిటీ ఏర్పాటు
- ఫార్మా సిటీలు కాదు.. ఫార్మా విలేజ్‌లు ఏర్పాటు చేస్తాం
- ప్రజలకు ఉపయోగపడేలా మెట్రో విస్తరణ చేపడతాం
- అపోహలు వద్దు.. చట్టాన్ని ఉల్లంఘిస్తే ఉపేక్షించేదిలేదు
- మాకు స్పష్టమైన విధానం ఉంది: సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్‌లోని నానక్‌రాంగూడలో అగ్నిమాపక శాఖ రాష్ట్ర ప్రధాన కార్యాలయం, కమాండ్ కంట్రోల్‌ను ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. చిత్రంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, అగ్నిమాపకదళ ఉన్నతాధికారులు

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణ అభివృద్ధికి మెగా మాస్టర్ ప్లాన్ తీసుకువస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. త్వరలో 2050 విజన్ దిశగా ముందుకు వెళ్తున్నామని చెప్పారు. హైదరాబాద్ ప్రపంచంతో పోటీ పడుతోందని, పెట్టుబడులకు అనువైన ప్రాంతమని స్పష్టం చేశారు. గత ముప్పై ఏళ్లలో రాజకీయాలు ఎలా ఉన్నప్పటికీ, నగర అభివృద్ధి కొనసాగిందని రేవంత్ రెడ్డి వివరించారు. హైదరాబాద్‌లోని నానక్‌రాంగూడలో అగ్నిమాపక శాఖ రాష్ట్ర ప్రధాన కార్యాలయం, కమాండ్ కంట్రోల్‌ను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అగ్నిమాపక శాఖ కేవలం అగ్ని ప్రమాదాల నివారణ కోసమే కాదని, విపత్కర పరిస్థితుల్లో కూడా వీరి సేవలు అమూల్యమని కొనియాడారు. అగ్నిప్రమాదాల్లో ప్రాణాలకు తెగించి ప్రజల ప్రాణాలు కాపాడే ఫైర్ సిబ్బంది సేవలు మరవలేనివన్నారు.

మిగతా 2లో..

> హైదరాబాద్ నగరం ప్రపంచంతో పోటీ పడుతోంది. త్వరలో 2050 విజన్ దిశగా ముందుకు వెళ్తాం. అర్బన్, రూరల్ తెలంగాణను అభివృద్ధి చేస్తాం. ఇక్కడ పెట్టుబడులకు అనువైన ప్రాంతమని, అందుకే మహానగరాన్ని అర్బన్, సెమీ అర్బన్, రూరల్ మూడు భాగాలుగా అభివృద్ధి చేస్తాం. ఫార్మాసిటీ కట్టలేదని కొంత మంది ఆరోపణలు చేస్తున్నారు. అవగాహన లేకుండా నిర్ణయాలు తీసుకుంటే, చివరకు పరిస్థితి మేడిగడ్డ వలే అవుతుంది. బాహ్యవలయ రహదారి సమీపంలోని 25వేల ఎకరాల్లో హెల్త్, స్పోర్ట్స్, కాలుష్య రహిత పరిశ్రమలతో ఒక సిటీని ఏర్పాటు చేయబోతున్నాం. రింగ్ రోడ్డు చుట్టూ మెట్రో రైలు సదుపాయం కూడా కల్పిస్తాం. హైదరాబాద్‌తో పాటు మొత్తం తెలంగాణ అభివృద్ధికి ప్రణాళికలు వేశాం
> – ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు

ఇందిరా క్రాంతి పథకం కింద కేటాయిస్తాం: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్(జనంసాక్షి): రాష్ట్రంలోని డ్వాక్రా మహిళలందరికీ ఇందిరా క్రాంతి పథకం కింద వడ్డీ లేని రుణాలు అందిస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన పోడు చట్టం ఆధారంగా, గిరిజనలకు పోడు పట్టాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. పోడు భూముల్లో వ్యవసాయం చేసుకుంటున్న వారిని ఇబ్బందులకు గురిచేయవద్దని అటవీ అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. మహిళల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఇవాళ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలోని ఐటీడీఏ కార్యాలయంలో జరిగిన పాలక మండలి సమావేశంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి భట్టి మాట్లాడుతూ ఇందిరా క్రాంతి పథకం కింద తెలంగాణ రాష్ట్రంలోని డ్వాక్రా మహిళలందరికీ వడ్డీ లేని రుణాలు అందిస్తామని స్పష్టం చేశారు. గత నాలుగేళ్లుగా ఐటీడీఏలో పాలకమండలి సమావేశం జరగలేదని, ఇప్పటి నుం చి ప్రతి మూడు నెలలకోసారి సమావేశం జరుగుతుందని భట్టి తెలిపారు. ఈ సమావేశంలో గిరిజనులకు విద్య, వైద్యం, వ్యవసాయం, ఉపాధి మొదలగు వాటిని మెరుగుపరిచే విధంగా అధికారులకు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగిందన్నారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం, వంట కార్మికులకు, ఆశా కార్యకర్తలకు సరైన సమయంలో

మిగతా 2లో..

మరో 62 మంది డీఎస్పీల బదిలీ

ఉత్వర్వులు జారీ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

హైదరాబాద్ (జనంసాక్షి): తెలంగాణ పోలీసు శాఖలో బదిలీలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే భారీగా డీఎస్పీలు, ఏఎస్పీలను బదిలీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం తాజాగా మరో 62 మంది డీఎస్పీలకు స్థానచలనం కలిగించింది. కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్‌లో పలువురు ఏసీపీలను

మిగతా 10లో..



వక్ఫ్ బోర్డు నూతన ఛైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా, బోర్డు సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. వారి వెంట రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ తదితరులు ఉన్నారు

జేపీ నడ్డా పదవీకాలం పొడిగింపు

జూన్ వరకు కొనసాగిస్తూ భాజపా అధిష్టానం నిర్ణయం

దిల్లీ(జనంసాక్షి): భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా పదవీ కాలాన్ని పొడిగించారు. ఈ ఏడాది జూన్ వరకు ఆయనే పార్టీ అధ్యక్షుడిగా వ్యవహరించనున్నారు. ఈ మేరకు భాజపా జాతీయ కార్యవర్గ సమావేశాల్లో నిర్ణయం తీసుకున్నారు. నడ్డా నాయకత్వంలో పలు రాష్ట్రాల్లో పార్టీ విజయం సాధించిందని, ఈ విజయోత్సాహాన్ని కొనసాగిస్తూ ఆయన పదవీకాలాన్ని పొడిగించేందుకు సన్నాహాలు జరుగుతున్నట్లు ఇటీవల కేంద్రమంత్రి హోంమంత్రి అమిత్ షా తెలిపారు. తాజాగా పార్టీ జాతీయ కార్యవర్గం ఈ నిర్ణయాన్ని ఆదివారం ఆమోదించింది.

మిగతా 10లో..

నిజామాబాద్‌లో పసుపు బోర్డు త్వరగా ఏర్పాటు చేయండి

కేంద్రానికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖ

హైదరాబాద్(జనంసాక్షి): జాతీయ పసుపు బోర్డు ఏర్పాటుపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కేంద్రానికి లేఖ రాశారు. తెలంగాణలోని నిజామాబాద్?లో పసుపు బోర్డును ఏర్పాటు చేయాలని కోరారు. 2023 ఇచ్చిన గెజిట్‌లో ఎక్కడా పసుపు బోర్డు ఏర్పాటు చేస్తారనే విషయం చెప్పలేదని తెలిపారు. జాతీయ పసుపు బోర్డును తెలంగాణలోని నిజామాబాద్ జిల్లాలో ఏర్పాటు చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో పసుపు బోర్డు ఏర్పాటు చేయాలనేది పసుపు రైతుల చిరకాల ఆకాంక్షనని, ఈ మేరకు కేంద్ర ప్రభుత్వానికి లేఖ ద్వారా తెలిపారు. గత పార్లమెంటు ఎన్నికలో పసుపు రైతులు పెద్ద ఎత్తున నిజామాబాద్ ఎంపీ స్థానానికి నామినేషన్లు వేసి నిరసన తెలిపా రన్నారు. అప్పుడు కేంద్రం స్పందించి పసుపు బోర్డు ఏర్పాటుకు స్పష్టమైన వాగ్దానం ఇచ్చిందని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. ఆ తర్వాత అక్టోబ రు 4, 2023న పసుపు బోర్డు ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం గెజిట్ విడుదల చేసిందని గుర్తు చేశారు. అందులో పసుపు బోర్డు ఎక్కడ ఏర్పాటు

మిగతా 10లో..

జార్ఖండ్ సీఎం శిబిరంలో కొత్త కుంపటి

చంపయీ సోరెన్‌కు కొత్త తలపోటు • అలిగిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు

రాంచీ(జనంసాక్షి): జార్ఖండ్‌లో కొత్తగా ఏర్పడిన చంపయీ సోరెన్ మంత్రి వర్గంలోని సొంత పార్టీకి చెందిన నలుగురు మంత్రులను తొలగించాలని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. తాజాగా 23వ తేదీ నుంచి మొదలయ్యే అసెంబ్లీ సమావేశాలను బహిష్కరిస్తామని దాదాపు 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అల్టిమేటం జారీ చేశారు. నిన్న సాయంత్రం వీరంతా దిల్లీకి చేరుకొన్నారు. పార్టీ హైకమాండ్ ఎదుట తమ నిరసన వ్యక్తం చేయాలని నిర్ణయించారు. తమ పార్టీకి చెందిన ఆలంగిర్ ఆలమ్‌కు, రామేశ్వర్ ఓరోన్, బన్నా గుప్తా, బాదల్ పత్రలేఖఖ్‌కు ఇటీవల చంపయీ సోరెన్ మంత్రి వర్గంలో స్థానం కల్పించిన విషయం తెలిసిందే. వాస్తవానికి వీరి పేర్లను కేబినెట్‌లో ప్రకటించిన వెంటనే ఎమ్మెల్యేలు రాజ్ భవన్‌లో ప్రమాణ స్వీకారాన్ని బహిష్కరిస్తామని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడికి

మిగతా 10లో..

హామీలపై కాంగ్రెస్‌ను ప్రశ్నించని బీజేపీ

తెలంగాణలో ఆ రెండు పార్టీలు ఒక్కటే: నిరంజన్ రెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ ఒక్కటే అని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీని గిల్లితే రాష్ట్రంలో బీజేపీ నేతలకు నొప్పి లేస్తున్నదని విమర్శించారు. బీఆర్ఎస్, కేసీఆర్ మీద బురదజల్లిన బీజేపీ కాంగ్రెస్‌ను హామీల విషయంలో ఎందుకు ప్రశ్నించడం లేదని నిరంజన్ రెడ్డి

మిగతా 2లో..

మాపై విమర్శలు సరికాదు

భారత్-చైనా విదేశాంగ మంత్రుల సమావేశంలో జైశంకర్ హితవు

మ్యూనిచ్(జనంసాక్షి): సరిహద్దు ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ భారత్-చైనా విదేశాంగ మంత్రులు శనివారం కొద్దిసేపు మాట్లాడుకొన్నారు. వీరి సమావేశానికి జర్మనీలోని మ్యూనిచ్ సెక్యూరిటీ కాన్ఫరెన్స్ వేదికగా మారింది. ఇదే వేదికపై అమెరికా సహా పలు పశ్చిమ దేశాల మంత్రులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విదేశీ మీడియాకు మరోసారి చురకలంటించారు. సదస్సు విరామ సమయంలో జైశంకర్ చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ మాట్లాడుకొన్నారు. వీరి మధ్య జరిగిన సంభాషణ వివరాలు మాత్రం వెల్లడి కాలేదు. దాదాపు ఆరు నెలల తర్వాత ఇరువురు నేతలు కలుసుకోవడం ప్రాధాన్యం సంతరించుకొంది. మరోవైపు ఇదే సదస్సులో అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్, జర్మనీ విదేశాంగ మంత్రి అన్నాలెనా బేర్‌బాక్‌తో కూడా జైశంకర్ భేటీ అయ్యారు. అనంతరం ఆయన్ను అంతర్జాతీయ మీడియా పలు ప్రశ్నలు అడిగింది. ఈ విలేకర్ల సమావేశ ప్రారంభంలో వ్యాఖ్యాత మాట్లాడుతూ భారత్ ఇంకా రష్యా నుంచి చమురు కొనుగోలు

మిగతా 2లో..

వచ్చే వంద రోజులు అత్యంత కీలకం

ప్రతి ఓటరు వద్దకు వెళ్లాలి • మూడోసారి గెలుపుపై అనుమానం అక్కర్లేదు

కార్యకర్తలకు ప్రధాని మోదీ సూచన • మూడో ఆర్థిక వ్యవస్థగా భారత్

మహిళల రక్షణ కోసం పటిష్టమైన చట్టాలు రూపొందించామని వ్యాఖ్య

న్యూఢిల్లీ(జనంసాక్షి): వచ్చే వంద రోజులు బీజేపీకి ఎంతో కీలకమని, అందరం కొత్త ఉత్సాహంతో పనిచేయాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. నవ భారత్ నిర్మాణం కోసం అహర్నిశలు పనిచేద్దామని అన్నారు. బీజేపీ జాతీయ మండలి సమావేశాల్లో ప్రధాని ఈ మేరకు వ్యాఖ్యానించారు. రానున్న వంద రోజులు బీజేపీకి అత్యంత కీలకమని, అందరూ కొత్త ఉత్సాహంతో పనిచేయాలని ప్రధాని మోదీ అన్నారు. నవ భారత్ నిర్మాణం కోసం అహర్నిశలు పనిచేద్దామని ఆయన పిలుపునిచ్చారు. బీజేపీ కార్యకర్తలు ప్రతి ఇంటికి, ప్రతి ఓటరు వద్దకు వెళ్లాలని మోదీ సూచించారు. పార్టీ కార్యకర్తలు 24 గంటలూ దేశానికి సేవ చేయడానికి ఏదో ఒకటి చేస్తూనే ఉంటారని మోదీ అన్నారు. దిల్లీలో రెండోరోజు జరుగుతున్న బీజేపీ జాతీయ మండలి సమావేశాల కార్యక్రమంలో ప్రధాని మోదీ ప్రసంగించారు. ఈసారి జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 370 సీట్ల మైలురాయిని అందుకోవాలని ప్రధాని మోదీ ఆకాం క్షించారు. బీజేపీ సైన్యాన్ని చూస్తే విపక్షాలకు భయం పుడుతోందని అన్నారు. ఈ దేశ కలలు బీజేపీ, ఎన్డీఏ కూటమి ప్రభుత్వంతోనే నెరవేరతాయని చెప్పారు. ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా

మిగతా 2లో..

మళ్లీ బీజేపీదే అధికారం

అనుమానమే లేదు: అమిత్ షా

10లో

హమాస్‌తో చర్చలు నిలిపివేశాం: నెతన్యాహు

వారి అసంబద్ధ డిమాండ్లు సరికాదని వ్యాఖ్య

టెల్‌అవీవ్(జనంసాక్షి): అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ విజ్ఞప్తి మేరకు సంధి చర్చల కోసం అంగీకరించిన ఇజ్రాయెల్.. అందుకోసం ప్రతినిధులను కైరోకు పంపింది. కానీ, ఒక దఫా సమావేశానికి హాజరైన వారు తిరిగి వెళ్లలేదు. దీంతో గత మంగళవారం నుంచి చర్చలు స్తంభించిపోయాయి. దీనిపై తాజాగా ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు స్పందించారు. హమాస్ నుంచి అసంబద్ధ డిమాండ్లు వస్తున్నాయని తెలిపారు. అందుకే చర్చలకు తిరిగి వెళ్లలేదని చెప్పారు. గాజాలో కాల్పుల విరమణతో పాటు 100 మంది ఇజ్రాయెలీలను విడిపించటమే లక్ష్యంగా ఈజిప్టు, ఖతర్ సంధి చర్చలకు మధ్యవర్తిత్వం వహించాయి. కానీ, ఇజ్రాయెల్ మరోమారు చర్చలకు వెళ్లకపోవటంతో మంగళవారం నుంచి అవి నిలిచిపోయాయి. "యుద్ధం ఆపేసి గాజాను హమాస్‌కు అప్పగించి

మిగతా 2లో..

మావోయిస్టుల దాడిలో సీఏఎఫ్ కమాండర్ మృతి

రాయ్‌పుర్(జనంసాక్షి): ఛత్తీస్‌గఢ్‌లో ఓ జవానుపై మావోయిస్టులు దుశ్చర్యకు పాల్పడ్డారు. కూరగాయలు కొనుగోలు చేసేందుకు వెళ్లిన సీఏఎఫ్ కమాండర్‌పై గొడ్డలితో దాడి చేశారు.

మిగతా 2లో..

డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు

ఇందిరా క్రాంతి పథకం కింద కేటాయిస్తాం

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

వేతనాలు పడటం లేదని తమ దృష్టికి వచ్చిందన్నారు. వీటన్నింటిపై అధికారులతో చర్చించి పరిష్కరిస్తామన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రోడ్డు రవాణా మార్గాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామని, జాతీయ రహదారి విస్తరణ పనులు త్వరలో చేపట్టనున్నట్లు రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. భద్రాచలం సీతారాముల ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. భద్రాచలం పట్టణంలో వరద నివారణకు త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. భద్రాచలం సమస్యలు మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య తమ దృష్టికి తెచ్చారని, వాటన్నింటినీ త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు.ప్రజలు తమపై ఉంచిన నమ్మకం మేరకు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడపటానికి ప్రత్యేక కృషి చేస్తామని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఐటీడీఏ పాలక మండలి సమావేశాలు సమయానికి నిర్వహించలేదని మండిపడ్డారు. ఇవాళ పాలకమండలి సమావేశాలు ఉన్నాయని తెలియడంతో మంత్రులందరూ హుటాహుటిన వచ్చారన్నారు. గిరిజనులకు సమస్యలను త్వరితగతిన తీర్చేందుకు అధికారులు చొరవ చూపాలని సమావేశంలో సూచించినట్లు తెలిపారు."తెలంగాణ రాష్ట్రంలోని డ్వాక్రా మహిళలందరికీ వడ్డీ లేని రుణాలు అందిస్తాం. మహిళల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. గత నాలుగేళ్లుగా ఐటీడీఏలో పాలకమండలి సమావేశం జరగలేదు. ఇక నుంచి ప్రతి మూడు నెలలకోసారి సమావేశం జరుగుతుంది. ఈ సమావేశంలో గిరిజనులకు విద్య, వైద్యం, వ్యవసాయం, ఉపాధి మొదలగు వాటిని మెరుగుపరిచే విధంగా అధికారులకు సూచనలు ఇచ్చాం" అని అన్నారు.

హమాస్‌తో చర్చలు నిలిపివేశాం

వెళ్లాలని డిమాండ్ చేస్తున్నారు. ఇజ్రాయెల్ జైల్లో ఉన్న వందలాది హంతకులకు విడిచిపెట్టాలంటున్నారు. అలాగే జెరూసలెంలో వివాదాస్పదంగా ఉన్న పవిత్ర స్థలంపైనా అసంబద్ధ డిమాండ్లు చేస్తున్నారు. ఇజ్రాయెల్ ప్రతినిధులు కైరోలో హమాస్ చెప్పేదంతా విన్నారు. ఏమైనా మార్పు వస్తుందేమోనని వేచి చూశారు. కానీ, అది జరగడం లేదు. వారి డిమాండ్లలో మార్పు కనిపించే వరకు మేం తిరిగి చర్చలకు వెళ్లబోం" అని నెతన్యాహు స్పష్టం చేశారు. ఏకపక్షంగా పాలస్తీనా స్వతంత్ర హోదాను గుర్తించే ప్రతిపాదనపై నెతన్యాహు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఒకవేళ అలా చేస్తే ఉగ్రవాదమే దానికి ప్రతిఫలంగా లభిస్తుందని వ్యాఖ్యానించారు. పాలస్తీనా గుర్తింపు అంశాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. ఒకవేళ అలాంటిదేమైనా జరిగినా.. ఎలాంటి షరతులు లేకుండా ఇరు పక్షాల మధ్య చర్చలతోనే సాధ్యపడాలన్నారు.మరోవైపు సంధి చర్చలు నిలిచిపోవడానికి ఇజ్రాయెలే కారణమని హమాస్ చీఫ్ ఇస్మాయిల్ హనియే ఆరోపించారు. గాజా నుంచి ఇజ్రాయెల్ ఉపసంహరణ, పాలస్తీనా ఖైదీల విడుదల విషయంలో రాజీ లేదని తేల్చి చెప్పారు.

భాజపాతో చేతులు కలిపి ఉంటే సోరెన్ జైలుకెళ్లేవారు కాదు

ఆయనకు నా సెల్యూట్: కేజ్రీవాల్

దిల్లీ(జనంసాక్షి÷:భాజపాతో చేతులు కలిపి ఉంటే ఝార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి, జేఎంఎం అధినేత హేమంత్ సోరెన్ కు ఈరోజు జైలులో ఉండాల్సిన పరిస్థితి వచ్చేది కాదని ఆప్ జాతీయ కన్వీనర్, దిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అన్నారు.ఇటీవల మనీలాండరింగ్ కేసులో హేమంత్ సోరెన్‌ను ఈడీ అరెస్టు చేసిన నేపథ్యంలో ఆయన సతీమణి కల్పనా ముర్ము సోరెన్‌తో కేజ్రీవాల్ ఫోన్‌లో సంభాషించారు. ఇలాంటి కష్ట సమయంలో తనకు ఫోన్ చేసి మద్దతు ప్రకటించిన ఆయనకు కల్పనా కృతజ్ఞతలు తెలిపారు. ఈ విషయాన్ని ఆమె 'ఎక్స్' వేదికగా వెల్లడించారు."

ఇకపై జీవరాశుల ఫొటో/వీడియో తీయొద్దు

తాలిబన్ల వింత నిబంధన

కాబూల్(జనంసాక్షి):అఫ్గానిస్థాన్ ను తమ ఆధీనంలోకి తీసుకున్న తర్వాత తాలిబన్లు పలు అంశాల్లో ఆంక్షలు విధించారు. ముఖ్యంగా మహిళల విద్య విషయంలో కఠినంగా వ్యవహరిస్తున్నారు.తాజాగా మరో వింత నిబంధనను తీసుకొచ్చారు. జీవరాశుల ఫొటోలు, వీడియోలు తీయొద్దని ఆదేశించారు. తాలిబన్ల పుట్టిల్లు కాందహార్‌లో ఈ నిబంధన అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ప్రావిన్స్ అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆదివారం స్థానిక అధికారులకు లేఖ రాసింది. "ఇకపై పరిపాలనా, సైనిక శాఖలు తమ అధికారిక, అనధికారిక సమావేశాల్లో జీవరాశుల ఫొటోలు, వీడియోలు తీయొద్దు. అది మంచి కంటే చెడుకు ఎక్కువ దారి తీయొచ్చు. అధికారుల కార్యకలాపాలను ఆడియో, అక్షర రూపంలో నిక్షిప్తం చేసుకోవడం ఉత్తమం" అని లేఖలో పేర్కొంది.ఇప్పటికే అఫ్గాన్‌లో పలు వార్తా సంస్థలు తమ ప్రసారాల్లో వ్యక్తులు, జంతువుల ఫొటోలు, వీడియోలు ప్రసారం చేయడంలేదు. 1996 – 2001 మధ్య పరిపాలించిన తాలిబన్లు టీవీ ప్రసారాల్లో జీవరాశులను చూపించడంపై ఆంక్షలు విధించారు. తర్వాత ప్రజా ప్రభుత్వం పాలన సమయంలో వీటికి సడలింపు లభించింది. రెండేళ్ల క్రితం తిరిగి తాలిబన్ పాలన ప్రారంభమైన నాటి నుంచి అదే నిబంధనను పలు మీడియా సంస్థలు అనధికారికంగా పాటిస్తున్నాయి.

ప్రపంచంతో హైదరాబాద్ పోటీపడుతోంది

ఎన్నో వేలాది నిర్మాణాలకు అనుమతులు ఇచ్చే అగ్నిమాపక శాఖకు భవనం లేకపోవడం సరికాదని రేవంత్‌రెడ్డి వివరించారు. ఏ నగరంలో శాంతి భద్రతలు ఉంటాయో అక్కడ అభివృద్ధి చెందుతుందని చెప్పారు. గత ముప్పై ఏళ్లుగా హైదరాబాద్ అభివృద్ధికి చంద్రబాబు, వైఎస్ఆర్, కేసీఆర్ ఎంతో కృషి చేశారని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా వారు తీసుకున్న నిర్ణయాలు, అనుభవాలను తమ ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తుందని పేర్కొన్నారు. హైదరాబాద్‌కు ముందుగా ఔటర్ రింగ్ రోడ్డును ప్రతిపాదనను చంద్రబాబు తీసుకువచ్చారని, దాన్ని కొనసాగిస్తూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పూర్తి చేశారని రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు.హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో రీజినల్ రింగ్ రోడ్డును త్వరలోనే తీసుకువస్తామని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. రింగ్ రోడ్డు చుట్టూ మెట్రో రైల్ సదుపాయం కూడా కల్పిస్తామని హమీ ఇచ్చారు. తెలంగాణ అభివృద్ధికి మెగా మాస్టర్ ప్లాన్ తీసుకువ స్తున్నామని చెప్పారు. త్వరలో 2050 విజన్ దిశగా తాము ముందుకు వెళ్లనున్నట్లు తెలిపారు. అర్బన్, రూరల్ తెలంగాణను అభివృద్ధి చేస్తామని రేవంత్‌రెడ్డి అన్నారు .హైదరాబాద్ నగరం ప్రపంచంతో పోటీ పడుతోందని, ఇక్కడ పెట్టుబడులకు అనువైన ప్రాంతమని, అందుకే మహానగరాన్ని అర్బన్, సెమీ అర్బన్, రూరల్ మూడు భాగాలుగా అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తామని రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ఫార్మాసిటీ కట్టలేదని కొంత మంది ఆరోపణలు చేస్తున్నారని రేవంత్‌రెడ్డి విమర్శించారు. అంతర్జాతీయ విమానాశ్రయం పక్కన ఫార్మా పరిశ్రమల ఏర్పాటు సరికాదని చెప్పారు. ఒకే చోట కాకుండా 10–15 ప్రాంతాల్లో ఫార్మా విలేజ్‌లు ఏర్పాటు చేస్తామని, కానీ ఒకేచోట 25 ఎకరాల్లో ఫార్మాసిటీ ఉంటే నగరం కలుషితం అవుతుందని తెలిపారు. అవగాహన లేకుండా నిర్ణయాలు తీసుకుంటే, మేడిగడ్డ వలే అవుతుందని వ్యాఖ్యానించారు. బాహ్యవలయ రహదారి సమీపంలోని 25వేల ఎకరాల్లో హెల్త్, స్పోర్ట్స్, కాలుష్య రహిత పరిశ్రమలతో ఒక సిటీని ఏర్పాటు చేయబోతున్నామని రెవంత్‌రెడ్డి తెలిపారు. అపోహలు వద్దని, తమ ప్రభుత్వానికి స్పష్టమైన విధానం ఉందని స్పష్టం చేశారు. ఆలోచించి నిర్ణయం తీసుకోవడం తమ విధానమని పేర్కొన్నారు. చట్టాన్ని ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదని రేవంత్‌రెడ్డి హెచ్చరించారు."శాంతి భద్రతలు బాగుంటేనే నగరం అభివృద్ధి చెందుతుంది. చంద్రబాబు, వైఎస్ఆర్, కేసీఆర్ హైదరాబాద్‌ను అభివృద్ధి చేశారు. అభివృద్ధి విషయంలో వారి నిర్ణయాలను ముందుకు తీసుకెళ్తాం. నగర శివారు ప్రాంతాలకు త్వరలోనే రీజినల్ రింగ్ రోడ్డు వస్తుంది. రింగ్ రోడ్డు చుట్టూ మెట్రో రైలు సదుపాయం కూడా కల్పిస్తాం. హైదరాబాద్‌తో పాటు మొత్తం తెలంగాణ అభివృద్ధికి ప్రణాళికలు వేశాం. అర్బన్, రూరల్ తెలంగాణ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక ఉంటుంది " అని అన్నారు.

కమల్‌నాథ్‌కు మద్దతుగా దిల్లీకి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు

మరింత ఆసక్తికరంగా మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ రాజకీయం

భోపాల్(జనంసాక్షి):మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ రాజకీయం మరింత ఆసక్తికరంగా మారింది. ఆదివారం కమల్‌నాథ్ వర్గం ఎమ్మెల్యేలు కొందరు దిల్లీకి చేరుకున్నారు.వీరంతా పార్టీ అగ్రనాయకత్వం ఫోన్‌కాల్స్‌కు స్పందించకపోవడంతో.. ఏం జరుగుతుందనే ఉత్కంఠ నెలకొంది. తమ నాయకుడు ఎలాంటి నిర్ణయం తీసుకున్నా, ఆయనకు మద్దతు ఇస్తామని దిల్లీ బయల్దేరడానికి ముందు వీరంతా వ్యాఖ్యానించినట్లు సన్నిహిత వర్గాలు తెలిపాయి.మరోవైపు కమల్‌నాథ్ ఎట్టి పరిస్థితుల్లోనూ పార్టీ వీడరని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దిగ్విజయ్ సింగ్ తెలిపారు. "ఐటీ, ఈడీ, సీబీఐ దాడులకు భయపడి ఆయన పార్టీ మారే వ్యక్తి కాదు. నిజమైన కాంగ్రెస్ నాయకుడు. ఆయన రాజకీయ ప్రయాణం మొదలైంది ఇక్కడే. పార్టీ ఆయనకు అన్ని రకాల పదవులు ఇచ్చింది. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ఆయన్ను మూడో కుమారుడిగా పేర్కొనేవారు. అటువంటి వ్యక్తి కాంగ్రెస్‌ను వీడతారా? అవన్నీ ఊహాగానాలే" అని దిగ్విజయ్ తెలిపారు.గతేడాది చివర్లో రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 66 స్థానాలకు పరిమితమైంది. దీనికి కమల్‌నాథ్ కారణమని పార్టీ అధిష్ఠానం భావిస్తోంది. దీంతోపాటు ఆయన కుమారుడు నకుల్ నాథ్ లోక్‌సభ అభ్యర్థిత్వంపై స్పష్టత లేకపోవడంతో శనివారం తండ్రీకుమారులు పార్టీ మారనున్నారనే ప్రచారం ఊపందుకుంది. ఈ క్రమంలో ఇద్దరు దిల్లీకి చేరుకున్నారు. మరోవైపు పార్టీ మార్పు జరిగితే ముందుగా సమాచారం ఇస్తానని విలేకరులతో కమల్‌నాథ్ చెప్పడం ఆ వార్తల్ని మరింత బలపరిచింది. అయితే, కాంగ్రెస్ నాయకులు మాత్రం వాటిని కొట్టిపారేశారు. మరోవైపు 66 మందిలో 23 మందిని తమతో తీసుకెళ్లేందుకు కమల్‌నాథ్ వర్గం ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. దానివల్ల పార్టీ ఫిరాయింపుల చట్టం తమకు వర్తించదని భావిస్తున్నట్లు సమాచారం.

మావోయిస్టులు దాడిలో సీఏఎఫ్ కమాండర్ మృతి

ఈ ఘటన బీజాపూర్ జిల్లాలో ఆదివారం చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దర్భ డివిజన్ కుట్రు పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలీసు క్యాంపు నుంచి తేజు రామ్ భూర్య కూరగాయలు తీసుకురావటానికి సిబ్బందితో కలసి బయల్దేరాడు. అకస్మాత్తుగా మావోయిస్టులు అక్కడకు వచ్చి రామ్‌పై గొడ్డలితో దాడి చేశారు. దీంతో బాధితుడు అక్కడికక్కడే మరణించాడు. వెంటనే భద్రతా సిబ్బంది శిబిరంలోని బలగాలను అప్రమత్తం చేశారు. అదనపు దళాలతో సంఘటనా స్థలానికి చేరుకునే సమయానికి దుండగులు అక్కడ నుంచి తప్పించుకున్నారు.

మాపై లేనిపోని విమర్శలు సరికాదు

చేస్తోందని వారికి ఉప్పందించాడు. దీనికి మన విదేశాంగ మంత్రి స్పందిస్తూ.. "ఆ విషయాన్ని ఓ సమస్యగా ఎందుకు చిత్రీకరిస్తున్నారు? భారత్ తెలివైంది.. తగినన్ని అవకాశాలు వచ్చాయి. ఈ విషయంలో మమ్మల్ని అభినందించాలే కానీ, విమర్శించకూడదు. అయినా, ఇతరులకు ఇదొక సమస్య అని నేను అనుకోను. ఎటువంటి సెంటిమెంట్‌కు చోటు లేని వ్యవహారం. మంచి భాగస్వాములు అప్పన్లు ఇస్తారు.. తెలివైన భాగస్వాములు వాటిల్లో కొన్ని ఎంచుకొంటారు" అని పేర్కొన్నారు. అదే సమయంలో అక్కడున్న బ్లింకెన్, బేర్‌బాక్ నవ్వుతూ మిన్నకుండిపోయారు.అక్టోబర్ 7వ తేదీన ఇజ్రాయెల్‌పై జరిగిన దానిని ఉగ్రదాడిగా జైశంకర్ అభివర్ణించారు. అదే సమయంలో టెల్‌అవీవ్ కూడా తన ప్రతిస్పందన వేళ అంతర్జాతీయ చట్టాలను దృష్టిలో పెట్టుకోవాలన్నారు.

జైన ముని ఆచార్య విద్యాసాగర్ మహారాజ్ కన్నుమూత..

ప్రధాని మోదీ సంతాపం

దిల్లీ(జనంసాక్షి):జైన గురువు ఆచార్య విద్యాసాగర్ మహారాజ్‌కన్నుమూశారు. చత్తీస్‌గఢ్‌లోని డోంగర్‌గఢ్ తీర్థంలో కొన్ని రోజులుగా ఆయన దీక్షలో ఉన్నారు. ఈ క్రమంలోనే అనారోగ్యానికి గురయ్యారు. దీంతో సల్లేఖనదీక్ష చేపట్టి స్వచ్ఛందంగా మూడు రోజుల నుంచి ఆహారం, పానీయాలు తీసుకోవడం మానేసిన ఆయన ఆదివారం తుదిశ్వాస విడిచారు. ఆయన మరణ వార్త తెలుసుకున్న ప్రధాని నరేంద్ర మోదీ సంతాపం వ్యక్తం చేశారు. "ఆచార్య విద్యాసాగర్ మహారాజ్ మరణం దేశానికి తీరని లోటు. ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యం కోసం ఎంతో కృషి చేశారు. ఆయన సేవ చిరస్మరణీయం. పేదరిక నిర్మూ లన, సమాజ ఆరోగ్యం, విద్యను ప్రోత్సహించడానికి జీవితాన్ని అంకితం చేశారు

పెళ్లింట విషాదం

బాణసంచా పేలి అగ్ని ప్రమాదం

నరసరావుపేట(జనంసాక్షి):పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలోని అరండాల్ పేటలో పెళ్లి ఇంట్లో అపశృతి చోటు చేసుకుంది. బాణసంచా పేలి పెళ్లి పందిరి, ఆటో దగ్ధమయ్యాయి.ఆదివారం రాత్రి 11 గంటలకు పెళ్లి జరగాల్సి ఉంది. కాగా.. అందరూ మండపానికి బయల్దేరి వెళ్లే క్రమంలో ఇంటి ముందు బాణసంచా కాల్చారు. దీంతో నిప్పు రవ్వలు పక్కనే ఉన్న బాణ సంచా ఆటోలో పడ్డాయి.ఈ ప్రమాదంలో ఆటో, పెళ్లి పందిరి, ఇతర సామగ్రి పూర్తిగా దగ్ధమయ్యాయి. స్థానికులు స్పందించి మంటలను ఆర్పివేశారు. స్థానికులు భయాందోళనకు గుర య్యారు.

వచ్చే వంద రోజులు అత్యంత కీలకం

భారత్ త్వరలోనే అవతరిస్తుందని మోదీ పునరుద్ఘాటించారు. అలా మారుస్తానని తాను గ్యారంటీ ఇస్తున్నాని తెలిపారు."గత పదేళ్లలో దేశ రూపురేఖలు మారిపోయాయి. భారత దేశ అభివృద్ధిని ప్రపంచమంతా గుర్తిస్తోంది. దేశం కోసం మనం చేయాల్సింది ఇంకా చాలా ఉంది. బీజేపీకి యువశక్తి, నారీశక్తి, కిసాన్ శక్తి ప్రధాన బలం. మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ఆరోగ్యకరమైన మహిళలతోనే ఆరోగ్యవం తమైన దేశం సాధ్యం. పోషణ్ అభియాన్ కింద గర్భిణీ లకు పోషకాహారం అందిస్తున్నాం. గడిచిన పదేళ్లలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు."అని అన్నారు

'మహిళల రక్షణ కోసం పటిష్టమైన చట్టాలు'

10 కోట్ల మంది మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఇచ్చామని, 25 కోట్ల ఇళ్లకు మరుగుదొడ్లు నిర్మించామని మోదీ అన్నారు. టాయిలెట్ల నిర్మాణం అంటే గోడల నిర్మాణం కాదని, మహిళల గౌరవం పెంచేవి అని చెప్పారు. మూడు కోట్ల మంది మహిళలను లక్షాధికారులుగా మార్చాలని నిర్ణయించామని మోదీ తన ప్రసంగంలో పేర్కొన్నారు. మహిళల రక్షణ కోసం పటిష్టమైన చట్టాలు తెచ్చామని ఈ సందర్భంగా గుర్తుచేశారు. రికార్డు స్థాయిలో ఆస్పత్రులు, మెడికల్ కాలేజీలు నిర్మించామని, ప్రతి ఇంటికి మంచినీరు అందించడం లక్ష్యమని మోదీ చెప్పారు. వ్యవసాయంలో అత్యాధునిక పరికరాలు మన రైతులు వాడాలి ఆయన ఆకాంక్షించారు.

జాతీయ మండలి సమావేశాల్లో బేజేపీ తీర్మానం

అయోధ్య రామ మందిరంపై దిల్లీలో జరిగిన జాతీయ మండలి సమావేశాల్లో బీజేపీ తీర్మానం చేసింది. అయోధ్య రామ మందిరం రానున్న వెయ్యేళ్లు దేశంలో రామ రాజ్య స్థాపనను తెలియజేస్తుందని పేర్కొంది. రాముని జన్మస్థలంలో రామ మందిర నిర్మాణం చరిత్రాత్మకమని, దేశం సాధించిన గొప్ప విజయమని తెలిపింది. భారతీయ నాగరికత, సంస్కృతికి సంబంధించిన ప్రతి అంశంలోనూ శ్రీరాముడు, సీత, రామాయణం ఉండటం గమనార్హమని పేర్కొంది. భారత రాజ్యాంగం ప్రజాస్వామ్య విలువలు, అందరికీ న్యాయం కోసం అంకితమైందని, వాటిని రామరాజ్యం ఆదర్శాల నుంచే ప్రేరణ పొందిందని బీజేపీ తీర్మానించింది. భారత రాజ్యాంగం మూల ప్రతిలోని ప్రాథమిక హక్కుల సెక్షన్‌లో రాముడు, సీత, లక్షణుల చిత్రం ఉందని గుర్తు చేసింది. ప్రాథమిక హక్కులకు స్ఫూర్తి శ్రీరాముడేనని దాని ద్వారా అర్థమవుతుందని తెలిపింది. మహాత్మ గాంధీ హృదయంలో కూడా రామ రాజ్యం ఆలోచన ఉందని అదే నిజమైన ప్రజాస్వామ్యం అని గాంధీ అనేవారని ఆ తీర్మానం పేర్కొంది.

మూడోసారి గెలుపుపై అనుమానం అక్కర్లేదు

నవభారత్ నిర్మాణం కోసం అహర్నిశలు పనిచేద్దామని భాజపా శ్రేణులకు ఆ పార్టీ నేత, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. భాజపా జాతీయ మండలి సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. వచ్చే వంద రోజులు పార్టీకి ఎంతో కీలకమని, ఈసారి 370 సీట్ల మైలురాయిని అందుకోవాలన్నారు. 'గడిచిన పదేళ్లలో దేశ రూపురేఖలు మారిపోయాయి. 25 కోట్లమంది పేదరికం నుంచి బయటపడ్డారు. భారత్ అభివృద్ధిని ప్రపంచమంతా గుర్తిస్తోంది. దేశం కోసం మనం చేయాల్సింది ఇంకా చాలా ఉంది. ఏక్‌భారత్, శ్రేష్ఠ్ భారత్ అన్నదే మన నినాదం"అని తెలిపారు" మూడోసారి గెలుపుపై ఎవరికీ ఎలాంటి అనుమానం అక్కర్లేదు. రాజకీయ పండితులెవరికీ మన గెలుపు కారణాలు దొరకవు. నేను వీధుల వెంట వెళ్తున్నప్పుడు ప్రజల ఆశీర్వాద వర్షం కురుస్తోంది. భిన్నత్వంలో ఏకత్వం అనేది భారతీయ మూలసూత్రం. భిన్నత్వంలో ఏకత్వం మరింత బలోపేతం దిశగానే పనిచేస్తున్నాం"అని ప్రధాని మోదీ చెప్పారు.

"నిరంతర త్యాగాల వల్లే ప్రజల విశ్వాసం చూరగొన్నాం.

ప్రతిపక్షాలు అని చెప్పే పార్టీలన్నీ కుటుంబ పార్టీలే. అక్కడ అధికారం వారసత్వంగా సంక్రమిస్తుంది. భాజపా వారసత్వ రాజకీయాలకు వ్యతిరేకం. దేశంలో అనేక అనర్థాలకు కాంగ్రెస్ పార్టీయే కారణం. అధికారం సంపాదించాలనే ఆలోచన తప్ప దేశాభివృద్ధికి ఆ పార్టీ వద్ద అజెండా లేదు. రక్షణ దళాల సామర్థ్యంపై కాంగ్రెస్‌కు స్పష్టత లేదు. నూతన సాంకేతిక పరిజ్ఞానం, నవీన ఆయుధ సంపత్తితో సైనిక దళాలను బలోపేతం చేశాం. కానీ, ఆ పార్టీ నిరంతరం రక్షణ దళాల సామర్థ్యాన్ని శంకిస్తుంది. ప్రజలందరికీ ఒక్కటే విజ్ఞప్తి. మోదీపై కోపంతో కాంగ్రెస్‌కు ఓటేస్తే పూడ్చలేని నష్టం జరుగుతుంది" అని ప్రధాని వ్యాఖ్యానించారు."నిజాయతీ, సుపరిపాలనను ప్రజలు ఆదరిస్తారు. గత పదేళ్లలో ప్రాంతీయ భేదం లేకుండా దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాం. పేద, మధ్యతరగతి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగయ్యాయి. కుంభకోణాలు లేని పాలన అందించాం. ఉగ్రవాదాన్ని అణచివేశాం. మౌలిక సదుపాయాలు మెరుగైతే యువతకు మరిన్ని ఉద్యోగావకాశాలు లభిస్తాయి. జీఎస్టీ వసూళ్లు 11 లక్షల కోట్లకు పెరిగాయి. పన్నుల రూపంలో లభించే ఆదాయం పెరగడంతో అభివృద్ధి పథకాల అమలు మెరుగవుతోంది. సేద్యంలో ఆధునిక పద్ధతులను అవలంబించినప్పుడే రైతుల ఆదాయం రెట్టింపు అవుతుంది. అణగారిన వర్గాల అభివృద్ధే మా ప్రభుత్వ లక్ష్యం" అని మోదీ తెలిపారు.దేశంలోని మహిళలు, పేదలు, యువత కలల్ని నెరవేర్చడమే తన లక్ష్యమని తెలిపారు. "ఆరోగ్యకరమైన మహిళలతోనే ఆరోగ్యవంతమైన దేశం సాకారమవుతుంది. పోషణ్ అభియాన్ కింద గర్భిణులకు పోషకాహారం అందిస్తున్నాం. 10 కోట్ల మంది మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఇచ్చాం. వారి రక్షణ కోసం కఠినమైన చట్టాలను తీసుకొచ్చాం. రికార్డు స్థాయిలో ఆస్పత్రులు, వైద్య కళాశాలలు నిర్మించాం. 25 కోట్ల ఇళ్లకు శౌచాలయ సదుపాయం కల్పించాం" అని వెల్లడించారు."ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరిస్తుంది. ఇది మోదీ గ్యారెంటీ. పశ్చిమాసియా దేశాలతో భారత్ సంబంధాలు గతంలో కంటే మెరుగయ్యాయి. సాంకేతికత, ఆహార పదార్థాలను ఎక్కువగా ఎగుమతి చేస్తున్నాం. ఇంధన రంగంలో వస్తున్న మార్పులు దేశానికి కొత్త మార్గాలు వేస్తున్నాయి. ఓడరేవులు, పారిశ్రామిక పార్కుల అనుసంధానంతో ఎగుమతులు పెరుగుతున్నాయి. గ్రీన్ ఎనర్జీ, సౌర విద్యుత్‌లు దేశానికి కొత్త ఆదాయ వనరులుగా మారుతున్నాయి" అని ప్రధాని తన ప్రసంగంలో తెలిపారు.

హామీలపై కాంగ్రెస్‌ను ప్రశ్నించని బీజేపీ

అడిగారు. తెలంగాణ భవన్‌లో నిరంజన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.ఉచిత బస్సు తప్ప 72 రోజు లలో కొత్తగా రాష్ట్రంలో ప్రజలకు ఒరిగింది ఏమీ లేదన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో సమస్యలు, హామీలకు పరిష్కారం లేదు.. ప్రత్యామ్నా యం లేదు. గత ప్రభుత్వం ఏం చేసింది..? అంతకన్నా ఏం మెరుగ్గా చేస్తాం అన్నది ప్రభుత్వం చెప్పకపోవడం విచారకరం. కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు సంబంధించి బడ్జెట్‌లో సరిపడా కేటాయింపులు లేవు. 72 రోజులలోనే గ్యారంటీల అమలు సాధ్యం కాదని బడ్జెట్ ద్వారా తేల్చిచెప్పిందని నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు.మేడిగడ్డలో మూడు పిల్లర్ల కుంగుబాటును భూతద్దంలో చూపి గత ప్రభుత్వ తొమ్మిదిన్నరేళ్ల పాలనను బద్నాం చేసే ప్రయత్నం జరుగుతున్నదని మాజీ మంత్రి మండిపడ్డారు. హరీష్ రావు జవాబులకు కాంగ్రెస్ మంత్రులు, ముఖ్యమంత్రి తట్టుకోలేకపోయారు. అందుకే అసెంబ్లీలో అడుగడుగునా అడ్డంకులు సృష్టించారు. సాంప్రదాయాలకు భిన్నంగా ఇరిగేషన్ చర్చకు ఇతర శాఖల మంత్రులు స్పందించడం విడ్డూరం అని పేర్కొన్నారు.15 నెలల క్రితం హిమాచల్, 8 నెలల క్రితం కర్ణాటకలో, 72 రోజుల క్రితం తెలంగాణలో.. 10, 5, 6 గ్యారంటీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీల అమలులో విఫలమయిందని ధ్వజమెత్తారు. తొమ్మిదేళ్ల తర్వాత రాష్ట్రంలో తిరిగి కరంటు కోతలు మొదలయ్యాయి. మూడెకరాలకు మించి రైతుబంధు ఇంత వరకూ ఇవ్వలేదు. రైతుభరోసా అమలు చేస్తారా ? చేయరా ? ఇచ్చిన మాట ప్రకారం ఎకరాకు రూ.15 వేలు ఇవ్వడం మీద ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.కాళేశ్వరాన్ని అడ్డు పెట్టుకుని తప్పించుకునే ప్రయత్నంలో కాంగ్రెస్ ఉన్నదని నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. కాళేశ్వరంపై అత్యున్నతస్థాయిలో విచారణ జరిపించండి. ప్రభుత్వం మీ చేతిలోనే ఉన్నది. ఏ చర్యకైనా, విచారణకైనా బీఆర్ఎస్ సిద్ధం. బీఆర్ఎస్ మీద కక్ష్యతో రైతులకు వచ్చే నీళ్ల విషయంలో అన్యాయం చేయవద్దు. కాళేశ్వరం కింద ఉన్న రిజర్వాయర్లు, టన్నెళ్లను వాడుకునేందుకు అవకాశం ఉన్నదని నిరంజన్ రెడ్డి తెలిపారు.కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ల సరఫరా విషయంలో స్పష్టత లేదు. పేర్లు మారుస్తారా ? ఏం చేస్తరో ప్రజలకు అందాల్సినవి అందేలా చూడండి. ఆలేరు మెడికల్ కళాశాల కొడంగల్‌కు తరలించడం పద్ధతి కాదు. చేతనైతే కొత్త మెడికల్ కళాశాల కొడంగల్‌లో పెట్టాలి. వెనకబడ్డ కొడంగల్ అభివృద్ధిని మేము ఖచ్చితంగా హర్షిస్తాం అని నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు.వనపర్తి రాజులు కట్టిన సరళాసాగర్ ప్రాజెక్టు నిజాం రాజులు కట్టారని నీటిపారుదల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అంటారు. శబరి నదికి తెలంగాణకు, కాళేశ్వరానికి అస్సలు సంబంధం లేదు. గత ప్రభుత్వాన్ని బద్నాం చేయాలన్న దుగ్ధతో ఏం మాట్లాడుతున్నారో తెలియడం లేదు. కాంగ్రెస్ నేతల భౌగోళిక పరిజ్ఞానానికి దండాలు. తెలంగాణ ప్రతి ఇంచు మీద కేసీఆర్‌కు అవగాహన ఉన్నది. అందుకే గత పదేళ్లలో తెలంగాణను అభివృద్ధి చేశారు. గ్యారంటీల అమలు మీద ప్రజలకు ప్రభుత్వం జవాబు చెప్పాలి. రైతుబంధు, రైతుభీమా, నీళ్లు, కరంటు, వరి ధాన్యం, పంటల కొనుగోళ్లు, వరి ధాన్యం క్వింటాలుకు రూ.500 బోనస్‌పై కచ్చితంగా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాం. వరి ధ

ఆన్‌లైన్‌లో రాజన్న ఆలయ వసతి గదులు

- సామాన్య భక్తులకు తప్పనున్న ఇబ్బందులు

తెలంగాణ రాష్ట్రంలోని అతి పెద్ద శైవ క్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ వసతి గదులను భక్తులకు కేటాయించేందుకు ఆన్లైన్, ఈ టికెటింగ్ విధానాన్ని అందుబాటులోకి ఆలయ అధికారులు తీసుకొచ్చారు.గతంలో పైరవీలతో వసతి గదులను ముందస్తుగా బుక్ చేసుకున్న వారికి మాత్రమే అధిక సంఖ్యలో అందుబాటులో ఉండేవి. సామాన్య భక్తులకు నామమాత్రంగా వసతి గదులు లభించేవి. భక్తుల రద్దీ అధికంగా ఉన్న రోజుల్లో ఆ గదులు కూడా లభించని పరిస్థితి ఉండేదికాదు.ఈ టికెటింగ్ విధానంతో ఆలయ వసతి గదులన్నింటిని విచారణ కార్యాలయంలో భక్తులకు ఇస్తున్నారు. ఈ టికెటింగ్ విధానంతో సామాన్య భక్తులకు వసతి గదుల సమస్య తీరనుంది.

– రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18 (జనంసాక్షి)

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి రాష్ట్రం నలుమూల నుంచి భక్తులు తరలివస్తుంటారు. దేశంలో ఏ శివాలయంలో లేని విధంగా ఇక్కడ కోడె మొక్కులు చెల్లించుకోవడం అనావాయితి. రాజన్న ఆలయానికి వచ్చే భక్తుల్లో అనేక మంది ఇక్కడ నిద్ర చేసి స్వామి వారిని దర్శించుకోవడం, మరుసటి రోజున బద్ది పోచమ్మకు బోనాలు సమర్పిస్తుంటారు.రాజన్న ఆలయానికి పార్వతి పురం,పార్వతి పురం బ్లాక్, నందీశ్వర, లక్ష్మిగణపతి, బీమేశ్వర సదన్, అమ్మవారి కాంప్లెక్స్ వసతి గదులు ఉన్నాయి. స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు వసతి గదుల కోసం ఆయా కాంప్లెక్స్ లో సిబ్బంది రిజిష్టర్ లో వివరాలు నమోదు చేసుకొని గదులను కేటాయించి రశీదు ఇచ్చేవారు. అనేక మంది పైరవీలతో ముందస్తుగా గదులను బుక్ చేయడంతో సామాన్య భక్తులకు వసతి గదులు లభించకపోవడంతో ఆరుభయట నిద్రించడం, ప్రైవేటు లాడ్జీలను ఆశ్రయించే వారు. ఇదే అదనుగా ప్రైవేటు లాడ్జీల నిర్వాహకులు భక్తుల నుంచి అధిక మొత్తంలో అద్దె వసూలు చేస్తుండటంతో భక్తులపై ఆర్థికభారం పడుతుంది.

ఈ టికెటింగు సామాన్య భక్తులకు అందుబాటులోకి..

రాజన్న ఆలయ వసతి గదులు గతంలోనే ఆన్ లైన్లో భక్తులకు అందుబాటులోనికి తీసుకొచ్చారు. వసతి గదుల్లో 30శాతం ఆన్లైన్లో భక్తులకు కేటాయిస్తుండగా 70శాతం గదులను స్థానికంగా వసతి గదుల విచారణ కార్యలయంలో అందుబాటులో ఉంచుతున్నారు. అన్ని వసతి గదులకు సంబంధించి విచారణ కార్యాలయం వద్దనే గదులను కేటాయిస్తున్నారు. ఇందుకు భక్తుల ఆధార్ కార్డు నంబరుతో పూర్తి వివరాలను నమోదు చేస్తున్నారు. పైరవీలతో ముందస్తుగా గదులు బుక్ చేసుకోవడానికి వీలు లేదు. ఎవరైనా విచారణ కార్యాలయానికి వెళ్లి ఆధార్ కార్డు నంబరుతో గది బుక్ చేసుకోవాల్సిందే. గతంలో గదుల కేటాయింపు సమయంలో అనేక సందర్భాల్లో అడ్వాన్ డబ్బులు తీసుకోకుండానే గదులను కేటాయించే వారు. ప్రస్తుతం అడ్వాన్స్ డబ్బులు విధిగా చెల్లించాలి. ఆన్లైన్లో వసతి గదుల కోసం వారం రోజుల ముందుగా బుక్ చేసుకోవాలి. ఇందుకోసం టీ ఆప్ ఫోలియో, మీసేవా కేంద్రాల్లో బుక్ చేసుకోవాలి. బుక్ చేసుకున్న రశీదును విచారణ కార్యాలయంలో సిబ్బందికి అందిస్తే గది కేటాయిస్తారు. ఒక సారి ఆన్లైన్లో వసతి గది బుక్ చేసుకున్న తర్వాత క్యాన్సల్ చేయడానికి వీలు లేదు డబ్బులు వాపసు వచ్చేందుకు అవకాశం లేదు. గతంలో బుక్ వివరాలు నమోదు చేసుకొని వసతి గదులను కేటాయించేవారు. ప్రస్తుతం ఈ టికెటింగ్ పద్ధతిలో గదులను కేటాయిస్తున్నారు. వసతి గది ఆన్లైన్లో రాజన్న ఆలయ వసతి గదులు ఖాళీ చేసి భక్తులకు, వసతి గది బక్ చేసుకునే భక్తులకు ఒక్కటే క్యూలైన్ ఉండటం వలన గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తుంది.ఆలయ సిబ్బందికి కంప్యూటర్ పై అవగాహన లేకపోవడం, సిబ్బంది సంఖ్య తక్కువగా ఉండటంతో కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న సిబ్బందిపై అదనపు పనిభారం పడుతుంది. సిబ్బందికి కంప్యూర్ శిక్షణ ఇవ్వడంతోపాటు అదనంగా కౌంటర్లు, వేర్వేరు క్యూలైన్లు ఏర్పాటు చేస్తే భక్తులకు ఇబ్బదులు ఉండవు. క్యూలైన్ల వద్ద గంటల తరబడి భక్తులు వేచి ఉన్న సమయంలో చిన్నపాటి ఘర్షణలు చోటు చేసుకుంటున్నాయి. వీటిని నివారించడానికి పోలీసు సిబ్బందికి విధులు కేటాయిస్తే ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ఉంటాయి. వీటితోపాటు డిజిటల్ పేమెంట్ను అందుబాటులోకి తీసుకొస్తే భక్తులకు సౌకర్యవంతంగా ఉంటుంది.

వసతి గదుల వివరాలు...

నందీశ్వర కాంప్లెక్స్ లో నాన్ ఏసీ గదులు 112, ఏసి గదులు 55,సూట్లు 8, లక్ష్మి గణపతి కాంప్లెక్స్ లో 94 గదులు, అమ్మవారి కాంప్లెక్స్ లో 4 సూట్లు, పార్వతీపురంలో 56, పార్వతీపురం బ్లాక్ లో 54 గదులు,బీమేశ్వర సదన్లో 56 ఏసీ గదులు,సూట్లు 4,గెస్ట్ హౌస్లు 4 భక్తులకు అందు బాటులో వుంటాయి. మొత్తం వసతి గదులు ఈ టికెటింగ్ ద్వారా భక్తులకు అందుబాటులో వున్నాయి..

27 ఏండ్ల తర్వాత అ'పూర్వ' సమ్మేళనం

జనగామ ప్రతినిది (జనంసాక్షి) : ఫిబ్రవరి18: జనగామ జిల్లాలోని కేశపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో 1996 -97 ,10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది... ఆనాడు విద్యాబుద్ధులు నేర్పి సమాజ అధ్యయనానికి బాటలు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించి తమ అభిమానాన్ని చాటుకున్నారు, పూర్వ విద్యార్థులందరూ తమ జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆత్మీయ ఆలింగానులతో భావోద్వేగాల గురయ్యారు, జీవితంలో ఎన్ని కష్టనష్టాలు వచ్చినా స్నేహం విలువ గొప్పదని చాటారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ బేజాడి బీరప్ప, పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

ఎంపీ వద్దిరాజుకు శుభాకాంక్షలు



హైదరాబాద్, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) : రాజ్యసభకు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికవుతున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్రకు మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్ లాల్, బీఆర్ఎస్ నాయకులు రమేష్ ఏనుగుల రాకేష్ రెడ్డి, ప్రముఖ న్యాయవాది లవంగాల అనిల్, తిరుపతికి చెందిన శ్రీహరి రెడ్డి, ముస్లిం మైనారిటీల నాయకుడు మసీయుద్దీన్ తదితరులు పుష్పగుచ్ఛాలిచ్చి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

ఇసుక లారీలను అడ్డుకున్న గ్రామస్తులు

మల్హార్, ఫిబ్రవరి 18(జనంసాక్షి) : మండల కేంద్రమైన తాడి చర్ల గ్రామం మీదుగా వెళుతున్న ఇసుక లారీలను గ్రామస్తులు కుంట సదానందం, కామబాపు, రాజేశ్వర్ రావు, రాగం ఐలయ్య, నగేష్‌తో పాటు గ్రామస్తులు అందరు కలసి అడ్డుకున్నారు. తాడిచర్ల గ్రామం నుంచి వెళ్ళడానికి గ్రామ పంచాయతీ నుంచి అనుమతులు ఉన్నాయా అని గ్రామ పంచాయతీ కార్యదర్శిని ఫోన్‌లో సంప్రదించగా ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని తెలిపారు. సంబంధిత అధికారులు వచ్చి పరిశీలిస్తే గాని ఇసుక లారీలకు అనుమతులున్నాయా లేవా అని తెలుస్తోంది. గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో కొయ్యూరు పోలీసులు ఇసుక లారీల ను పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

నిర్మల్ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు

నిర్మల్ బ్యూరో, ఫిబ్రవరి18 (జనంసాక్షి) : జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నిర్మల్ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను ఆదివారం నిర్వహించారు. సీనియర్స్ గత 40 సంవత్సరాల క్రితం ఆడే సీనియర్స్ వర్సెస్ ప్రస్తుతం ఉన్న జూనియర్స్ జట్టు ఒక్కరోజు క్రికెట్ టోర్నమెంట్ ఆడారు. గతంలో సీనియర్స్ ఆడే మధుర క్షణాలు, అనుభవాలను యువకులతో కలిసి పంచుకున్నారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్మన్ గంద్రత్ ఈశ్వర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ మినీ స్టేడియంలో అన్ని రకాల ఆటలు అడుటకు అనువుగా మైదానంను అభివృద్ధి చేసుకున్నాం అని, మున్ముందు అభివృద్ధికి కృషి చేస్తాం అన్నారు.గతం 40 సంవత్సరాలు క్రితం ఆడే ఆట తీరు ప్రస్తుతం యువకులు ఆడే ఆట తీరులో వ్యత్యాసం ఉందని,ప్రస్తుత తరుణంలో అనేక రకాల షాట్స్ ,వివిధ రకాల నైపుణ్యం తో బౌలింగ్, చేయగలుగుతున్నారని అన్నారు.

ఏటీఎంలో భారీ చోరీ

- అర్ధరాత్రి దాటిన తర్వాత గ్యాస్ కట్టర్ సాయంతో ఎటిఎం కత్తిరింపు
- చాకచక్యంగా నగదు దోచుకెళ్లిన దుండగులు
- సుమారు పాతిక లక్షలకు పైనే నగదు ఉన్నట్లు అంచనా
- వీలైనంత త్వరలోనే పెట్టుకుంటాం:ఏఎస్పీ చెన్నయ్య

బయ్యారం,ఫిబ్రవరి18(జనంసాక్షి): ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత సుమారు 2 గంటల 30 నిమిషాల సమయంలో బయ్యారం మండల కేంద్రంలోని ఎస్బిఐ ఎటిఎం లో భారీ చోరీ జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... శనివారం ఎటిఎం లో సీఎంఎస్ సంస్థ నగదు అందుబాటులో ఉంచి వెళ్లగా ఆదివారం ఉదయం ఎటిఎంకి వచ్చినవారు ఎటిఎం షట్టర్ మూసి ఉండడంతో అనుమానం వచ్చి కొందరు తెరిచి చూడగా ఎటిఎం పూర్తిగా ధ్వంసమై ఉండడంతో వెంటనే స్థానిక ఎస్సై ఉపేందర్ కు సమాచారమందించారు. ఘటనా స్థలికి చేరుకున్న ఎస్సై, పోలీస్ సిబ్బంది ఘటనా స్థలాన్ని పరిశీలించిగా ఎటిఎం చోరికి పాల్పడినట్లు గ్రహించారు. వెంటనే జిల్లా కేంద్రంలోని క్లూస్ టీంకు సమాచారమందించగా ఏఎస్పీ చెన్నయ్య ఆదేశాల మేరకు ఎటిఎంను క్షుణ్ణంగా పరీక్షించి పలు నమూనా ఆధారాలను సేకరించారు.బయ్యారం ఎస్బీఐ మేనేజర్ శ్రీనివాస్‌ను పోలీసులు విచారించగా బయ్యారం ఏటీఎంలో సర్వీస్ కు సంబంధించిన విషయాలను ఇల్లందు నుండి చూస్తారని తమకు ఏమి సంబంధం లేదని అన్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే సంబంధిత బ్యాంకు అధికారులకు తెలియజేయడం జరిగిందని వివరణ ఇచ్చారు. అనంతరం ఏఎస్పీ మీడియాతో మాట్లాడుతూ... అదివారం అర్ధరాత్రి తర్వాత కొందరు దుండగులు ఒక కారులో వచ్చి ఎటిఎం ను గ్యాస్ కట్టర్ సాయంతో తెరిచి పూర్తిగా కాళీ చేసినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందని,బ్యాంకు సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం దాదాపు రూ. 25 లక్షల వరకు నగదు ఉండే అవకాశం ఉందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. దుండగులు 15 నుండి 20 నిమిషాలలోనే చోరి పూర్తిచేశారని, చోరీ జరిగిన తీరు చూస్తే ఎంతో అనుభవమున్న గ్యాంగ్ ఈ ఘటనకు పాల్పడినట్లు ఆయన అనుమానం వ్యక్తం చేశారు.స్థానిక ఎస్సై పరిసరాలలోని సీసీ టీవీ ఫుటేజ్ లను సేకరించారని,చోరికి సంబంధించిన పూర్తి ఆధారాలు తమకు లభించాయని,వీలైనంత త్వరలోనే దుండగులను పట్టుకుంటామని తెలిపారు.మేడారం జాతర సమయంలో జాతరకి వస్తూ వెళ్తున్నవారు కూడా చోరీలకు పాల్పడుతున్నారని,తలుపులు వేసి ఉన్న ఇళ్లను టార్గెట్ చేసి మరి చోరికి యత్నిస్తున్నారని, జాతరకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని,నగదు,బంగారం వంటి విలువైన వస్తువులను భద్రపరుచుకోవాలని అయన అన్నారు. ఈ దర్యాప్తులో మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య, క్లూస్ టీం మహబూబాబాద్, బయ్యారం ఎస్సై ఉపేందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సహకార భారతి నిర్మల్ జిల్లా అధ్యక్షులుగా భూసారపు గంగాధర్

నిర్మల్ బ్యూరో, ఫిబ్రవరి18 (జనంసాక్షి) : సహకార భారతి నిర్మల్ జిల్లా అధ్యక్షులుగా భూసారపు గంగాధర్‌ను నియమిస్తున్నట్లు సహకార భారతి రాష్ట్ర అధ్యక్షులు యేన్నెల ఉపేందర్ రెడ్డి ఆదివారం నిర్మల్ పట్టణంలో ప్రైవేట్ పాఠశాలలో జరిగిన మ్యాక్స్ సొసైటీల పాలకవర్గ సభ్యుల శిక్షణ కార్యక్రమంలో ప్రకటించారు. ప్రధాన కార్యదర్శిగా నల్ల పురుషోత్తం రెడ్డి, కోశాధికారిగా దేస్కర్ భీమ్ రావ్ లను, మహిళ ప్రముఖ్ గా పాంఫట్ వార్ అనురాధ మహిళ సహ ప్రముఖ్‌గా అడేపు లలితశ్రీ లను నియమిస్తున్నట్లు వారు ప్రకటించారు. ఈ కమిటీ రెండు సంవత్సరాల పాటు పని చేస్తుందని వారు తెలిపారు. ఈ సందర్భంగా సహకార భారతి జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన భూసారపు గంగాధర్ మాట్లాడుతూ నిర్మల్ జిల్లాలో సహకార రంగాన్ని బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

మేడారం బస్సులను సద్వినియోగం చేసుకోవాలి

చిట్యాల ఫిబ్రవరి 18 (జనంసాక్షి) : మేడారం జాతరకు కోసం 40 ఆర్టీసీ బస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పరకాల ఆర్టీసీ డిపో మేనేజర్ రవిచందర్ తెలిపారు .ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 20 నుంచి 24 వరకు మండల కేంద్రం లో చిట్యాల, మొగుళ్లపల్లి, టేకుమట్ల మండలాల ప్రజల సౌకర్యాం కోసం ప్రత్యేక బస్సు పాయింట్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్టు ఆయన చెప్పారు. పెద్దలకు250, పిల్లలకు 140 రూపాయలు చొప్పున టికెట్ చార్జీలు ఉంటాయని అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మ హిళలందరికీ బస్సు లలో ఉచిత ప్రయాణం కొనసాగుతుందని మహిళలందరూ తప్పని సరిగా వారి వెంట ఒరిజినల్ ఆధార్ కార్డు తీసుకు రావాలని వాటిని కండక్టర్లకు చూపించాలని ఆర్టీసీకి సహకరించాలని పేర్కొన్నారు.

విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలపై టాలెంట్ టెస్ట్

- కాగజ్ నగర్ వసుందర డిగ్రీ కళాశాలలో నిర్వహణ
- విద్యార్థుల తమ ప్రతిభను, భయాన్ని వెలికి తీయడానికే..
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుమిడే భీమేష్

కాగజ్ నగర్, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) : జిల్లాలోని ఎస్ఎఫ్ఐ కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎస్సి టాలెంట్ టెస్ట్ పరీక్ష అన్ని మండల కేంద్రాలలో ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా భిమేష్ హాజరై ప్రశ్న పత్రాన్ని విడుదల చేశారు. అనంతరం తుమ్మిడి భీమేష్ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ కాగజ్‌నగర్ వసుంధర డిగ్రీ కళాశాలలో 500 మంది విద్యార్థులతో ఎస్ఎస్సి టాలెంట్ టెస్ట్ నిర్వహించామని, ముఖ్యంగా ఈ పరీక్ష విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీసేందుకు, భయాన్ని తగ్గించేందుకు ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ ఉపయోగపడుతుందని చెప్పారు. మరొక మాసంలో పదో తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలకు సిద్ధం చేసేందుకు ఉపయోగపడి వారిలో టాలెంట్ ఎంతుందో వారికే తెలియజేయడం కోసం ఈ పరీక్ష చాలా ఉపయోగపడుతుంది అన్నారు. ఎస్ఎఫ్ఐ ఉద్యమాలే కాకుండా విద్యార్థుల్లో ఉన్న మేధాశక్తిని టాలెంట్‌ను వెలికి తీయడంలో ఎప్పుడు ముందుంటుందన్నారు. విద్యార్థుల కోసం విద్యార్థులని ఉన్నత స్థాయికి తీసుకెళ్లడం కోసం ఎస్ఎఫ్ఐ ఎప్పుడూ వారి వెన్నంటు ఉంటుందని కొనియాడారు, విద్యార్థులు కూడా పబ్లిక్ పరీక్షలు భయభ్రంతులకు గురికాకుండా మంచిగా చదివి రాయాలని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు ఆల్ ఇండియా కమిటీ మెంబర్ ఆర్ త్రివేణి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు అరుణ,పద్మ టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి, మైపాల్ మండల కార్యదర్శి బాలకృష్ణ కళాశాల ప్రిన్సిపల్ ప్రేమలత ఉపాధ్యాయులు శ్రీకాంత్ ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీకాంత్ హరీష్ పవన్ బాలాజీ ప్రవీణ్ లక్ష్మణ్ రామ్ వినైలు విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

బెస్ట్ కరస్పాండెంట్ అవార్డు అందుకున్న పంచకం నర్సయ్య

వరంగల్ ఈస్ట్, ఫిబ్రవరి 18 (జనం సాక్షి) : నగరంలోని రంగ శాయిపేటలో గల అరవింద పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ పంచకం నర్సయ్య బెస్ట్ కరస్పాండెంట్ అవార్డు అందుకున్నట్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పంచకం నరసయ్య మాట్లాడుతూ 2023-2024 సంవత్సరంలో ఉత్తమ సేవలు అందించినందుకు గుర్తించి మెమోంటో, శాలువాతో ఘనంగా సత్కరించి అవార్డును ఇచ్చినట్లు తెలిపారు. ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ (ఐబిఓ) సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఖమ్మం పట్టణంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో జరిగిన రాష్ట్రస్థాయి అవార్డుల ప్రధానోత్సవములో ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ సంస్థ డైరెక్టర్ అంతోటి రామకృష్ణ, ఖమ్మం అర్బన్ సిటీ ఇన్ఫ్రా డెవలపర్ రమేష్ బాబు, మేనేజింగ్ డైరెక్టర్ ఎం వెంకట్ రెడ్డి, కూసూరి శ్రీనివాస్, జోయల్ డేనియల్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐబిఓ రాష్ట్ర ఇన్చార్జి కావ్య, జిల్లా ఇన్చార్జి దివ్యస్వాతి, శ్వేతా త్రిష, కిరణ్, సాత్విక్, నాగేశ్వరరావు, పవన్, రాష్ట్రంలోని వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఒక వీర యోధుడు, దేశభక్తుడు, మరాఠా సామ్రాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ

మరాఠీ ఆత్మగౌరవ పతాకాన్ని రెపరెపలాడించిన ధీరుడు. ఆత్మ గౌరవం కోసం పిడికిలి బిగించిన వీరుడు. మాతృమూర్తి ఆశయ సాధనకై మాతృభూమి పరిరక్షణ కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు. ఆత్మ గౌరవం కావాలంటే అంతం చేయాలి స్వయం పాలన కోసం సమర శంఖం పూరించాలి పరాయి పాలకుల చేతిలో బందీ అయిన మాతృభూమి విముక్తికై పోరాటం చేసి విజయం సాధించిన మహావీరుడు మరాఠి యోధుడు చత్రపతి శివాజీ ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిన మహనీయుడు మహారాజు మన చత్రపతి శివాజీ. మహారాష్ట్రలోని మరాఠా సామ్రాజ్యానికి స్థాపకుడు 17వ శతాబ్దంలో మొగల సామ్రాజ్యం యొక్క అధిపత్యాన్ని సవాలు చేస్తూ హిందూ రాజ్యాన్ని స్థాపించిన శివాజీ ధైర్యానికి నాయకత్వానికి యుద్ధ నైపుణ్యానికి రాజకీయ చతురత్వానికి పెట్టిన పేరు.

చత్రపతి శివాజీ 1630వ సంవత్సరములో ఫిబ్రవరి 19వ తేదీ వైశాఖమాసం శుక్లపక్షం తదియానాడు శివనేరి కోటలో షాహోజీ బోస్లే జిజియాబాద్ దంపతులకు జన్మించాడు. అత్యంత పరాక్రమవంతుడిగా ధైర్యవంతుడిగా మేధావిగా తయారు చేయడానికి చిన్నతనం నుంచే తన తల్లి అయిన జిజియాబాద్ హిందూ మత గ్రంథాలకు సంబంధించిన చరిత్రని సంస్కృతిని సాంప్రదాయాలని సాహిత్యాన్ని నూరిపోసింది పరాక్రమంతులు ధైర్య సాహసవంతులైన రాజుల కథలను కథల కథలుగా చెప్పి శివాజీని ఒక పరాక్రమ చక్రవర్తిగా తీర్చిదిద్దుటలో జిజియాబాయి పాత్ర అద్వితీయం, శివాజీకి రాజకీయ చేకచక్య%శీ%, యుద్ధ తంత్రం, నేర్పించుటలో దాదాజీ కొండ దేవ్ కీలకపాత్ర వహించరు. శివాజీ సామాజిక సామరస్యతను నైతిక విలువలను తుకారాం ద్వారా నేర్చుకున్నాడు. శివాజీకి ఆధ్యాత్మిక హైందవ పరిరక్షణ జీవిత పరమార్థం అనే విషయాన్ని నేర్పించుటలో సమర్థ రామదాసు సమర్థవంతమైన పాత్ర పోషించాడు. తన బాల్యం నుంచే తల్లి దగ్గర నుంచి సమర్థ రామదాసు వరకు గురువుల నేర్పించిన అన్ని విద్యలను నేర్చుకున్న శివాజీ 16 సంవత్సరాల వయసులో కత్తి పట్టి యుద్ధం చేసి యుద్ధభూమిలో ఎత్తుకు పై ఎత్తు వేసి తమ రాజ్యంలో ప్రజలకు కష్టాలు రాకుండా చేసిన మహానుభావుడు. సతి సహగమని కూకటి వేళ్లతో పెకిలించి మొగల సామ్రాజ్యాన్ని ఎదిరించి ధైర్య పరాక్రమాలకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచి శివాజీ రాజా బోస్లే ఛత్రపతి శివాజీగా రాజ్యాన్ని అధిరోహించాడు. శివాజీ రాజే భోంస్లే,ఛత్రపతి శివాజీగా ప్రసిద్ధి చెందాడు, 17వ శతాబ్దంలో పశ్చిమ భారతదేశంలో మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించిన ఒక గొప్ప యోధుడు, రాజనీతిజ్ఞుడు. 1630లో జన్మించిన శివాజీ, చిన్నతనంలోనే తన తండ్రి షాహోజీ నుండి రాజకీయ, సైనిక విద్యలలో శిక్షణ పొందాడు. మరాఠా సామ్రాజ్య స్థాపనచేసి యుక్తవయస్సులో, శివాజీ మరాఠా ప్రజలను ఐక్యం చేసి, బీజాపూర్ సుల్తాన్, మొఘల్ సామ్రాజ్యం వంటి శక్తివంతమైన శత్రువులతో పోరాడి, స్వతంత్ర మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించాడు.శివాజీ యొక్క యుద్ధనీతిశివాజీ ఒక ప్రతిభావంతుడైన యోధుడు, గెరిల్లా యుద్ధనీతిలో నిపుణుడు. తన చిన్న సైన్యాన్ని శత్రువులపై ఎలా ప్రభావవంతంగా ఉపయోగించాలో తెలుసుకునడు శివాజీ పరిపాలనశివాజీ ఒక న్యాయమైన పాలకుడు, ప్రజల సంక్షేమానికి చాలా శ్రద్ధ వహించాడు. అతను రైతులకు, వ్యాపారవేత్తలకు మద్దతు ఇచ్చాడు, రాజ్యంలో శాంతి, సుసంపన్నతను నెలకొల్పాడు. శివాజీ వారసత్వం1680లో శివాజీ మరణించినప్పటికీ, అతని వారసత్వం చాలాకాలం పాటు కొనసాగింది. మరాఠా సామ్రాజ్యం భారతదేశంలో ఒక ప్రధాన శక్తిగా అవతరించింది. శివాజీ ధైర్యం, దేశభక్తి, న్యాయపాలన భారతదేశ ప్రజలకు స్ఫూర్తిదాయకంగా మారాయి. శివాజీ భారతదేశ చరిత్రలో ఒక ముఖ్యమైన వ్యక్తి.అతని ధైర్యం, అతని ధీరత్వము చరిత్రలో చెరిగిపోనిది. అన్ని మతాలను గౌరవించి తన రాజ్యంలో ముస్లిం సోదరులను కూడా పెద్ద ఆసనాలపై కూర్చోబెట్టి గుళ్ళు గోపురాలతో పాటు ఎన్నో మసీదులను కూడా నిర్మించాడు శివాజీ సైన్యములో 3 వంతులు ముస్లింలే ఉంటే మనకు ఆశ్చర్యంగా ఉండవచ్చు కానీ శివాజీ ఆస్థానములో అన్ని పదవులలో ముస్లింలు ఉండటం గర్వకారణం. శివాజీ సైన్యంలో ఆయుధాల అధికారి హైదర్ అలీ నావికాదళానికి ఇబ్రహీం కాను మందు గుండుల విభాగానికి సిద్ధి ఇబ్రహీంను నియమించాడు శివాజీ సైన్యానికి అధ్యక్షుడిగా దావత్ ఖాన్ సిద్ధికులను నియమించాడు తన అంగరక్షకుడుగా మాదాన్ని ముఖ్తన్ నియమించుకొని ముస్లిం మహిళలను కూడా గౌరవించి మైనారిటీ లౌకిక వాదానికి ఆనాడే పునాదులు వేశాడు చత్రపతి శివాజీ. సతీసహగమనం నిర్మూలించడంతోపాటు నాటి తన రాజ్యంలో ఉన్న జమీందారీ వ్యవస్థను రద్దుచేసి పేద ప్రజలకు సామాన్యులకు కావలసిన విధంగా తన పరిపాలన వ్యవహారాలను నిర్వహించరు. మనుధర్మ శాస్త్రానికి భిన్నంగా వెనకబడి వర్గం నుండి నాడే ఎన్నో యుద్ధాలు చేసి రాజుగా ఎదుగుటలో తన ఎదుర్కొన్న సమస్యలు సవాళ్లు అనేకం అన్నిటినీ ఎదుర్కొని తన మహా సామ్రాట్ గా ఎదిగి మరాఠీ రాజ్యంలో ప్రజలకి కావలసిన అన్ని సదుపాయాలను కల్పించి తన పరిపాలన విధానం నేటికీ మన భారతదేశానికి ఆదర్శంగా ఉంది అంటే చత్రపతి శివాజీ చరిత్ర మరువని వీరుడుగా చెప్పవచ్చు

అడుగో చత్రపతి ధ్వజమెత్తిన ప్రజాపతి మతోన్మాద శక్తుల చురకత్తులు ఝుళిపిస్తే మానవతుల మాంగల్యం మంట కలుపుతుంటే ఆ క్షుద్ర రాజకీయాల రుద్రనేత్రుడై లేచి మాతృభూమి నుదుటిపై నెత్తుటి తిలకం దిద్దిన మహా వీరుడు సార్వభౌముడు మన చత్రపతి శివాజీ గురించి తెలుగు సినిమా సాహిత్యంలో కూడా చరిత్ర మరిచిపోలేని అక్షరాలతో లిఖించబడ్డాడు అంటే చత్రపతి లోని శౌర్యం ధైర్యం ఎనలేనిది ఎలకట్టలేనిది ఈ చత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకొని నేటి యువత తమదైన శైలిలో దేశాభివృద్ధిలో భాగస్తులు అవుతారని ఆశిద్దాం.

పూసపాటి వేదాద్రి
కవి, సాహితీ విశ్లేషకులు
9912197694

సీఎం లక్ష్యం నెరవేరే దిశగా సింగరేణి!

సింగరేణి కాలరీస్ కంపెనీ ని క్యాష్ రిచ్ సంస్థగా తీర్చి దిద్దడం లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ముందుకు వెళుతున్నారు.డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మార్గ దర్శనంలో,సీఎండీ ఎన్. బలరాం నేతృత్వంలో మంచి ప్రగతిని సాధించే దిశన సింగరేణి పయనిస్తున్నది.ప్రతీ రోజు సీఎండీ అన్ని ఏరియాల జీఎం లతో సమీక్ష లు నిర్వహిస్తున్నారు. ఈ మార్చ్ 31 న 2023-24 ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున నిర్దేశించిన 70 మిలయన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యం ను సంస్థ సాధించే దిశన వేగంగా దూసుకుని పోతున్నది.

ఇటీవల హైదరాబాద్ లో డిపెండెంట్ లకు నియామక లేఖలు అందించే కార్యక్రమం లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కార్మికులకు అన్ని వేళల అండగా ఉంటామన్నారు. స్థానికులకు కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగాల నియామకాల్లో 80 శాతం ప్రాధాన్యతను ఇవ్వాలని చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకట్ స్వామి కోరుతూ లేఖ ఇచ్చిన వెంటనే ఆమేరకు నియామకాల కోసం సింగరేణి కి ఆదేశాలు జారి చేశామని సీఎం అన్నారు. సీఎం ఆదేశాల మేరకు సింగరేణి సీఎండీ బలరాం అధికారిక ఆదేశాలు జిఎం లకు జారి చేసారు. సింగరేణి లో సర్వత్రా హర్షం వ్యక్తం అయింది. నిజానికి క్రెడిట్ గోస్ టూ ఎమ్మెల్యే వివేక్ అనక తప్పదు!

నాలుగు కొత్త బావుల కోసం!

సింగరేణి లో తాజాగా నూతనంగా నాలుగు కొత్త బొగ్గు బ్లాక్లను యాజమాన్యం తీసుకునే అవకాశం ఉంది. ఒక్కో గని జీవిత కాలం ముప్పై ఏండ్లకు తగ్గకుండా ఉంది. ఏటా 30 మిలియన్ టన్నుల ఉత్పత్తి సాధించే అవకాశం ఉంది.సంస్థ ఆశయం, లక్ష్యం నెరవేరుతుంది.దీనితో సింగరేణి నూతన 100 మిలయన్ టన్నుల లక్ష్యంను రీచ్ కావడానికి అవకాశం ఉంటుంది. ఇందుకు సంబంధించి ఉన్నత స్థాయి అధికారుల సమావేశం త్వరలో సీఎండీ బలరాం ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తున్నది. నాలుగు కొత్త ప్రాజెక్ట్ లు రావడం వల్ల ఒక 1200 వరకు పర్మనెంట్ ఉద్యోగాలు,5,000 దాకా అవుట్ సోర్సింగ్ ఉద్యోగాల కు అవకాశం ఉంటుంది. ఎక్కువ శాతం స్థానికులకే అవకాశం ఇస్తారు. ఇలా ఎంప్లాయిమెంట్ జెనరేషన్ తో పాటు, సంస్థకు ఆర్థికంగా కూడ మంచి ప్రయోజనం ఉంటుంది. లాభా లలోనూ వృద్ధి ఉంటుంది. ఫలితంగా సంక్షేమ కార్యక్రమాలకు నిధులు పెరుగుతాయి. ఉత్పత్తి, రవాణా మొత్తం కూడ రక్షణ తో కూడినదిగా ఉండాలి, అనేది సీఎండీ బలరాం లక్ష్యం గా ఇప్పటికే పలుమార్లు ప్రకటించి ఉన్నారు. సంస్థ ఆర్థికంగా క్యాష్ రిచ్ కంపెనీ గా వృద్ధి చెందాలి. అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం, ఇతర బొగ్గు వినియోగ దారులు సింగరేణికి ఇవ్వాల్సి ఉన్న 26 వేల కోట్లకు పైగా బకాయిలను కనీసం దశల వారిగా అయినా ప్రభుత్వం విడుదల చేయాలి.అందుకోసం కోల్ బెల్ట్ ఎమ్మెల్యే లు శ్రద్ధ చూపాలి.కంపెనీ లో సీఎండీ అప్పుడే పొదుపు చర్యలు ప్రారంభించారు. దుబారా అరికట్టడం మొదలు పెట్టారు. గనుల, డిపార్ట్మెంట్ ల మీదికి సీఎండీ ఆకస్మిక పర్యాటనలు చేసి పరిస్థితులను స్పాట్ కెళ్ళి తెలుసు కుంటున్నారు. అధికారుల, కార్మికుల, కష్టాలను నేరుగా చూస్తున్నారు.ఆసుపత్రులకు వెళ్లి రోగులతో మాట్లాడుతున్నారు. కాలనీ లను చూస్తున్నారు.

దళారీల గుండెల్లో గుబులు!

సింగరేణి లో సీఎండీ గా బలరాం వచ్చిన నాటి నుంచి దళారీల గుండెల్లో గుబులు పుడుతున్నది. కదల లేక మెదలలేక పోతున్నారు. వారి పనులు కావడం లేదని, ఆగం అవుతున్నారు.సింగరేణి లో జరుగుతున్న ఇన్వ్యలిడేషన్ లో అవినీతి ని అరికట్టాలంటే మెడికల్ బోర్డు కు దరఖాస్తు చేసుకున్న వారి లో అందరిని ఇనవ్యలిడేట్ చేయాలి.అలా చే స్తే లీడర్స్, మధ్యవర్తి బ్రోకర్ల దందా అసలు నడువదు, జీరో అయిపోతుంది! ఈ విషయంలో ఆదిషన పయనిస్తే, కార్మికులు ఏ ఒక్కరికి పైసా లంచం ఇవ్వరు! దళారీల వ్యవస్థ ఖతం అయిపోతుంది. దరఖాస్తు చేసుకున్న వారిలో 80,70 శాతం ఇనవ్యలిడేట్ చేసే విధానం వల్ల, తాము ఇనవ్యలిడేట్ అవుతామో, లేదో అర్థంకాక దాదాపు అందరూ దళారీలకు డబ్బులు ఇస్తున్నారు.ఇందులో అన్ఫిట్ అయిన వారి పని లీడర్లు చెప్పి చేయించినట్లు బిల్డపులు ఇచ్చి లక్షలు దండుకుంటున్నారు. విషయాన్ని యాజమాన్యం పరిగణలోకి తీసుకుని, ఈ దోపిడీని అపాలి!పారదర్శకం ఆచరణ తోనే సాధ్యం, కాబట్టి ఆలోచించాలి! సింగరేణి లో ప్రస్తుతం గతంలో మాదిరి రాజకీయ జోక్యం లేదు! ఆ ఛాయలు ప్రస్తుతానికైతే కనిపించడం లేదు.యూనియన్ నేతల తోనూ సీఎం సమావేశాలు నిర్వహించాలి.యూనియన్ ల ద్వారా నే చర్చలు, సమస్యల పరిష్కారం దిశన యాజమాన్యం ఉండాలి. సంస్థ ను కాపాడుకుంటూ, కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం కృషి జరుగుతున్నది. ఈ విధానం ను కొనసాగించాలి. సింగరేణి ని క్యాష్ రిచ్ కంపెనీ గా మార్చాలి!తీవ్ర అవినీతి ఆరోపణలు ఎదురుకుని వెళ్లిన మాజీ సంస్థ సీఎండీ, నడిమెట్ల శ్రీధర్ మీద విచారణకు ఆదేశాలు జారీ చేయాలి!ప్రస్తుతం సంస్థలో అవినీతి తగ్గు ముఖం పట్టింది. శ్రీధర్ కాలంలో ఆయననే అవినీతి అధికారిగా ముద్ర పడింది.

సింగరేణి ని కాపాడుకోవాలి!

శ్రీధర్ ను ప్రభుత్వం తొమ్మిది ఏండ్ల తర్వాత తొలగించడం తో బలరాం సీఎండీ గా నియమింపబడడంతో మార్పు చాలా జరుగుతున్నది. ఆ దిశన సీఎండీ తీసుకుని వెళ్లడం శుభ పరిణామం గా పేర్కొన వచ్చు! ఇంకా వందేండ్లకు పైగా ఉన్న సింగరేణి ని అందరూ కాపాడుకోవాలి! లేని పక్షంలో భవిష్యత్ తరాలు, క్షమించవు, గాక క్షమించవు!అని గుర్తించాలి!సంస్థ లో దుబారా కూడ అరికట్టాలి! అవసరం లేని అడ్వైజ ర్లను తొలగించాలి! ఆ దిశన దూసుకు పోతున్న సీఎండీ బలరాం కార్మికుల ఫోన్ల కు అర్ధరాత్రి సహాయం కోసం చేసినా లేసి మరీ స్పందించడం జరుగుతున్నది! సీఎండీ కి అభినందనలు!

యూనియన్ల కు ప్రోటోకాల్ యావ?

సింగరేణి లాంటి ప్రభుత్వ రంగ సంస్థలో యూనియన్లకు ప్రోటోకాల్ యావ అవసరం లేదు! పైరవికార్లను దూరం పెట్టాలి. కొన్ని యూనియన్ లలో ఆ సంస్కృతి ఇంకా కొనసాగుతూనే ఉన్నది.కుక్క తోక లాంటి ఆ నేతల బుద్ధి మారడం లేదు! ఇది ఎడ్డీ కాలం కాదు, నాయకా!కార్మికులు చూస్తున్నారు, గమనిస్తున్నారు! జర పైలం! నేల కేసి కొడుతారు!(ఎవరికి వర్తిస్తే వారికే)

ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

రామభద్రాచార్యులకు జ్ఞానపీఠ్ అవార్డు సహేతుకమే..!

జ్ఞానపీఠ్ అవార్డు భారతదేశంలో అత్యున్నత సాహిత్య పురస్కారంగా గుర్తింపు పొందింది. భారతీయ సాహిత్యానికి అత్యుత్తమ రచనలు మరియు సృజనలను అందించిన వివిధ భాషల భారతీయ సాహిత్య మేధావులకు ఈ అవార్డును ప్రదానం చేస్తారు. జ్ఞానపీఠ్ అవార్డును దేశంలోని ప్రముఖ సాహిత్య సంస్థల్లో ఒకటైన భారతీయ జ్ఞానపీఠ్ అందజేస్తుంది. జ్ఞానపీఠ్ అవార్డును సాహు శాంతి ప్రసాద్ జైన్ స్థాపించారు. అతను 1944లో స్థాపించబడిన భారతీయ జ్ఞానపీఠ్ అనే పరిశోధన మరియు సాంస్కృతిక సంస్థ స్థాపకుడు. అతను భారతీయ రచయితల విశిష్ట సేవలను గుర్తించి, కీర్తించేందుకు ఒక అవార్డును ఏర్పాటు చేయాలనుకున్నాడు. 1965లో జి. శంకర కురుప్‌కు మొదటి జ్ఞానపీఠ్ అవార్డు లభించింది. ఇది మలయాళంలో ఆయన రాసిన ఒడక్కుఝల్ కవితా సంకలనానికి. అప్పటి నుండి, భారతదేశంలోని అత్యంత ప్రసిద్ధ రచయితలలో చాలా మందికి ఈ అవార్డు ఇవ్వబడింది. అర్హత పొందిన 23 భాషల్లో హిందీలో సాహిత్య రచనలు అత్యున్నత జ్ఞానపీఠ్ అవార్డును అందుకున్నాయి. హిందీ సాహిత్యానికి 11 సార్లు జ్ఞానపీఠ్ అవార్డు లభించింది. హిందీ తరువాత, కన్నడ రచనలు జ్ఞానపీఠ్ అవార్డులలో రెండవ అత్యధిక సంఖ్యలో ఉన్నాయి. బెంగాలీ రచయిత్రి ఆశాపూర్ణా దేవి జ్ఞానపీఠ్ అవార్డు పొందిన మొదటి మహిళ. 1976లో ఆమె రాసిన ప్రథమ ప్రతిశ్రుతి నవలకి గాను ఈ అవార్డు లభించింది.

జగద్గురు రామానందాచార్య స్వామి రామభద్రాచార్య భారతదేశంలోని ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని జౌన్‌పూర్ జిల్లాలోని శాండిఖుర్ద్ గ్రామంలో వశిష్ట గోత్రానికి చెందిన అత్యంత పవిత్రమైన సరయుపారిణ బ్రాహ్మణ కుటుంబంలో అవతరించారు. అతను జనవరి 14, 1950 మకర సంక్రాంతి రోజు తెల్లవారుజామున జన్మించాడు (మాఘ కృష్ణ ఏకాదశి, విక్రమ సంవత్సరం 2006), తల్లి శాచీ దేవీ మిశ్రా మరియు తండ్రి పశ్చాత్య రాజద్వ. మీరాబాయికి భక్తుడైన అతని తాత బంధువు ద్వారా అతనికి గిరిధర (కృష్ణుని పేరు) అని పేరు పెట్టారు. రెండు నెలల వయస్సులో, శిశువు యొక్క కమల కళ్ళు ట్రాకోమా బారిన పడ్డాయి. అతను ఏ విధంగానూ చదవడం లేదా వ్రాయడం అవసరం లేదు మరియు బ్రెయిలీ వ్యవస్థను ఉపయోగించాల్సిన అవసరం లేదు. కేవలం ఒక్క పారాయణం వినడం ద్వారా గ్రంథంపై పట్టు సాధించారు. గిరిధర యొక్క ప్రారంభ విద్యను అతని తాత పాండిత సూర్యబలి మిశ్రా ఇంటి వద్ద ప్రారంభించాడు. విశేషమైన జ్ఞాపకశక్తితో, గిరిధర ఐదు సంవత్సరాల వయస్సులో అధ్యాయం మరియు శ్లోక సంఖ్యలతో సంపూర్ణ భగవద్గీతను సంస్కృతంలో (సుమారు 800 శ్లోకాలు) కంఠస్థం చేశాడు. ఎనిమిదేళ్ల వయస్సులో, అతను తన తాత ప్రయత్నాల సహాయంతో సన్యాసి తులసీదాసు (సుమారు 10,800 శ్లోకాలు) మొత్తం రామచరితమానసాన్ని కంఠస్థం చేశాడు. తరువాత, అతను వేదాలు, ఉపనిషత్తులు, భాగవత పురాణం, సంస్కృత వ్యాకరణం యొక్క ప్రధాన రచనలు మరియు కవి-సన్యాసి తులసీదాసు అన్ని రచనలను కంఠస్థం చేయడం మరియు ప్రావీణ్యం పొందడం కొనసాగించాడు. 1966లో యుక్తవయసులో ఉన్న గిరిధర మిశ్ర జౌన్‌పూర్‌లోని ఆదర్శ గౌరీశంకర సాంస్కృత మహావిద్యాలయంలో ఐదేళ్లపాటు సంస్కృత వ్యాకరణం మరియు ఇతర విషయాలను అధ్యయనం చేయడానికి చేరాడు. ఒక్కసారి వినే ప్రతి విషయాన్ని గుర్తుపెట్టుకునే ఏకత్రుత సామర్థ్యాన్ని కలిగి ఉన్న అతను తన తరగతిలో ఐదు సంవత్సరాలు అగ్రస్థానంలో నిలిచాడు. 1971లో అందమైన మరియు యువకుడు గిరిధర ఉన్నత చదువుల కోసం వారణాసిలోని సంపూర్ణానంద సంస్కృత విశ్వవిద్యాలయంలో చేరాడు. 1973లో అతను అఖిల భారతీయ సంస్కృత అధివేషణలో వివిధ జాతీయ-స్థాయి సంస్కృత పోటీలలో పాల్గొనడానికి న్యూ ఢిల్లీని సందర్శించాడు మరియు వ్యాకరణ, సాంఖ్య, న్యాయ, వేదాంత మరియు అంత్యక్షరిలో ఐదు బంగారు పతకాలను గెలుచుకున్నాడు. అతని అసమానమైన మేధావికి ముగ్ధుడై, ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ అతనిని కళ్ల చికిత్స కోసం అమెరికా పంపడానికి ప్రతిపాదించారు, కానీ గిరిధర మిశ్రా ఈ ప్రతిపాదనను సున్నితంగా తిరస్కరించారు. 1973 మరియు 1976లో వరుసగా శాస్త్రి (బ్యాచిలర్స్) మరియు ఆచార్య (మాస్టర్స్) పరీక్షలలో సంపూర్ణానంద సాంస్కృత విశ్వవిద్యాలయ నుండి బంగారు పతకాలతో అగ్రస్థానంలో నిలిచారు. అపూర్వమైన చర్యలో అతని ఆల్ రౌండ్ స్కాలర్‌షిప్ కోసం అతను విశ్వవిద్యాలయంలో బోధించే అన్ని సబ్జెక్టులకు ఆచార్యగా ప్రకటించబడ్డాడు. పాండిత రామప్రసాద త్రిపాఠితో కలిసి పని చేస్తూ, అతను 1981లో సంపూర్ణానంద సంస్కృత విశ్వవిద్యాయాల నుండి సాంస్కృత అధ్యాపక వ్యాసంతో డాక్టరల్ విద్యావారీధి డిగ్రీ (పిహెచ్‌డి) పూర్తి చేశాడు. డాక్టర్ గిరిధర మిశ్రా వివాహబంధంలోకి ప్రవేశించలేదు మరియు వీరవ్రతాన్ని అనుసరించారు. అతను నవంబర్ 19, 1983 కార్తీక పౌర్ణమి రోజున రామానంద సంప్రదాయంలో వైరాగి దీక్ష (విరక్త దీక్ష) తీసుకున్నాడు. సంప్రదాయాన్ని అనుసరించి అతనికి సముచితమైన వైష్ణవ నామం ఇవ్వబడింది. రామభద్రుడు అంటే సేవకుడు. 1987లో, అతను తులసీ పీఠాన్ని (వైష్ణవులకు ఇష్టమైన మొక్క తులసీ స్థానం) ఆధునిక ఉత్తర ప్రదేశ్‌లోని సిత్రకూటలో స్థాపించాడు. ఆసన స్థాపకునిగా ఆయనకు సాధువులు, మేధావులు శ్రీచిత్రకూటతులసీపీఠాధీశ్వరుడనే బిరుదును ప్రదానం చేశారు. గిరిధర చిన్నతనంలో ప్రాకృతంలోను, సంస్కృతంలోను అప్రయత్నంగా కవిత్వం రాసేవాడు. తాతగారి దగ్గర నేర్చుకుంటున్నప్పుడు, అతను తన భావోద్వేగాలను ప్రతిబింబించే పద్యాలను కంపోజ్ చేసేవాడు. తన జీవితాంతం, జగద్గురు రామభద్రాచార్య 22 భాషలను మాట్లాడతారు మరియు అనేక భారతీయ భాషలలో స్వరకర్త మరియు కవి (ఆశుకవి). అతను ఈ రోజు వరకు 80 కంటే ఎక్కువ గ్రంథాలు మరియు అసంఖ్యాకమైన చిన్న రచనలను రచించాడు. జగద్గురు రామభద్రాచార్య వికలాంగుల కోసం మాత్రమే ఉన్నత విద్యా సంస్థను స్థాపించాలని నిర్ణయం తీసుకున్నారు. వికలాంగుల కోసం ప్రాథమిక మరియు మాధ్యమిక పాఠశాలను ప్రారంభించిన తర్వాత, అతను 2002లో చిత్రకూట్‌లో జగద్గురు రాంభద్రాచార్య వికలాంగ విశ్వవిద్యాలయాన్ని స్థాపించాడు.

2003లో జగద్గురు రామభద్రాచార్య అలహాబాద్ హైకోర్టులో మతపరమైన విషయాల కోసం నిపుణుడైన సాక్షిగా ఉన్నారు. అతని అఫిడవిట్ మరియు క్రాస్ ఎగ్జామినేషన్ యొక్క భాగాలు హైకోర్టు తుది తీర్పులో ఉటంకించబడ్డాయి. తన అఫిడవిట్‌లో అతను పురాతన హిందూ గ్రంథాలను (వాల్మీకి రామాయణం, రామతపానీయ ఉపనిషత్తు, స్కంద పురాణం, యజుర్వేదం, అథర్వవేదం, మొదలైన వాటిని) ఉదహరించాడు, అయోధ్యను హిందువుల జన్మస్థలంగా మరియు పవిత్రమైన నగరంగా వర్ణించాడు. దాదాపు 10,800 శ్లోకాలతో కూడిన రామచరితమానస పదహారవ శతాబ్దం చివరిలో తులసీదాసుచే రచించబడింది. 400 సంవత్సరాలకు పైగా ఇది ఉత్తర భారతదేశంలో బాగా ప్రాచుర్యం పొందింది. అయితే కోట్లాది మంది హిందువులకు సమానమైన ప్రాముఖ్యత కలిగిన రామచరితమానసానికి ఎటువంటి క్లిష్టమైన ఎడిషన్ అందుబాటులో లేదు. చిన్ననాటి నుండి మొత్తం రామచరితమానసాన్ని 4,000 కంటే ఎక్కువ పారాయణాలు చేసిన స్వామి రామభద్రాచార్య ఈ బాధ్యతను స్వీకరించారు. ఎనిమిదేళ్ల తన పరిశోధనలో యాభై విభిన్న సంచికలను అధ్యయనం చేసిన తర్వాత అతను రామచరితమానస యొక్క విమర్శనాత్మక సంచికతో బయటకు వచ్చాడు. ఈ ఎడిషన్ తులసీ పీఠం ఎడిషన్ అని పిలువబడుతుంది మరియు 2006లో ముద్రించబడింది. ఇది తులసీదాసు యొక్క ఖచ్చితమైన పదం అని రాఘవ పరివారం నమ్ముతుంది. ఈయనకు అనేక అవార్డులు వచ్చాయి. 2011లో హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వం ద్వారా దేవభూమి అవార్డు, 2005లో సంస్కృతంలో సాహిత్య అకాడమీ అవార్డు. 2004లో అప్పటి భారత రాష్ట్రపతి అబ్దుల్ కలాం ద్వారా బాదరాయణ పురస్కారం అందుకున్నారు.

జనకమోహన్‌రావు దుంగ
అధ్యాపకులు, శ్రీకాకుళం
8247045230

రాచరిక వ్యవస్థలో లౌకికపాలకుడు ఛత్రపతి శివాజీ

"ఇది నా కాలే.. ఇది కూడా నా కాలే .. నా కాలు మీద నేను కాలేసుకుంటే తప్పేంటి" అనే డైలాగ్ అన్ని వయస్కుల్లో కొత్త జోష్ , నింపింది చాలా హస్యాస్పదంగా కొందరు భావిస్తే మరి కొందరు పంచ్ డైలాగ్ అదిరింది అనుకున్నారు. నిజంగా ఆ డైలాగ్ అంత లైట్ తీసుకుని వదిలేసేది కాదని నా భావన. శివాజీ మహారాజ్ రాజు అయ్యుండి.. అగ్ర వర్ణాల ముందు తన గెలుపుని, తనకున్న మేధా శక్తిని, చాణక్యతని, అగ్ర వర్ణాల ఆదరణ పొందలేక పోయారని చరిత్ర చెబుతుంది. శివాజీ మహారాజు ని అగ్ర వర్ణాలు హత్తుకోలేదు. ఎందుకంటే మహారాజ్ ని శూద్రుడుగా పరిగణించారు కాబట్టి.. అగ్ర వర్ణాల అహంకారమో , శూద్రుల కంటే తమ శక్తి , యుక్తులు మెరుగ్గా ఉంటాయనే అధిక ఆలోచన కావచ్చు మొత్తానికి మహారాజ్ మహ జ్ఞాని, ద్రోణి అయినా అగ్ర తాంబూలం అందుకోలేక పోయారు.

మగధ రాజ్యం నుంచి మొదలు డొమినియన్ ఆఫ్ పాకిస్థాన్ అనే సుదీర్ఘ చరిత్ర వరకు ఈ కాలు మీద కాలేసుకునే స్వేచ్ఛ లేదనే చరిత్రలోని రాచరిక వ్యవస్థలో ఆధారాలు స్పష్టం చేస్తున్నాయి. ఛత్రపతి అంటే పరమత సహనం, స్త్రీల పట్ల గౌరవం, బాఘ్ నోక్ (పులి గోర్లతో కొస్సగా ఉండే ఆయుధం, పైకి ఉంగరం లాగా కనపడి , అరచేతిలో తొడిగి ఉండే ఆయుధం) మహారాజ్ పాలనలో ముస్లింలు తగిన విదంగా గౌరవించబడ్డారు.అనేక మసీద్ లు నిర్మించిన హిందూ పాలకుడు.ఆ సమయంలో మనువాదం అమలులో లేదు. భవానిదేవి భక్తుడైన శివాజీ తన రాజ్యంలో అన్ని మతాలను సమాన దృష్టితో చూసారని చరిత్ర సాక్ష్యం చెబుతుంది. ఛత్రపతి వద్ద సైన్యాధ్యక్షులు దౌలత్ ఖాన్, సిద్ధిక్ అనే ఇద్దరు ముస్లింలు, అంగ రక్షకులలో అతిముఖ్యుడూ, అగ్రా నుంచి శివాజీ తప్పించుకోటానికి సహాయపడిన వ్యక్తి మదానీ మెహ్తర్ కూడా ముస్లిమే, ఆయుధాల విభాగానికి హైదర్ అలీ , నావికాదళానికి ఇబ్రహీం ఖాన్ , మందుగుండు విభాగానికి సిద్దీఖ్ ఇబ్రహీంలు పని చేసారు. తన మరాఠా సామ్రాజ్య విస్తరణ కోసం కృషి చేసిన ఛత్రపతి (బిరుదు).

అంత పెద్ద మరాఠా రాజు.. అందరి చేత గౌరవం పొందాడు. అందరిని సమాన దృక్పథంతో చూసిన మహరాజు అయ్యాడు. రాచరిక వ్యవస్థలో కూడా లౌకికపాలకుడు అయ్యాడు. అన్ని రాజ్యాలు పోయాయి.. బ్రిటీష్ పాలన పోయింది. ఇప్పుడు డా. బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అమలు పరుచుకుంటున్న తరుణంలో కూడా అనేక గ్రామాల్లో దళిత , ఆదివాసీలు (శూద్రులందరు) అవమానాలకు గురౌతూనే ఉన్నారు. హేళన కాబడుతున్నారు. వారి మాన , ప్రాణాలకు విలువ లేకుండా పోయింది. వెల కట్టే స్థితి ఏర్పడింది. ఊంచ్.. నీంచ్ వ్యత్యాసం ఉంది. అది పోవాలి. మత మౌఢ్యం నుంచి మత సామరస్యం పెంపొందించబడాలి. మహరాజ్ ని ఆదర్శంగా తీసుకునే వారు ముందుగా వారు ఛత్రపతి విధానాలను సంపూర్ణంగా తెలుసుకో

మేడారం జాతర రోజు ప్రభుత్వం సెలవు ప్రకటించాలి

ఆదివాసీ విద్యార్థి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ సాగబోయిన పాపారావు

కాప్రా, ఫిబ్రవరి 18 (జనం సాక్షి)

ఆదివాసి ప్రజల ఆరాధ్య దైవం మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతరకు ప్రభుత్వం సెలవు ప్రకటించాలని ఆదివాసీ విద్యార్థి సంఘం ఏ ఎస్ యు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సాగబోయిన పాపారావు తెలిపారు. ఆసియాలోని అతిపెద్ద ఆదివాసుల జాతరైన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు వనదేవతల జన జాతర ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్న జాతరకు తెలంగాణ ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, చత్తీస్గడ్, ఒడిశా రాష్ట్రాల ఆదివాసీ ప్రజలు వన దేవతలు సమ్మక్క సారలమ్మలను దర్శించుకుంటారు. ఇంతటి విశిష్టత కలిగిన ఆదివాసుల జాతరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించకపోవడం ఆదివాసి ప్రజల మనోభావాలను గౌరవించకపోవడమేనని అన్నారు. జాతర పర్యవేక్షణ కమిటీలో సాంస్కృతిక, సాంప్రదాయక కట్టుబాట్ల కోయదొరల చట్టం ప్రకారం వడ్డే (పూజారి) తలపతులు, వంశస్తుల నుండి ఏడుగురు గోత్ర వ్యవస్థ నుండి గోత్రానికి ఒక్కొక్కరి చొప్పున ఐదుగురు 12 మందితో పాటు కోఆప్షన్ సభ్యుడు కలిపి 13 మందితో శాశ్వతంగా ట్రస్ట్ బోర్డు పాలక మండలిని పూర్తిగా ఆదివాసులతో ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. అప్పుడే సమ్మక్క సారలమ్మ మహా జాతర పూర్తిగా ఆదివాసి సంస్కృతి, సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలతో జరుగుతుందని ఆదివాసి ప్రజల విశ్వాసం అని అన్నారు. వచ్చే జాతర నాటికైనా ప్రభుత్వ పెద్దలు, పాలకులు ఈ విధమైన ఆలోచన చేయాలని ఆయన కోరారు.

ప్రజారంజక పాలనకు నిదర్శనం కాంగ్రెస్ ప్రభుత్వం

శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ వాలిదాసు జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 18 (జనం సాక్షి) :

ప్రజా రంజక పాలనను అందించడం ద్వారా రాష్ట్రంలోని నిరుపేద వర్గాలకు బాసటగా నిలవాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వాలిదాసు జగదీశ్వర్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ పరిధి నల్లగండ్ల లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వాలిదాసు మాట్లాడుతూ.. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అన్నమాట ప్రకారం కులగణన సర్వేను చేపట్టేందుకు అసెంబ్లీ సమావేశాల్లో తీర్మానాన్ని ప్రవేశపెట్టి ఆమోదం పొందడం శుభపరిణామం అని, తద్వారా బడుగు బలహీన వర్గాలకు ఎంతో లబ్ధి చేకూరుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. భారత మాజీ ప్రధాని రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, మల్లికార్జున కర్గె, కేసి వేణుగోపాల్, దీప్ దాస్ మున్షి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి పట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రివర్గానికి కులగలన విషయంలో ముందుకు సాగుతున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నిరుపేదలు, ఆర్థికంగా

వెనుకబడినవారు తప్పకుండా ప్రజా సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, మెరుగైన జీవితాలను, ఆరోగ్యాన్ని అందుకోవడం ద్వారా తమ కుటుంబాలలో వెలుగును నింపుకోవాలని జగదీశ్వర్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరేందర్ గౌడ్, బేరి రామచంద్ర, యాదవ్, ఆర్కే సాయన్న, ముదిరాజ్, రమేష్ యాదవ్, నర్సింగ్ ముదిరాజ్, నర్సింలు, ముదిరాజ్, మగ్బూల్ భాయ్, నవాజ్, తిరుపతి, సిల్వరాజ్, సుజాత, పార్వతి, ప్రమీల పాల్గొన్నారు.

ప్రతి బస్తీ నమ్మకాన్ని నిజం చేస్తాం:జగదీశ్వర్ గౌడ్

రాష్ట్ర సార్వత్రిక ఎన్నికలలో భాగంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి మాటను, ఆయా కాలనీలు, బస్తీలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడానికి ఎట్టి పరిస్థితుల్లోనూ కృషి చేస్తామని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వాలిదాసు జగదీశ్వర్ గౌడ్ అన్నారు. మియాపూర్ డివిజన్ పరిధి ఎంఏ నగర్‌లో కాంగ్రెస్ శ్రేణులు ఏర్పాటు చేసిన పార్టీ జెండాను ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు. జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ..ప్రజా పాలనకు నిదర్శనంగా కాంగ్రెస్ ప్రభుత్వం సుపరిపాలనను కొనసాగిస్తుందని, ఇందులో భాగంగానే శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధి ప్రతి బస్తీలో పర్యటించి వారి సమస్యలను తెలుసుకోవడం ద్వారా ప్రతి సమస్యకు పరిష్కారం లభించేలా అధికారులతో కలిసి పని చేస్తానని వాలిదాసు స్పష్టం చేశారు. ఈ క్రమంలో ఎంఏ నగర్‌లో స్థానికులకు ఇళ్ల పట్టాలు, అంజీర పైప్లైన్ ఏర్పాటు, నూతన భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, రక్షిత మంచినీటి గురించి బస్తీ పెద్దలు జగదీశ్వర్ గౌడ్ దృష్టికి తీసుకొని రాగా ప్రస్తుతం అధికారంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ఎవరు ఎటువంటి ఆందోళనకు గురికాకుండా ప్రతి ఒక్కరి సమస్యకు పరిష్కారం లభిస్తుందని జగదీశ్వర్ గౌడ్ పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కోఆర్డినేటర్ రఘునందన్ రెడ్డి, సీనియర్ నాయకులు ఇలియాజ్ షరీఫ్, వీరేందర్ గౌడ్, నల్ల సంజీవ రెడ్డి, మానేపల్లి సాంబశివరావు, ప్రతాపరెడ్డి, నడిమింటి కృష్ణ శంకర్, ప్రభాకర్, తుడుము అనిల్ కుమార్, రాములు, యాదగిరి, రవికుమార్ గౌడ్, గిరి, ఆసిఫ్, సుమన్, సురేష్, రాంబాబు, నరేందర్, మహిళలు ప్రియదర్శిని, అనిత, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ కనుమరుగు

మీర్పేట్ కార్పొరేటర్ నరేందర్ కాంగ్రెస్‌లో చేరిక

మహేశ్వరం, ఫిబ్రవరి18 (జనం సాక్షి)

పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పార్టీ కనుమరుగు అవుతుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి జోస్యం చెప్పారు. మీర్పేట్ కార్పొరేటర్ నరేందర్ కుమార్ (నందు) సహా పలువురు కాంగ్రెస్ లో చేరారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు చేస్తామని అన్నారు. బీజేపీ,బీఆర్ఎస్ శ్రేణులు కాంగ్రెస్‌లో చేరి తమ ప్రాంతాల అభివృద్ధికి పాటుపడాలని కోరారు కేఎల్ఆర్. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట కార్పొరేషన్ నాయకులు చిగురింత నర్సింహారెడ్డి, వంగేటి ప్రభాకర్ రెడ్డి, సహా మీర్పేట్, బడంగ్పేట్ కార్పొరేషన్ నాయకులు పాల్గొన్నారు.

ఉప్పల్ బిఆర్ఎస్‌లో ఫ్లెక్సీల లొల్లి

కాప్రా, ఫిబ్రవరి 18 (జనం సాక్షి)

రానున్న సార్వత్రిక ఎన్నికలలో మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి ఎంపిగా పోటీ చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి తనయుడు, చామకూర భద్రారెడ్డి ఉప్పల్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో సెక్స్ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. స్థానిక శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఫోటో లేకుండా, ప్రోటోకాల్ పాటించకుండా ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడంతో లక్ష్మారెడ్డి అభిమానులు, చామకూర భద్రారెడ్డి మద్దతుదారుల మధ్య సోషల్ మీడియా వేదికగా పరస్పరం వాగ్వివాదాలు జరుగుతున్నాయి. అసలే రాష్ట్రంలో అధికారాన్ని కోల్పోయిన బిఆర్ఎస్ పార్టీకి ఇది ఆందోళన కలిగించే విషయం.

దౌల్తాబాద్ మండల అభివృద్ధికి నిధులు మంజూరు

టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి పంచమి గణేష్

దౌల్తాబాద్ ఫిబ్రవరి 18(జనం సాక్షి)

మండల పరిధిలోని గ్రామాలల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం కోసం 45 లక్షలు ఉపాధి హామీ నిధులు, జీపీ బిల్డింగ్స్,కమ్యూనిటీ హాళ్ల పెండిగ్ పనుల నిమిత్తం 44 లక్షలు ఎస్డీఫ్ నిధులు మంజూరు అయ్యాయని టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి పంచమి గణేష్ తెలిపారు. సంక్షేమం మరియు అభివృద్ధి కార్యకలాపాల కోసం పరిపాలనా అనుమతిని పొంది ప్రత్యేక అభివృద్ధి నిధి పథకం కింద మండల పరిధిలో ఆరు అభివృద్ధి పనులను చేపట్టేందుకు 44 లక్షలు మంజూరు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. మొదటి ప్రాధాన్యతగా ఎన్నో ఏళ్లుగా కోనాపూర్‌లో పెండింగ్ లో ఉన్న గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం కోసం 7 లక్షలు, బీసి కమ్యూనిటీకి హాల్ కోసం 5 లక్షలు, దౌల్తాబాద్ మండల కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం కోసం 10 లక్షలు, పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణం కోసం 7 లక్షలు, ముత్యంపేట గ్రామంలో అసంపూర్తి ఉన్న గ్రామ పంచాయతీ భవనం కోసం 5 లక్షలు, గొడుగుపల్లి గ్రామంలో రెడ్డి సంఘం భవనం కోసం 10 లక్షలు మంజూరు అయ్యాయని నిధుల మంజూరుకు కోసం కృషి చేసిన జిల్లా ఇంచార్జ్ మంత్రి కొండా సురేఖ, దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

ఉపాధ్యాయుల పదోన్నతుల్లో ఉన్నసంక్షోభాన్ని నివారించాలి

317 జీవో బాధితులకు న్యాయం చేయాలి:టిఎస్ యుటిఎఫ్

కొడంగల్, ఫిబ్రవరి18 (జనం సాక్షి)

ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్ నిర్వహించటం ద్వారా, కోర్టు కేసుల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపడం ద్వారా ఉపాధ్యాయుల పదోన్నతుల్లో ఉన్న సంక్షోభాన్ని నివారించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల అధ్యక్షులు గౌరారం గోపాల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం రోజు జిల్లా పరిధిలోని నాగార్జున హైస్కూల్‌లో జిల్లా కమిటీ విస్తృత కార్యవర్గ సమావేశం సమావేశంలో మాట్లాడుతూ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న మూడు కరువు భత్యాలు (డిఎలు) మంజూరు చేయాలని, ఉపాధ్యాయులు, ఉద్యోగులకు నష్టదాయకమైన సి.పి.ఎస్. విధానాన్ని ప్రభుత్వం హామీ మేరకు వెంటనే రద్దు చేయాలని అన్నారు. 317 జీవో బాధితులకు న్యాయం చేయాలని, సమగ్ర శిక్ష, కేజీబీవీ, యుఆర్ఎస్, గిరిజన సంక్షేమ, సాంఘిక సంక్షేమ, మైనారిటీ, బీసీ వెల్ఫేర్ మరియు ఆశ్రమ పాఠశాలలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, గెస్ట్ తదితర సిబ్బందికి సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగా సమాన పనికి సమాన వేతనం చెల్లిస్తూ రెగ్యులరైజ్ చేయాలి. పాఠశాలల్లో ఉపాధ్యాయుల నియామకం కోసం మెగా డిఎస్సి నిర్వహణకు

నోటిఫికేషన్ విడుదల చేయాలని, పాఠశాలల్లో పారిశుద్ధ్య నిర్వహణకు సిబ్బందిని నియమించాలని అన్నారు. మండల కేంద్రంలోని ప్రస్తుతం ఉన్న ఉన్నత పాఠశాలలనే "తెలంగాణ పబ్లిక్ స్కూల్స్"గా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అన్ని పాఠశాలలను ఇంగ్లీష్ మీడియంగా మార్చి ఇంగ్లీష్ బోధించే ఉపాధ్యాయులకు సరైనటువంటి శిక్షణ లేక ఇంగ్లీష్ మీడియం ప్రశ్నార్థకంగా మారుతుందని వెంటనే ఇంగ్లీష్ మీడియంకి తరగతికి ఒక ఉపాధ్యాయుని నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల నాయకులు నరేందర్ గౌడ్, జిల్లా కార్యదర్శి నడిమింటి మల్లేస్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి మన్నెంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

పేదల తిరుపతిగా పెంచుకొని పేరుగాంచిన మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 19 వ తేదీ సోమవారం నుండి మార్చ్ 27 వరకు నిర్వహిస్తున్నట్లు వంశపారంపర్య ఆలయ ధర్మకర్త అలహరి మధుసూదన్ తెలిపారు. బ్రహ్మోత్సవాలు భాగంగా 19 వ తేదీన తిరుచ్చిసేవ ,20 న గజ వాహన సేవ , 21 న హంసవాహన సేవ, 22 న సూర్యప్రభ వాహన సేవ, 23 న హనుమత్ వాహన సేవ, 24న గరుధ వాహన సేవ, రాత్రికి రథోత్సవం, 25న అశ్వవాహన సేవ, 26న వసంతోత్సవం, అమృత స్నానం, స్వామివారి దర్బార్ సేవ, మార్చి 3న శేషవాహన సేవ, 8న మహాశివరాత్రి వేడుకలు, 23 నుంచి 27 వరకు అలివేలు మంగతాయారు ఉత్సవాలు కొనసాగుతాయని, ఈ ఉత్సవాల్లో భాగంగా మార్చి 25న కల్యాణోత్సవం, రథోత్సవం జరుగుతాయని వారు తెలిపారు. నెలరోజులపాటు స్వామివారు అలంకరణలో ఉంటారని ఆ సమయంలో భక్తులు దర్శనం చేసుకోని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంచాయతీరాజ్, ఆర్టీసీ, అధికారులతో చర్చించి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన పేరు కొన్నారు . సందర్భంగా ఇరవై లడ్డు కౌంటర్లను ఏర్పాటు చేసినట్లు , పార్కింగ్ కోసం పది ఎకరాల స్థలాన్ని కేటాయించినట్లు ఆయన

తెలిపారు . ప్రైవేట్ వాహనదారులు కొండ కిందనే వాహనాలు పార్క్ చేసి ఆర్టీసీ ఏర్పాటుచేసిన మినీ బస్సుల్లో కొండపైకి రావాలని ఆయన కోరారు. దేవాలయంలో ప్రస్తుతం 65 సిసి కెమెరాలు ఉన్నాయని, మరికొన్ని సీసీ కెమెరాలు ఏర్పాటు చేసామని, భక్తుల సౌకర్యార్థం ఉన్న టాయిలెట్లను మరమత్ చేసి మొబైల్ టాయిలెట్లు కూడా ఏర్పాటు చేశామన్నారు.

పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి కుర్చి మడత పెట్టేద్దాం

సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం డి జబ్బార్

సిపిఎం మండల పార్టీ సమావేశంలో పాల్గొన్న ఎండి జబ్బార్

వీపనగండ్ల, ఫిబ్రవరి 18 (జనం సాక్షి).

వీపనగండ్ల గ్రామ కమిటీ సమావేశం పార్టీ మండల కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ మాట్లాడుతూ.. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజల మధ్య ఆర్థిక వ్యత్యాసం, మతాల మధ్య చిచ్చు, కుల వివక్షత అసమానతలను కొనసాగించే విధంగా బిజెపి మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేస్తుందన్నారు.దేశంలో రోజు రోజుకీ నిత్యవసర సరుకులు ధరలు హద్దు అదుపు లేకుండా పెరుగుతున్నాయని, బియ్యం ధరలు రెక్కలు వచ్చాయి,పప్పు ధరలు నిరుపేదలకు అందనంత విధంగా పెరిగాయని అన్నారు.ప్రజల కొనుగోలు శక్తి దెబ్బ తినే విధంగా ఉపాధి, ఆదాయం తగ్గిందన్నారు.మనదేశంలో యువత 65 శాతం వరకు ఉన్నారు అని వీరిలో గణనీయమైన సంఖ్యలో ఉపాధి ఉద్యోగం కరువై నిరుద్యోగులుకు ఉపాధి అవకాశం లేక రోడ్డున పడ్డారని అన్నారు. బిజెపి ఎన్నికల సందర్భంగా సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నేటికీ అమలు చేయకపోవడం దారుణమైన విషయం అన్నారు. ఉపాధి అవకాశాలను కల్పించకుండా కార్పొరేట్ సంస్థలకు లాభాలు కట్టబెడుతుంది అన్నారు. నిరుపేద మరియు మధ్యతరగతి కుటుంబాల పైన పన్నుల భారాన్ని పేదలపై పెద్ద ఎత్తున పెంచారు అని అన్నారు.పరోక్ష పన్నులు అనగా జీఎస్టీ నిత్యవసర సరుకుల పైన సెస్సులు విధిస్తూ మధ్యతరగతి పేద కుటుంబాలు జీవన విధానాన్ని భారంగా చేయడం జరుగుతుందన్నారు.. ధనికుల పైన వేసే ప్రత్యక్ష పనులు మాత్రం ఇతర దేశాలలో 30% ఉండగా మన దేశంలో 25 నుండి 28% మాత్రమే విధిస్తుందన్నారు. దీన్నిబట్టి పేదలకి రకంగా, ధనికుల ఇంకో రకంగా పన్నుల విధానం అవలంబిస్తుందని అన్నారు. బిజెపి ప్రభుత్వం కార్పొరేటర్ సంస్థలకు అనుకూలమైన ప్రభుత్వం అన్నారు. కాబట్టి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలని వారు పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వం లాభదాయకంగా నడుస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలైన విమానయాన, రైల్వే మరియు అనేక సంస్థలను ప్రైవేటుపరం చేసి కార్పొరేట్ సంస్థలకు అతి తక్కువ టెండర్లకు కట్టబెడుతుందని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా చట్టాలను తయారు చేస్తూ పేద మరియు మద్దతు వారిని నట్టేట ముంచుతున్నారని అన్నారు. అందుకే వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి ప్రభుత్వం కుర్చిని మడత పెట్టి ఇంటికి పంపించాలన్నారు. ప్రజలకు సలహా ఇచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి బాల్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు ఆశన్న, ఈశ్వర్, దయ్యపు మురళి, నాయకులు వెంకటేశ్వర్లు గౌడ్, రామకృష్ణ మరియు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించిన కేసీఆర్ కారణజన్ముడు

రైతుబంధు సమితి సమన్వయ అధ్యక్షుడు ముంత మల్లయ్య యాదవ్

వీపనగండ్ల, ఫిబ్రవరి 18 (జనం సాక్షి).

వీపనగండ్ల మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 70 వ జన్మదిన వేడుకలు రైతుబంధు సమితి సమన్వయ అధ్యక్షుడు ముంత మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన పితామహుడు అని, రైతుల ఆపద్బాంధవుడు అని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా నిలిపిన దార్శనికుడని, కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి రైతులకు యాసంగి కాలంలో కూడా పంట పొలాలు ఎండిపోకుండా నీళ్లు అందించిన కారణజన్ముడని అన్నారు. కెసిఆర్ ను వృద్ధులు తమ పెద్ద కొడుకు అని అంటారని అన్నారు. కళ్యాణ లక్ష్మి పథకం, రైతుబంధు, దళిత బంధు, కెసిఆర్ కిట్ లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టిన ఘనుడని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని కేక్ కట్ చేసి కెసిఆర్ కు జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అయ్యన్న, జీప్ కురుమయ్య, బిఆర్ఎస్ యువ నాయకులు ముంత శివ యాదవ్, నల్ల పోతుల క్రాంతి, మీసాల శివకృష్ణ, గడ్డమీది రామకృష్ణ, ప్రసాద్, మీసాల శివ, గ్రామ యూత్ బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని కీర్తనకు ల్యాప్ టాప్ అందజేసిన సోషల్ రెస్పాన్సిబిలిటీ

గద్వాల నడిగడ్డ, ఫిబ్రవరి 18 జనం సాక్షి:

జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండల పరిధిలోని తనగల గ్రామానికి చెందిన విద్యార్థిని కీర్తనకు సోషల్ రెస్పాన్సిబిలిటీ సభ్యులు ఆదివారం ల్యాబ్ టాప్ అందజేశారు. కీర్తన తండ్రి మోషన్న చిన్న తనంలోనే చనిపోయిన పట్టుదలతో చదివి ప్రస్తుతం మేధ్చల్ జిల్లాలోని మల్కాజ్గిరి దూలపల్లి ఎస్టి మార్టిన్స్ ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ థర్డ్ ఇయర్ (ఐటీ) చదువుతున్నది. ఈమెకు తన స్టడీస్‌కు ల్యాప్ టాప్ అవసరం అయినా ఇంట్లో వాళ్లకు సమాకూర్చే ఆర్థిక స్థోమత లేదని సోషల్ రెస్పాన్సిబిలి టీమ్ కు రిక్వెస్ట్ చేయడంతో ఆమెకు ల్యాప్ టాప్‌ను టీమ్ సభ్యురాలు అంబర్ పేట్‌లో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పనిచేస్తున్న మల్లేశ్వరి చేతులమీద అందజేయడం జరిగిందనీ సోషల్ రెస్పాన్సిబిలిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో షబ్బీర్, రామాంజనేయులు, శాంతారామ్, సంజీవ్, సంధ్య అశోక్ పాల్గొన్నారు.

మల్దకల్ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మున్సిపల్ చైర్మన్

మల్దకల్ ఫిబ్రవరి18 (జనం సాక్షి)

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలంలోని ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారిని ఆదివారం మున్సిపల్ చైర్మన్ శ్రీ బియస్‌కేశవ్ దర్శించుకున్నారు. ముందుగా ఆలయ అధికారులు మర్యాదలతో ఘనస్వాగతం పలికారు.స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. స్వామి వారి తీర్ద ప్రసాదాలు స్వీకరించి మొక్కలు తీర్చుకున్నారు. అనంతరం దేవాలయ చైర్మన్ ప్రహల్లాద రావు,మున్సిపల్ చైర్మన్‌ను స్వామి వారి శేష వస్త్రంతో ఘనంగా సత్కరించి ఆలయ చరిత్రను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీను, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రంజిత్ కుమార్ గోనెగండ్ల జగదీష్, వడ్డేకృష్ణ వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మరక్షణకు కరాటే ఎంతో ముఖ్యం

కరాటే బెల్టులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్ ఫిబ్రవరి 18 (జనంసాక్షి)

డ్రాగన్ శోటోఖాన్ కరాటే డు ఇండియా క్లబ్ వ్యవస్థాపకులు శాలం బిన్ ఉమర్ ఆధ్వర్యంలో చిన్నారులకు కరాటే బెల్ట్ టెస్టులను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని బెల్ట్ టెస్టులను ప్రారంభించారు. అనంతరం చిన్నారులకు ఎల్లో, గ్రీన్, ఆరెంజ్, బ్లూ, మెరూన్, బ్రౌన్, బ్లాక్ బెల్టులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ చిన్నారులు ముఖ్యంగా ఆడపిల్లలు కరాటే తప్పక నేర్చుకోవాలని, ఆత్మ రక్షణకే కాకుండా కరాటేతో శారీరక, మానసిక ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. డ్రాగన్ శోటోఖాన్ కరాటే డు ఇండియా క్లబ్ వ్యవస్థాపకులు శాలం బిన్ ఉమర్ దాదాపు 30వేల మంది చిన్నారులకు కరాటేలో శిక్షణ ఇచ్చారని, దాదాపుగా ఏడుకుపైగా రాష్ట్రాల్లో క్లబ్ సేవలు విస్తరించి ఉన్నాయని, చాలా గొప్ప విషయమని అన్నారు. అంతకుముందు క్లబ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని శాలువా, గజమాలతో నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ వ్యవస్థాపకులు శాలం బిన్ ఉమర్, చీఫ్ ఎక్జామినర్ అంబ్రేశ్, మాస్టర్లు సలీం, అంజన్ ప్రసాద్, విజయ్ క్రిష్ణ, శేఖర్, వెంకటేష్, నేతలు కోళ్ళ వెంకటేష్, ఆనంద్ గౌడ్, ఎ.రవి కుమార్, బి.వెంకటేశ్, మందుల నరేందర్, ఫయాజ్, శ్రీనివాస్, కల్లూరి గోవర్ధన్, నర్సింహ, విద్యార్థులు పాల్గొన్నారు.

భారత్ మాల బాధితులకు మార్కెట్ ధర ప్రకారం నష్టపరిహారం చెల్లించాలి

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు రైతుల డిమాండ్

రైతుల నిరసన..సంతకాల సేకరణ

మక్తల్ ఫిబ్రవరి 18 (జనం సాక్షి)

భారత్ మాల జాతీయ రహదారి బాధిత రైతులకు బహిరంగ మార్కెట్ ధర ప్రకారం నష్టపరిహారం చెల్లించి రోడ్డు నిర్మాణం చేపట్టాలని అఖిలపక్ష నాయకులు, రైతులూ డిమాండ్ చేశారు. ఆదివారం మక్తల్ మండలం దాసర్ దొడ్డి గ్రామంలో రైతులు సంతకాల సేకరణ చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నేత కొండన్న మాట్లాడుతూ ఐదు ఆరు సంవత్సరాల క్రితం భారత్ మాల జాతీయ రహదారి పేరిట జాతీయ రహదారుల సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) మరియు రాష్ట్ర ప్రభుత్వం కలిసి రైతులతో భూసేకరణ చేశారని, నాటి నుంచి నేటి వరకు నష్టపరిహారం ఇవ్వకుండా రైతులను ప్రభుత్వాల, అధికారులు తీవ్ర ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఆ భూముల అమ్మకాలను నిషేధించి ధరణి వెబ్సైట్లో లాక్ చేశారని ఫలితంగా అటు అమ్ముకోలేకా ఇటు సాగు చేసుకు తినలేక రైతులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. అమ్ముకోలేక తీవ్ర ఆందోళన చెందాల్సిన పరిస్థితి ఉందని అన్నారు. గత ఐదు ఆరు సంవత్సరాల క్రితం నారాయణపేట జిల్లాలో 19 గ్రామాల గుండా భారత్ మాల సర్వే నిర్వహించిన అధికారులు నష్టపరిహారం ఇవ్వడంలో తీవ్రజాప్యం చేస్తున్నారని ఆరోపించారు. జిల్లావ్యాప్తంగా భూములు కోల్పోయిన చిన్న సన్నకారు రైతులు సుమారు నాలుగువేల మంది పైచిలుకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతూ అటు అమ్మ లేక ఇటు కొనలేక ఎటు కాకుండా పోతున్న పరిస్థితి ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వమూ అధికారులు చేస్తున్న తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రశ్నిస్తూ, న్యాయం కోసం గౌరవ న్యాయస్థానాన్ని ఆశ్రయించామని అయినా కూడా అధికారులు ప్రభుత్వము నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం సరైనది కాదని హితవు పలికారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని భారత్ మాల బాధితులకు బహిరంగ మార్కెట్ ప్రకారం ధర చెల్లించేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు అఖిలపక్ష నాయకులు కొండన్న, గోవిందరాజు, భగవంతు, శెట్టిపల్లి వెంకటప్ప, సి నర్సింలు, సి వెంకటేష్, వి గోకరప్ప, ఎం ఆంజనేయులు, కే రామలింగప్ప, గ్రామ రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి ఢిల్లీలో నిర్వహించిన పార్లమెంట్ కౌన్సిల్ సమావేశంలో భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ మాజీ ఎంపీ, ఏపీ జితేందర్ రెడ్డి, రాష్ట్ర కోశాధికారి బండారి శాంతి కుమార్, జిల్లా అధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి, పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు నాగురావ్ మామాజీ, బిజెపి జాతీయ ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి ఎస్ కుమార్‌లు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

జాబ్ క్యాలెండర్‌ను వెంటనే విడుదల చేయాలి

పాలమూరు పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి రుద్రసముద్రం రామలింగం

మక్తల్ ఫిబ్రవరి 18 (జనం సాక్షి)

ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం జాబ్ క్యాలెండర్ ను విడుదల చేయాలని పాలమూరు పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి రామలింగం అన్నారు. ఈ సందర్భంగా మక్తల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగులకు అనేక జాబ్ క్యాలెండర్ ను విడుదల చేస్తామని చెప్పిన ప్రకారం వెంటనే విడుదల చేయాలని వారు అన్నారు. ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ద్వారా ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఎలాంటి నోటిఫికేషన్ ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని అన్నారు. తాము అధికారంలోకి వస్తే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఈరోజు వరకు ఒక నోటిఫికేషన్ కూడా వేయకపోవడం బాధాకరమన్నారు. మెగా డీఎస్సీ అంటూ రోజు ప్రకటన చేయడం తప్ప వాటికి సంబంధించిన కార్యాచరణను ఎ మాత్రం చేయలేదని రాష్ట్రంలో దాదాపుగా మూడున్నర లక్షల మంది విద్యార్థులు కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. ప్రతి సంవత్సరం కూడా మెగా డీఎస్సీ నిర్వహించాలని ఆయన కోరారు. ఉద్యోగం నారాయణపేట జిల్లాలో వీలైనంత తొందరలో మెడికల్ కాలేజీ మక్తల్‌లో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నరసింహ, వెంకటేష్ ఉన్నారు.

విద్యార్థులు ఇష్టపడే చదవాలి

జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు సరఫ్ నాగరాజు

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):

పాఠశాలలకు వెళ్లే విద్యార్థిని, విద్యార్థులు చదువును కష్టంతో కాకుండా ఇష్టంతో చదివినప్పుడే ఉన్నత స్థితికి చేరుకుంటారని ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు సరాఫ్ నాగరాజ్, పట్టణ అధ్యక్షులు మిర్చి వెంకటయ్య పిల్లలకు సూచించారు సుభాష్ రోడ్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కోనంగేరి జనార్ధన్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో గుట్ట మీది నారాయణ రిటైర్డ్ టీచర్ తన సొంత ఖర్చులతో ఆ వీధి పిల్లలకు ఆదివారం టెస్ట్, ఇంటర్ విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, నోట్స్, పెన్నులను పంపిణీ చేశారు. ప్రస్తుతం విద్యార్థులకు పరీక్షల సమయం కావడంతో ఉపాధ్యాయులు శేషప్ప, కే జనార్ధన్ విద్యార్థులకు ముఖ్య సూచనలు చేస్తూ సమాచార దీపిక విద్య కోర్సులు బుక్లెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోనంగేరి హనుమంతు, కాకర్ల భీమయ్య, వకీల్ ప్రశాంత్, ధనంగేరి లక్ష్మీకాంత్, కొండోళ్ళ శ్రీనివాస్ హనుమంతు, తుపాడ నారాయణ రవి, కె తిమ్మప్ప విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

మదనాపురం మండలం శంకరాంపేట గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్త రాములు, స్రవంతిల వివాహానికి ఆదివారం దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి హాజరై నూతన వధువువరులను ఆశీర్వదించారు.

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

పలు శుభకార్యాలలో పాల్గొన్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 18 (జనం సాక్షి)

వనపర్తి జిల్లా పరిధిలోని పలు శుభకార్యాలలో పాల్గొని బిఆరెస్ నాయకులను, కార్యకర్తలను ఆత్మీయంగా పలకరిస్తూ,సరదాగా వారితో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, రావుల చంద్రశేఖర్ గడిపారు. వనపర్తి పట్టణంలో జరిగిన పలు శుభ కార్యాలలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాజి రాజ్యసభ సభ్యులు, రావుల పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. బిఆరెస్ నాయకులు పురుషోత్తం రెడ్డి అన్న కుమారుని వివాహానికి ,ప్రముఖ సాహితీవేత్త నారయణ రెడ్డి మనమరాలి పుట్టుచీర కార్యక్రమములో మాజీ మంత్రివర్యులు నిరంజన్ రెడ్డి వారి సతీమణి వాసంతి హాజరై ఆశీర్వదించారు. అనంతరం బి.అర్. యస్ నాయకులు జోగు. శాంతన్నా గృహప్రవేశానికి హాజరై నిరంజన్ రెడ్డి ,రావుల చంద్రశేఖరరెడ్డి నాయకులు, కార్యకర్తలను ఆత్మీయంగా పలకరించి ఉత్సాహపరిచారు. వీరి వెంట వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, రాజకీయ శిక్షణ కన్వీనర్ కోళ్ల వెంకటేష్, గంధం బాలపిరు, ఉంగ్లమ తిరుమల్, సయ్యద్ జెమిల్, సదుర్ల.రమేష్, ఎం.డి.గౌస్, నందిమల్ల రమేష్, కిషోర్ కుమార్ రెడ్డి, గొట్టెల పెంపకందారుల డైరెక్టర్ చంద్రయ్య,మండల నాయకులు వెంకట్ రావు, మాణిక్యం, పెబ్బరు రాజశేఖర్, మండ్ల కురుమూర్తి, సిరివాట్టి శంకర్, యాదయ్యా సాగర్, కొత్తకోట బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల విద్యార్థుల స్టడీ ప్రాజెక్టు సందర్శన

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):

విద్యార్థులకు స్టడీ ప్రాజెక్టు సందర్శన సందర్భంగా స్థానిక చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో బీకాం ఫైనల్ ఇయర్ విద్యార్థులు వారి స్టడీ ప్రాజెక్టు సందర్శనలో భాగంగా, ఆదివారం హైద్రాబాద్ రోడ్ నారాయణపేటలో వెలసిన డ్రీమ్ సిటీ రియల్ ఎస్టేట్ వెంచర్‌ను సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా స్థానిక డ్రీమ్ సిటీ రియల్ ఎస్టేట్ ఓనర్స్ అయినా రహీం మరియు బిలాల్ వారి విలువైన సలహాలు సూచనలు రియల్ ఎస్టేట్ ల్యాండ్ కన్వర్షన్ ఏ విధంగా జరుగుతుంది గవర్నమెంట్ వారి యొక్క అనుమతులు ఏ విధంగా తీసుకోవాలి, అగ్రికల్చర్ ల్యాండ్ నాన్ అగ్రికల్చర్ ల్యాండ్ గా ఏ విధంగా మార్చాలి,ఒక రియల్ ఎస్టేట్ వెంచర్ను గవర్నమెంట్ అన్ని అనుమతులతో ఏవిధంగా తీసుకోవాలో మరియు వెంచర్లు అన్ని సదుపాయాలతో రోడ్లు కరెంటు డ్రైనేజీ వ్యవస్థ ఏ విధంగా ఉండాలో విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, శుజాత్ అలీ, గోపాలకృష్ణ, అనిల్ గట్టు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

టేక్మాల్‌లో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన మంత్రి

టేక్మాల్ ఫిబ్రవరి 18 జనం సాక్షి:

టేక్మాల్ మండల పరిధిలోని పలు గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ యేల్లుపెట్ గ్రామంలో ప్రైమరీ హెల్త్ సెంటర్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మోడల్ స్కూల్ కేజీబీవీ స్కూళ్లలో భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు అనంతరం టెక్మాల్ మండల కేంద్రంలో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన మండలంలోని నీలబోయిన వాగు తాండ, ఎల్లంపల్లి, కడిలాబాయి తాండ, చంద్రు తాండ గ్రామాలలో సిసి రోడ్లు, బిటి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. షాబాద్ తాండ, కేవుల తాండలలో పర్యటించి బీటీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సర్వని సరోజ, జిల్లా కోఆప్షన్ యూసుఫ్, వైస్ ఎంపీపీ మంజుల రాజు గౌడ్, అధికారులు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సంగమేశ్వర్ గౌడ్, మండల కో ఆప్షన్ మజర్, ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు మహేష్ రెడ్డి, మాన్ కిషన్, మల్లారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, సత్యనారాయణ, నరసింహారెడ్డి, సేవాలాల్,శ్రీనివాస్ రెడ్డి, భూమ్ రెడ్డి, కిషోర్, సాగర్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర స్తాయి అథ్లెటిక్స్ పోటీలో మక్తల్ క్రీడాకారులకు పతకాలు



అభినంధించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్ ఫిబ్రవరి 18 (జనం సాక్షి)

రాష్ట్ర స్తాయి అథ్లెటిక్స్ పోటీలో మక్తల్ క్రీడాకారులు పతకాలు సాధించినట్లు కోచ్ జగదీష్ తెలిపారు. ఈ సందర్భంగా ఈనెల 10 వ తేదీన భద్రాద్రి కొత్తగూడెం లో జరిగిన సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో ద్రోణచార్య అవార్డు గ్రహీత నాగపూరి రమేష్, నేషనల్ బ్యాట్మెంటన్ కోచ్ పుల్లెల గోపీచంద్ పర్యవేక్షణలో నిర్వహిస్తున్న మక్తల్ అథ్లెటిక్స్ కోచింగ్ సెంటర్ విద్యార్థులకు మూడు బ్రౌంజ్ మెడల్స్, మూడు సిల్వర్ మెడల్ సాధించినట్లు కోచ్ జగదీష్ తెలిపారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన విద్యార్థులను మక్తల్ ఎమ్మెల్యే వాటికీ శ్రీహరి తన నివాసంలో ప్రశంస పత్రాలను అంధిచి మెడల్స్ వేసి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీహరి మాట్లాడుతూ మన మక్తల్ పేరు ఇప్పుడు రాష్ట్ర, జాతీయ స్తాయి క్రీడాల్లో వినిపిస్తుందని అంటే దానికి ఎంతో శ్రమిస్తున్న కోచ్ జగదీష్ కారణం అన్నారు. మట్టిలో మాణిక్యాలను వెలికి తీసి వారికీ క్రమశిక్షణతో కూడిన శిక్షణ ఇచ్చి రాష్ట్ర, జాతీయ స్థాయిలో పతకాలు సాధించే స్థాయికి తీసుకొచ్చిన జగదీష్ ను అయన ప్రత్యేకంగా అభినందించారు. మును ముందు కూడా ఇంకా గొప్ప విజయాలు సాధించాలని తెలిపారు. అలాగే నారాయణపేట జిల్లా క్రిడలా అధికారి వెంకటేష్ శెట్టి మాట్లాడుతూ ఈరోజు విద్యార్థులు సాధించిన విజయం వెనుక ఎన్నో నెలల శ్రమ దాగి ఉంది. ఒక్క రోజులో లేక వారం రోజులో సాధన చేస్తే ఈ విజయం రాలేదు. గత రెండు సంవత్సరాల నుండి నిరంతరం కష్ట పడితేనే ఈ పతకాలు సాధించినట్లు తెలిపారు. కావున ప్రతి ఒక్కరు కూడా క్రీడలు ఆడి రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలో పాల్గొని గొప్ప విజయాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు రవి కుమార్, గోవర్ధన్, కోచ్ జగదీష్, పిఈటిలు రాజేశ్వరి, పరంజ్యోతి, రమణమ్మ షాబుద్దీన్ క్రీడాకారులు పాల్గొన్నారు.

వారణాసి నామకరణ మహోత్సవలో హాజరైన మున్సిపల్ చైర్మన్ కేశవ్

మల్దకల్ ఫిబ్రవరి 18 (జనం సాక్షి)

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ గ్రామంలో శ్రీ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవస్థాన కళ్యాణ మండపంలో జరిగిన ఆదివారం బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు ఎం.కె ప్రవీణ్, సహస్ర గార్ల కుమార్తె నామకరణ మహోత్సవ కార్యక్రమంలో ఆదివారం మున్సిపల్ చైర్మన్ బి.యస్.కేశవ్, ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు హాజరై చిన్నారిని తల్లిదండ్రులకు అక్షింతలు వేసి ఆశీర్వదించి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని దీవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీను బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గోవింద్, ఉపాధ్యక్షులు ధర్మనాయుడు, పార్టీ నాయకులు రంజిత్ కుమార్, గోనెగండ్ల జగదీష్, వడ్డేకృష్ణ వీరేష్, చిన్న, బి.శంకర్ పెద్దగారి నాగరాజు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బడి బయటి అమ్మాయిలకు క్రీడా పోటీలు

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):

బేటీ బచావో బేటీ పడావో పథకం అమలులో భాగంగా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ,జిల్లా యువజన మరియు క్రీడా శాఖ సహకారంతో గుండుమాల్‌లో బడి బయటి అమ్మాయిలకు క్రీడా పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీపీ మధుకర్ రావు హాజరై మాట్లాడుతూ బాలికలు, ఈ సమాజంలో ఉన్నతంగా జీవించాలని బాల్య వివాహాలు నిరోధించాలని, అవకాశాలు కల్పించుకొని తమ లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు.పొక్సో చట్టం, బాల్య వివాహాల నిర్మూలన చట్టం గురించి వివరించారు. జిల్లా యువజన మరియు క్రీడా శాఖ అధికారి వెంకటేష్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ,జిల్లా సంక్షేమ అధికారి ప్రత్యేక ప్రోత్సాహంతో బడి మానిన అమ్మాయిలకు ఓపెన్ స్కూల్లో అడ్మిషన్ కల్పించడమే కాకుండా వినూత్న ఆలోచనతో వారికి ఆట పోటీలు నిర్వహించడం గొప్ప విషయం అన్నారు.మాజీ సర్పంచ్ సురేష్ రెడ్డి మాట్లాడుతూ బాలికలు తమ లక్ష్యాలను ఏర్పరచుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో ఆటపాటలు నిర్వహించడంపై హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మధుకర్ రావు,జిల్లా యువజన మరియు క్రీడా శాఖ అధికారి వెంకటేష్, మాజీ సర్పంచ్ సురేష్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ వెంకటేష్, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ దాసు, వ్యాయామ ఉపాధ్యాయులు అనంత సేన, బాల్ రాజ్, రాకేష్ రాఘవేందర్, సాధిక్, వెంకట్ రెడ్డి, జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ నర్సిములు, జెండర్ స్పెషలిస్ట్ అనిత, నరసింహ,ఆర్థిక నిపుణులు విజయ్ కుమార్, మెంటర్స్ శ్రావణి, రేణుక, విద్యార్థులు పాల్గొన్నారు.

కుల గణన నిర్ణయం చారిత్రాత్మకమైనది

బిసి సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు శ్రీశైలం

హత్నూర ఫిబ్రవరి 18 జనం సాక్షి:

కుల గణన నిర్ణయం చారిత్రాత్మకమైనదని బిసి సం క్షేమ సంఘం మండల అధ్య క్షుడు శ్రీశైలం అన్నారు. మం డలంలోని దౌల్తాబాద్‌లో ఆది వారం ఏర్పాటు చేసిన సమా వేశంలో ఆయన మాట్లాడా రు. అసెంబ్లీ ఎన్నికల సంద ర్భంగా ఇచ్చిన వాగ్దానం మేర కు కుల గణనకై కాంగ్రెస్ ప్రభుత్వం నిన్నటి అసెంబ్లీ సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టగా అన్ని రాజకీయ పార్టీల శాసన సభ్యులు బిల్లుకు అనుకూలంగా సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ ంగా తీర్మానం చేయడం చాలా గొప్ప విషయమన్నారు. కుల గణన చేసేందుకై ఇన్నేళ్ళ కాలంలో ఏ రాజకీయ పార్టీ సాహసించకపోగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో కుల గణనకు శ్రీకారం చుట్టిన ఘట్టం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కుల గణన చేపడితే రాజకీయ రిజర్వేషన్లతో పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే బడ్జెట్లో జనాభా ప్రాతిపదికన అన్ని వర్గాల వారికి ఆర్థికపరమైన ప్రయోజనాలు పొందుతారన్నారు.

మేడారం జాతర బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ స్వామి

చెన్నూర్, ఫిబ్రవరి, 18 (జనంసాక్షి):
పట్టణంలో చెన్నూరు బస్టాండ్ నుండి మేడారం జాతరకు ఆర్టీసీ బస్సు సర్వీసును ఎమ్మెల్యే డాక్టర్ జి వివేక్ వెంకటస్వామి కొబ్బరికాయ కొట్టి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని కోటపల్లి, చెన్నూరు, భీమారం, జైపూర్, వేమనపల్లి మండలాలకు చెందిన గ్రామాల పేద ప్రజలు సమ్మక్క సారక్క జాతరకు తరలి వెళ్లడం జరుగుతుందని ఆర్టీసీ యాజమాన్యం వారికి ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాలని కోరారు. ఈ అవకాశాన్ని పేద ప్రజలు ఆర్టీసీ సేవలు ఉపయోగించుకోవాలని వారికి కూడా సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయిలో పోటీలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నాం

జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస రెడ్డి

ఖమ్మం ఆర్సి, ఫిబ్రవరి 18(జనంసాక్షి)
ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు పురస్కరించుకుని రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో పోటీలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా జిల్లా స్థాయిలో వ్యాసరచన, నినాదం, పోస్టర్ అనే మూడు విభాగాల్లో పోటీలను నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. వ్యాసరచన విభాగంలో "నేను రాత్రికి రాత్రే మిల్లియనియర్ గా మారితే, ఆ డబ్బును ఎలా ఉపయోగిస్తాను" అనే అంశం పై 300 పదాలతో ఇంగ్లీష్, తెలుగు, హిందీ భాషల్లో రాయవచ్చని అన్నారు. నినాదం విభాగంలో "పొదుపు మరియు చక్రవడ్డీ యొక్క శక్తి" అనే అంశంపై, పోస్టర్ విభాగంలో "డిజిటల్, సైబర్ పరిశుభ్రత" అనే అంశంపై చేతితో గానీ, డిజిటల్ గా గానీ వేయవచ్చని ఆయన తెలిపారు. అన్ని ప్రభత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు అందరూ ఈ పోటీలో పాల్గొనవచ్చని ఎల్డిఎం తెలిపారు. విద్యార్థి పేరు, ప్రభుత్వ లేదా ప్రైవేటు పాఠశాల/కళాశాల పేరు, వయస్సు, ఫోన్ నంబర్ తప్పనిసరిగా దరఖాస్తులో పేర్కొనాలని ఆయన సూచించారు. జిల్లా స్థాయిలో ఈ మూడు పోటీలలో విజేతలు బహుమతి, సర్టిఫికేట్ ప్రధానంతో పాటు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత పొందుతారని ఆయన తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే విద్యార్థినీ విద్యార్థులు ఈ నెల 22 సాయంత్రం 5 గంటల లోగా జిల్లా లీడ్ బ్యాంక్ ఆఫీస్ కి చేరే విధంగా పోస్ట్ లేదా ఈమెయిల్ ద్వారా వ్యాసం, నినాదం, పోస్టర్ లను పంపించాలని ఎల్డిఎం ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

ఖమ్మం ఆర్సి, ఫిబ్రవరి 18(జనంసాక్షి)
ఖమ్మం కార్పొరేషన్ పరిధి అయిదవ డివిజన్ యుపిఎస్ కాలనీ ఖానాపురం హవేలి లో గల సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆలయం నందు రాష్ట్ర అధ్యక్షులు బానోతు కిషన్ నాయక్ ఆధ్వర్యంలో సేవలాల్ మహారాజు 285వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ గొప్ప సంఘ సంస్కర్త అని , గిరిజనుల వలస జీవితం నుండి స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవడంలో, తండాలు నిర్మించడంలో , వ్యవసాయం చేయటంలో ప్రముఖ పాత్ర పోషించాడని అన్నారు . ప్రజలందరూ ఎప్పుడు ఐక్య మత్యంతో సోదర భావంతో మెలగాలని ఆశించిన వ్యక్తి అని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో నాలుగో డివిజన్ కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి , రాధాకృష్ణ , ఉమారాణి , మణికంఠ నాయక్ , సూర్య నాయక్ , ఎం.వీరన్న , బి కొండల్ , మల్సూర్ , వినోద భాయి , లక్ష్మీబాయి , బిక్కు భాయి , లలితా భాయి తదితరులు పాల్గొన్నారు.

మేడారం మహాజాతరకు 6 వేల ఆర్టీసీ బస్సులు : సజ్జనార్

వరంగల్ ఫిబ్రవరి, 18 (జనంసాక్షి):
మేడారం మహాజాతరకు వచ్చే భక్తులు కోళ్లు, మేకలను తీసుకొస్తే ఆర్టీసీ బస్సుల్లో ఎక్కేందుకు అనుమతించబోమన్నారు టీఎస్ఆర్టీసీ ఎండీ సీవీ సజ్జనార్. ఫిబ్రవరి 18వ తేదీ ఆదివారం వరంగల్ లోని జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కాలేజీలో మేడారం మహాజాతరపై ఆర్టీసీ రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎండీ వీసీ సజ్జనార్ .. మేడారం జాతరలో విధులు నిర్వర్తించే టీఎస్ఆర్టీసీ సిబ్బంది కోసం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారంతో రూపొందించిన టీ షర్ట్ లను ఆవిష్కరించారు. అనంతరం సజ్జనార్ మాట్లాడుతూ.. మేడారం మహాజాతరకు 6 వేల బస్సులను సిద్ధం చేశామని తెలిపారు. మొత్తం15వేల మంది ఆర్టీసీ సిబ్బంది జాతర విధుల్లో ఉంటారని చెప్పారు. తెలంగాణలోని 51 పాయింట్ల నుంచి బస్సులు నడిపిస్తున్నామని తెలిపారు. జాతర బస్సుల్లో కోళ్లు, మేకలకు అనుమతి లేదని ఆయన చెప్పారు. ఈసారి జాతరకు రెండువేల బస్సులను అదనంగా నడుపుతున్నామని.. జాతర బస్సులకు సాదారణ చార్జీలే తీసుకుంటామని సజ్జనార్ వెల్లడించారు.

మేడారం జాతర ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

ములుగు ఫిబ్రవరి, 18 (జనంసాక్షి): మేడారం మహాజాతరకు అధిక సంఖ్యలో భక్తులు పోటెత్తారు. ఈ క్రమంలో ఫిబ్రవరి 18వ తేదీ ఆదివారం మేడారం జాతర ఏర్పాట్లను సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ ఇలా త్రిపాఠి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మీడియాతో మాట్లాడుతూ.. ఫిబ్రవరి 19వ తేదీ సోమవారం మేడారంలో నలుగురు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్క, కొండా సురేఖ పర్యటించి.. సమ్మక్క సారలమ్మ లను దర్శించుకుంటారని చెప్పారు.

మేడారం మహజాతరకి వెహికల్స్ రూట్ ఇవే

అనంతరం మేడారంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు, ఫోటో ఎగ్జిబిషన్ ను మంత్రులు ప్రారంభిస్తారని తెలిపారు. మహా జాతర ఏర్పాట్లు భక్తులకు కల్పించిన సౌకర్యాలపై అన్ని శాఖలతో మంత్రులు రివ్యూ నిర్వహిస్తారని చెప్పారు. జాతరకు ముందే గత నెల రోజుల్లో 50 లక్షల మంది భక్తులు మేడారంకు వచ్చారని కలెక్టర్ చెప్పారు. మహా జాతరకు కోటి 50 లక్షల మంది హాజరవుతారని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున క్యూ లైన్, గద్దల దగ్గర స్ప్రింగ్లర్లతో వాటర్ స్ప్రే చేయిస్తామని చెప్పారు. జాతరకు వచ్చే భక్తులు ప్లాసిక్ వస్తువులు తీసుకురాకుండా సహకరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి భక్తులను కోరారు.

మున్సిపాలిటీలో ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలి: తోట రామాంజనేయులు

మధిర ఆర్సి, ఫిబ్రవరి18 (జనంసాక్షి):
నెలల జీతం చెల్లించకుండా కార్మికులను ఇబ్బంది పెట్టే ఔట్సోర్సింగ్ విధానాన్ని మున్సిపాలిటీలో రద్దుచేసి కార్మికులకు నేరుగా మున్సిపాలిటీనే జీతం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఏఐటియుసి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు డిమాండ్ చేశారు. మధిర మున్సిపాలిటీ పరిధిలోని పారిశుద్ధ కార్మికులు ఆదివారం ఏఐటియుసి లో చేరిన సందర్భంగా జిల్లా నాయకులు బెజవాడ రవిబాబుతో కలిసి ఏఐటియుసి కండువా కప్పి వారిని సాదరంగా ఆహ్వానించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాలుగైదు నెలల నుండి జీతం రాకపోతే కార్మికులు తమ కుటుంబాన్ని ఎలా పోషించుకోవాలన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో అప్పు పుట్టడం లేదని తద్వారా కార్మికుల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కనీస వేతనం 21000 ఉండగా మధిర మున్సిపాలిటీలోని కార్మికులకు 12000,14000 చెల్లించడమేమిటున్నారు. పిఎఫ్, ఈఎస్ఐ లాంటి సదుపాయాలు కూడా వీరికి లేవని ఔట్సోర్సింగ్ విధానాన్ని వెంటనే రద్దుచేసి మున్సిపాలిటీనే నేరుగా వారికి జీతాలు చెల్లించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల పరిష్కరించకపోతే త్వరలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించినట్లు ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు చెరుకూరి వెంకటేశ్వరరావు,మధిర మండల నాయకులు అన్నారపు సత్యనారాయణ, నూతనంగా ఏఐటీయూసీ లో చేరినా చటారి నాగేంద్రం, నరేష్, గోపాలకృష్ణ, సునీల్, కిరణ్,శ్రీకాంత్, మార్తమ్మ,

కుమారి, ప్రసాద్, కృష్ణ, శాంతమ్మ, శ్రీను,పుల్లయ్య ,ప్రేంకుమార్, అను, శాంతమ్మ, మాణిక్యరావు తదితరులు పాల్గొన్నారు.

పగిడిద్దరాజు ఆలయాన్ని సందర్శించిన మంత్రి సీతక్క

పగిడిద్దరాజు దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి డాక్టర్ సీతక్క

ములుగు ప్రతినిధి, ఫిబ్రవరి18 (జనంసాక్షి):
తెలంగాణ కుంభమేళా మేడారం మహా జాతరకు అన్ని ఏర్పాట్లు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయి. ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు సమ్మక్క, సారలమ్మ జాతర జరగనుంది. అయితే ఇప్పటికే భక్తులు పెద్దఎత్తున అమ్మవార్లను దర్శించుకుంటున్నారు. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో రెండేళ్లకోసారి సమ్మక్క, సారక్కల జాతర నిర్వహిస్తారు. ఇది ఆసియా ఖండంలోనే అతి పెద్ద గిరిజన జాతర ఈ జాతర ప్రారంభం అయ్యేది పగిడిద్దరాజు రాకతోనే కాబట్టి మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పూనుగొండ్లలో కొలవుదీరిన పగిడిద్దరాజు ఆలయాన్ని మంత్రి సీతక్క సందర్శించారు అక్కడి ఆలయ అభివృద్ధి పనులపై స్థానిక అధికారులతో సమీక్ష నిర్వహించి స్థానిక ప్రజలను ఆలయంలో తలెత్తే సమస్యలపై అడిగి తెలుసుకోగా ముఖ్యంగా మంచినీటి ఎద్దడి ఉందని తెలిపారు వెంటనే ఆర్డబ్ల్యూఎస్ ఏతః పై ఆగ్రహం వ్యక్తం చేసి వెంటనే తగు చర్యలు తీసుకోనీ మంచినీటి కొరత లేకుండా చేయాలని ఆదేశించారు తిరుగువారం జాతర వరకు ఆలయంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ లాంచనాలతో పగిడిద్దరాజు ని ఈసారి జాతరకు తీసుకెళ్లడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఆలయంలో పూజలు నిర్వహించి ఆలయంలోని పూజారుల కు పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పిఓ అంకిత్, ఎంపీడీవో అప్పారావు, ఎమ్మార్వో రామ్, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు, గంగారం మండల ఎంపీపీ స్వర్ణపాక సరోజన జగ్గారావు, జెడ్పిటిసి ఈసం రమసురేష్, వైస్ ఎంపీపీ ముడిగే వీరభద్ర పోతయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కొమురయ్య, పార్టీ సీనియర్ నాయకులు శంబయ్యా, యూత్ నాయకులు విజయ్, ప్రవీణ్ ,శ్రీధర్, అశోక్, పాల్గొన్నారు. మహబూబాబాద్ జిల్లా ములుగు నియోజక వర్గం లోని గంగారాం మండలం పునుగొండ్ల గ్రామములో పగిడిద్దరాజు దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క,అనంతరం జాతరకు పకడ్బందీగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశామని మంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పిఓ అంకిత్, మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అర్రెమ్ లచ్చు పటేల్,పూజారులుతో పాటు స్థానిక ఎంపీపీ, జెడ్పీటీసీ లు మండల అధ్యక్షులు,ఎంపీటీసీలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నష్టాల్లో ఉన్న ఆర్టీసీ లాభాల బాట పట్టింది

మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు

నస్పూర్, ఫిబ్రవరి 18, (జనంసాక్షి):
కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం ద్వారా నష్టాల్లో ఉన్న ఆర్టీసీ లాభాల బాట పట్టిందని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు. ఆదివారం నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరాంపూర్ కాలనీ మార్కెట్ లో మేడారం జాతరకు వెళ్లే స్పెషల్ ఆర్టీసీ బస్సులను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను తప్పకుండా అమలు చేస్తుందని తెలిపారు.ఆరు నెలల్లో ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేసి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుంద న్నారు. అనంతరం సిసిసి ముక్కిడి పోచమ్మ గుడి వద్ద సమ్మక్క సారక్క జాతర ఏర్పాట్ల పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ మున్సిపల్ చైర్మన్ సురిమిళ్ళ వేణు, వైస్ చైర్మన్ గెల్లు రజిత మల్లేష్, కౌన్సిలర్లు పూదరి కుమార్,చిదం మహేష్,పట్టణ యువజన కాంగ్రెస్ నాయకుడు వనపర్తి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం జిల్లా టాలెంట్ టెస్ట్ లో మర్లపాడు హైస్కూల్ విద్యార్థుల హవా

మధిర ఆర్సి, ఫిబ్రవరి18 (జనంసాక్షి):
పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ ఖమ్మం జిల్లా విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రం ఖమ్మంలోని ప్రభుత్వ రిక్కా బజారు ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్య, డిసిసిబి కార్యదర్శి శ్రీ నారాయణ, ఖమ్మం మండల విద్యాధికారి శ్రీనివాస్ మరియు ఇతర ప్రముఖుల సమక్షంలో ప్రశ్నాపత్రాల ఆవిష్కరించి పరీక్ష నిర్వహించి ఈ పోటీలలో వివిధ మండలాల నుంచి ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాల్లో నిలిచిన అభ్యర్థులు పాల్గొనగా మధిర మండలం లకు ప్రథమ తృతీయ స్థానాలు దక్కాయి.ప్రథమ స్థానం చిరంజీవి లక్కిరెడ్డి రామ్మోహన్ రెడ్డి (10000 రూపాయలు మరియు మెమెంటు జడ్పీహెచ్ఎస్ మర్లపాడు)తృతీయ స్థానం కుమారి పోరల్ల నందిని (4వేల రూపాయలు నగదు మేమెంటు జడ్పీహెచ్ఎస్ మహాదేవపురం) విజేత నిర్దేశించి మర్లపాడు ప్రధానోపాధ్యాయులు భీమరాజు మాట్లాడుతూ మధిర మండలం ఖమ్మం

జిల్లాలోని ప్రథమ స్థానం సాధించడం గర్వకారణం అని తెలియజేశారు. రామ్మోహన్ రెడ్డి ఇటీవల జరిగిన అన్ని పోటీలలో జిల్లా రాష్ట్ర స్థాయిలలో పథకాలు సాధించటం గర్వకారణం అని విలువలతో కూడిన నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలలోనే సాధ్యమని పేర్కొన్నారు. రామ్మోహన్ రెడ్డిని అభినందించిన వారిలో జడ్పీహెచ్ఎస్ మర్లపాడు ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ఉత్తమను కలిసిన నేరేడుచర్ల మున్సిపల్ పాలకవర్గం

నేరేడుచర్ల సర్వతోముఖాభివృద్ధికి మంత్రి హామీ

నేరేడుచర్ల ఫిబ్రవరి 18 జనంసాక్షి :
నేరేడుచర్ల మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని ఆదివారం రాష్ట్ర నీటిపారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తంకుమార్ రెడ్డిని హైదరాబాదులో పాలకవర్గం కలిసి వినతి పత్రాన్ని అందజేశారు, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందించి నేరేడుచర్లమున్సిపాలిటీ సర్వతో ముఖాభివృద్ధికి, పట్టణ పరిధిలో అన్ని రంగాలలో మౌలిక సదుపాయాలకు కావలసిన ప్రత్యేక నిధులు మంజూరు చేయిస్తానని, నూతనంగా ఏర్పడిన నేరేడుచర్ల మున్సిపాలిటీలో

కావలసిన అన్ని హంగులు ఏర్పాటు చేయడానికి సహాయ సహకారాలు అందించడానికి హామీ ఇచ్చినట్లు మున్సిపల్ పాలకవర్గ సభ్యులు తెలిపారు, మంత్రిని కలిసిన వారిలో మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, వైస్ చైర్మన్ అలక సరిత సైదిరెడ్డి, కౌన్సిలర్లు కొణతం చిన్న వెంకటరెడ్డి , రణపంగ నాగయ్య, అమరవరపు లలితా భరత్, షేక్ బాషా, నాయకులు కుంకు శ్రీనివాసరావు, వేమూరి నారాయణ,నక్క రమాదేవి,రాంబాబు, సైబాల్ తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు సస్పెండ్

నేరేడుచర్ల ఫిబ్రవరి 18 (జనంసాక్షి):
బిఆర్ఎస్ పార్టీ విప్ ధిక్కరించిన ఐదుగురు కౌన్సిలర్లను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నామని నేరేడుచర్ల పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరు సైదులు అన్నారు.ఆదివారం నేరేడుచర్ల పట్టణ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ కన్న తల్లి లాంటిదని, పార్టి నియమ నిబంధనలకు కట్టుబడకుండా పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు పాల్పడే వారు ఎవరైనా ఎంత పెద్ద నాయకులైనా సహించేది లేదని ఆయన అన్నారు.నేరేడుచర్ల మున్సిపల్ కౌన్సిలర్స్ 04 వార్డు షేక్ భాష,05 వార్డు అలక సరిత,09 వార్డు బానోత్ లలిత,14 వార్డు వేమూరి నాగ వేణి,15 వార్డు కుంకు సులోచన, బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన విప్ ధిక్కరించినందున వారిని మాజీ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ పార్టీ నియోజక వర్గ ఇంఛార్జి శానంపూడి సైదిరెడ్డి ఆదేశానుసారం బిఆర్ఎస్ పార్టీ సస్పెండ్ చేయడం జరిగిందని బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలురి సైదులు ఈ సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అరిబండి సురేష్

బాబు,డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి ,మాజీ మార్కెట్ చైర్మెన్ నాగండ్ల శ్రీధర్ బాబు, మాజీ మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబు,మాజీ జిల్లా ఉపాధ్యక్షులు కొనతం లచ్చిరెడ్డి,మాజీ గ్రంధాలయం చైర్మన్ మార్కండేయ,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి యల్లబోయిన లింగయ్య యాదవ్, బిఆర్ఎస్ నాయకులు ఇనుపాల పిచ్చి రెడ్డి, లావుడియా శ్రీను నాయక్, బానోతు బాలు నాయక్ , నాయకులు ,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

25 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత

ప్రజా పంపిణీ వ్యవస్థ పిడిఎస్ బియ్యం పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు డీఎస్ఓ వెంకటేశ్వర్లు

చందంపేట ఫిబ్రవరి 18 జనంసాక్షి :
ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని దళారులు వినియోగదారుల వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసి బ్లాక్ మార్కెట్ లో ఎక్కువ ధరకు అమ్ముకొని సొమ్ము చేసుకునే వారిపై కఠిన చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు పెడతాము వారి యొక్క వాహనాలు కూడా తిరిగి ఇవ్వకుండా చర్యలు ఉంటాయి.ఎవరైతే వినియోగదారులు పీడీఎస్ బియ్యం తింటారో వాళ్ళే బియ్యం తీసుకోవాలి బ్లాక్ లో అమ్ముకునే వారి ఆహార భద్రతా కార్డు రద్దు చేయడం జరుగుతుంది.గత వారం రోజులుగా నల్గొండ జిల్లా సరిహద్దు ప్రాంతాలైన నకిరేకల్, దామరచర్ల,దేవరకొండ ప్రాంతాల్లో సివిల్ సప్లై ఎన్ఫోర్స్మెంట్ టీం తో దాడులు నిర్వహించి అక్రమంగా నిల్వ ఉంచిన పిడీఎస్ బియ్యం నిల్వలను స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేయడం జరిగింది, అందులో భాగంగా దేవరకొండ ప్రాంతంలో పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా జరుగుతుంది అనే సమాచారం తో తేదీ 18/02/2024 రోజు

తెల్లవారుజామున 3.00 గంటల ప్రాంతంలో చందంపేట మండలం గుంటిపల్లి గ్రామ శివార్లలో జిల్లా ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది అనుమనస్పదం గా వెళ్తున్న మహీంద్రా బొలెరో నెంబర్ టీఎస్07 యు జి5845 వాహనాన్ని వెంబడించి అపి తనిఖీ చేయగా అందులో సుమారు 25 క్వింటాలు పీడీఎస్ బియ్యం ఉన్నట్లు గుర్తించి వెంటనే వాహనాన్ని పోలీస్ స్టేషన్ తరలించి కేసు నమోదు చేయడం జరిగింది.దేవరకొండ మల్లెపల్లి చందంపేట నెరడుగొమ్ము డిండి మండలాల పరిధిలో ఎవరైనా పీడీఎస్ బియ్యం కొనుగోలు చేసి బ్లాక్ మార్కెట్కు తరలించే వారి వివరాలు పౌరసరఫరాల డిప్యూటీ తహసీల్దార్ దేవరకొండ గారి సెల్ నెంబర్ 9848849126 కి ఏ సమయంలో నైనా సరే సమాచారం అందించగలరు ఈ రైడింగ్ నందు దేవరకొండ, మిర్యాలగూడ,నల్గొండ, పెద్దవూర, నాంపల్లి డీటీసీఎస్ లు (ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది)హన్మంతు శ్రీనివాస్ గౌడ్,ఎండీ జావేద్ లింగస్వామి,ఎండి ముక్తార్, హాబీబ్ పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
19 ఫిబ్రవరి 2024

మధిర అభివృద్ధికి బట్టి విక్రమార్క మార్క్ ప్రారంభం

రహదారుల నిర్మాణానికి 334 కోట్లు మంజూరు

మధిర ఆర్సి, ఫిబ్రవరి 18 (జనంసాక్షి): రాష్ట్రంలో మధిర నియోజక వర్గం అంటే బట్టి విక్రమార్క. నాలుగు సార్లు శాసనసభ్యునిగా మల్లు భట్టి విక్రమార్కను మధిర నియోజకవర్గం అక్కున చేర్చుకుంది. ఎంతో కాలం నుంచి వెనకబడి ఉన్న మధిర నియోజకవర్గానికి అభివృద్ధి ఫలాలు రుచి చూపించిన ఘనత డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దే. గతంలో మౌలిక సదుపాయాల విషయంలో ఎంతో వెనకబడి ఉన్న మధిర నియోజకవర్గానికి ఒక రూపు తీసుకొచ్చిన ఘనత బట్టి విక్రమార్కది. మారుమూల పల్లెలకు రోడ్డు సౌకర్యాల కోసం బీటీ రోడ్లను ఏర్పాటు చేసిన ఘనత బట్టి విక్రమార్కదే. మధిర నియోజకవర్గం లో పట్టణ, పల్లెల అభివృద్ధిలో భట్టికి చెరగని ముద్ర ఉంది. జాలిమూడి ప్రాజెక్టు విషయంలో మధిర పట్టణ, బోనకల్లు, దెందుకూరు ఫ్లైఓవర్ ల నిర్మాణానికి బట్టి కృషి ఎనలేనిది. గత పది సంవత్సరాల్లో వెనకబడిన అభివృద్ధిని ముందుకు నెట్టటానికి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ప్రభుత్వం ఏర్పడిన రెండు నెలల లోపే గ్రామాల్లో డొంక రోడ్ల నిర్మాణాలకు 334 కోట్ల రూపాయలను జీవో రూపంలో తీసుకువచ్చిన ఘనత బట్టి విక్రమార్కదే. బట్టి విక్రమార్క డిప్యూటీ సీఎం గానే కాక ఆర్థిక శాఖ కూడా చేపట్టడంతో మధిరకు మహర్దశ పట్టనున్నది. గ్రామాల్లో ఉన్న భూములకు రహదారి సౌకర్యాలు సరిగా లేకపోవడంతో రైతులు చాలా ఇబ్బందులు పడు తున్నారు. ఈ నిధులతో రైతులు ఇబ్బందులు తొలగిపోవడమే కాక వారి భూములకు ధరలు కూడా భారీగా పెరుగుతాయని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాక నియోజకవర్గంలో ఇంకా ఎన్నో అపరిస్కృతంగా ఉన్న అభివృద్ధి కార్యక్రమాలకు త్వరలోనే బీజాలు పడనున్నట్లు తెలుస్తుంది. చిన్న తరహా పరిశ్రమలు, ఉపాధి కల్పన రంగాలకు నియోజకవర్గంలో డిప్యూటీ సీఎం త్వరలోనే రూపకల్పన చేయనున్నట్లు తెలుస్తోంది. ప్రాథమిక విద్య, ఉన్నత విద్య ల కోసం నియోజకవర్గానికి అత్యధిక నిధులు తీసుకొచ్చి రాష్ట్రంలోనే మధిర నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దబోతున్నారు. నియోజకవర్గంలో మండల కేంద్రాలను అనేక రకాలుగా అభివృద్ధి చేయటానికి ప్రణాళికలు తయారు చేస్తున్నారు. మధిర పట్టణంలో అండర్ డ్రైనేజీ వ్యవస్థ, సిమెంట్ రోడ్లు, మెయిన్ రోడ్లు విస్తరణ, స్ట్రీట్ లైట్స్ విస్తరణ కోసం ప్రత్యేక ప్రణాళికలు తయారు చేస్తున్నారు. హైదరాబాదు తరహాలో మధిరలో ఔటర్ రింగ్ రోడ్డును తీసుకురావాలనే బట్టి కల త్వరలోనే తీరనున్నది. మధిర – మదుపల్లిని అనుసంధానం చేయడానికి శివాలయం వద్ద బ్రిడ్జి ఏర్పాటు చేసే ప్రతిపాదనలు తయారు చేస్తున్నారు. బట్టి మానస పుత్రిక ఇందిరా డైరీ ని ఏర్పాటుచేసి మహిళా సాధికారత చేయటానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. డిప్యూటీ సీఎం బట్టి తన సొంత నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చేదిద్దటం ఖాయమని మధిర ప్రజలు ప్రగాఢ విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

మార్చి 3న మహాసభను విజయవంతం చేయండి

మార్చి 3న మహాసభ, బహిరంగ సభలకు బైక్ ర్యాలీల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించండి: గోకినేపల్లి వెంకటేశ్వరరావు పిలుపు

రఘునాధపాలెం, ఫిబ్రవరి 18 (జనంసాక్షి): భారతదేశంలో చారిత్రాత్మకంగా మూడు విప్లవ పార్టీలు ఐక్యమై సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా)గా ఏర్పడి ఖమ్మంలో గొప్ప ప్రజా ప్రదర్శన బహిరంగ సభను వేలాదిమంది తోటి నిర్వహించడం జరుగుతుందని ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రజలు కదిలించి విజయవంతం చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. 2024 మార్చి 3,4,5 తేదీలలో ఖమ్మం లో %జూ× మీ% మాస్ లైన్ (ప్రజాపంథా)అలిండియా యూనిటీ మహాసభల విజయవంతం చేయుటకు ఫిబ్రవరి18నఆదివారం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బందెల వెంకయ్య అధ్యక్షత జిల్లా స్థాయి జనరల్ బాడీ రామనరసయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. పార్టీ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు ప్రసంగించారు. గ్రామ గ్రామాన మహిళలు ఎర్ర చీరలు, యువకులు రెడ్ టీషర్టు ధరించి, కోలాట బృందాలు దప్పుబృందాలు వేలాది మందితో ప్రదర్శనలో కళారూపాలు ప్రదర్శించాలని ఆయన పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాల నుండి కమ్యూనిస్టు విప్లవకార్లు బహిరంగ సభకు హాజరవుతున్నారని, ఎర్రజెండాలు పట్టుకుని ప్రదర్శనలు కవాతు చేయాలనిఆయన పీకలించారు. మన దేశం ప్రమాద అంచున ఉన్నదనీ,జనవరి 22వ తేదీన అయోధ్యలో రాముని ప్రాణప్రతిష్ట పేరున జరిగిన విధానం, క్రమం,తతంగం పూర్తిగా లౌకిక రాజ్య స్ఫూర్తిగా భిన్నంగా జరిగిందని, భారత ప్రధానమంత్రి స్వయంగా పాల్గొనడంతో పాటు, కార్యక్రమ నిర్వహణకు దేశ యంత్రాంగాన్ని ఉపయోగించడం జరిగిందని, ఒకవైపు ప్రజాస్వామ్య లౌకిక రాజ్యంపై దాడి,ఇంకోవైపు హిందుత్వ రాజ్య స్థాపన అవకాశాలు మరింత ముందుకు తె స్తున్నారని, మొత్తంగా హిందుత్వం మతశక్తుల కార్పొరేట్ల మధ్య ఉన్న బంధం కూడా స్పష్టంగా ప్రజలకు అర్థమవుతుందని ఆయన తెలిపారు. గత పది సంవత్సరాల మోడీ పరిపాలన అంతా నమ్మకద్రోహమేనని, ఎన్నికల వాగ్దానాలన్ని తుంగలో తొక్కిందని అంతేకాకుండా, ప్రతి రంగానికి సంబంధించిన ప్రజలపై ఎన్నో రకాల దాడులు చేస్తున్నాడని ముఖ్యంగా అణ గారిన వర్గాల జీవనంపై, వారి జీవనోపాధిపై దాడులు తీవ్రంగా చేస్తున్నారని, ముస్లిం మైనార్టీల పై దాడులు మరింత తీవ్రంగా ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ ఆర్ అండ్ బి జీ ఎన్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి ప్రదర్శన ప్రారంభమై స్థానిక పెవిలియన్ గ్రౌండ్ లో బహిరంగసభ జరుగుతుందని ఈ సభకు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కెచ్చేలా రంగయ్య అధ్యక్షత వహిస్తారని, వక్తలుగా కేంద్ర నాయకులు ప్రదీప్ సింగ్ ఠాగూర్, పోటు రంగారావు, సుభాష్ దేవ్, సంజయ్ సింఘ్వి ,దినేష్ గోహైన్, కేజీ రామచందర్,కె రమ, రాయల చంద్రశేఖర్ తదితరులు ప్రసంగిస్తారని ఆయన అన్నారు. నాలుగైదు తేదీలలో భక్త రామదాసు కళా క్షేత్రంలో కామ్రేడ్ డీవీకే, మహాసభ జరుగుతుందని, మహాసభలకు ఆహ్వాన సంఘం అధ్యక్షులుగా వడెల్లి కృష్ణమూర్తి ప్రముఖ న్యాయవాది పాల్గొంటారని ఆయన తెలిపారు .ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి వి మనోహర్ రాజు (మిట్టి 9సి ఇ ఓ)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సి వై పుల్లయ్య, ఆవుల అశోక్ , జి రామయ్య కే అర్జునరావు, ఏ వెంకటరెడ్డి,ఆర్ శివలింగం వేదిక పైన ఆశీనులైనారు. పార్టీ జిల్లా నాయకులు కమ్మకోమటి నాగేశ్వరరావు, మలీదు నాగేశ్వరావు, సి హెచ్ శిరోమణి,జి లలిత,టీ ఝాన్సీ,ఎస్ కే లాల్ మియా,బి లాజర్, గంటా శ్రీనివాసరావు,కోలేటి నాగేశ్వరావు, తిమ్మిడి హన్మంతరావు, శీలం పూలమ్మ, డి శిరీషా, పులుగుజ్జు వెంకటస్వామి, పాశం అప్పారావు, పి రామదాసు,అరునోదయ కళాకారులు గడ్డం లక్ష్మణ్, యోగానందం, ఆరెంపల వెంకన్న, టీ సీతారాములు, కొండే వెంకటేశ్వర్లు, కేలోత్ లక్ష్మణ్, పుల్లారావు, గోగుల సోములు, బందెల లలిత తదితరులు పాల్గొన్నారు.

మేడారం బస్ సర్వీసులను ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

టేకులపల్లి, ఫిబ్రవరి 18 (జనంసాక్షి): సమ్మక్క సారలమ్మ మేడారం జాతర కోసం తెలంగాణా రాష్ట్ర రవాణా సంస్థ ఆధ్వర్యంలో టేకులపల్లి నుండి భక్తుల కోసం మేడారం వెళ్ళుటకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడంతో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా జెండా ఊపి ప్రారంభించారు. ఆదివారం నుండి ఈనెల 25వ తేదీ వరకు టేకులపల్లి నుంచి మేడారం జాతరకు వెళ్ళు భక్తుల ప్రయాణ సౌకర్యార్థం కోసం తెలంగాణ రాష్ట్ర రావణా సంస్థ ప్రత్యేకంగా ఏర్పాటు చేయడంతో మేడారం కు వెళ్లే భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్నాక నెరవేర్చిన హామీల్లో భాగమైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం మేడారం జాతరకు కూడా అమలు చేయడం జరిగిందని అన్నారు. మేడారం జాతరకు వెళ్ళు మహిళలు ఆధార్ కార్డు తమవెంట తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలని,అదేవిధంగా టేకులపల్లి నుంచి మేడారం జాతరకు పెద్దలకు 380,పిల్లలకు 200 రుపాయలుగా టికెట్ రేటు నిర్ణయించటం జరిగిందని, మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి ఎస్సై సైధా రావూఫ్, ఆర్టీసీ డీఎం. బీ.వెంకటేశ్వరరావు,అధికారులు నరసయ్య,భూమిక,కుమార్, హెల్త్ కమ్యూనిటీ సిబ్బంది వజ్జా పార్వతి,కల్తీ వెంకట రమణ,పూనెం చంద్రకళ,వాంకుడోత్ లక్ష్మి,నాగమణి,రాంబాబు సొసైటీ డైరెక్టర్లు గుడిపూడి

కృష్ణయ్య,ఉల్లోజి ఉదయ్, మాజీ సర్పంచ్ ఇస్లావత్ రెడ్యానాయక్, నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు ఆఫ్రోజ్, టేకులపల్లి మాజీ ఉప సర్పంచ్ కటక్వోజుల సురేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోరం సురేందర్, నర్సింగ్ లక్ష్మయ్య, మడుగు సాంబమూర్తి,మండల నాయకులు మూడ్ సంజయ్, బోడా మంగీలాల్ నాయక్,రావూరి సతీష్,నల్లమోతు వెంకటేశ్వర్లు,భూక్యా సర్దార్,బానోత్ రవి,గడ్డం మధు రెడ్డి,బానోత్ రామారావు, కంగల అనీల్, ఖానా, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా పాంగులేటి వారి వివాహ రిసెప్షన్ వేడుకలు

నూతన వధూవరులను ఆశీర్వదించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క,మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు ,కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాంగులేటి శ్రీనివాస్ రెడ్డి

ప్రయాణికులు సహకరించాలి

సమ్మక్క సారలమ్మ జాతరకు స్పెషల్ డ్యూటీ పై వెళ్లిన 61 బస్సులు, 223 ఆర్టిసి ఉద్యోగులు

మొత్తంగా దేవరకొండ డిపో పరిధిలో 63 ఆర్టీసీ బస్సులు 40 అద్దె బస్సులు,135 డ్రైవర్లు 173 కండక్టర్లు ఉన్నారు

అసిస్టెంట్ మేనేజర్ భారతి భాయ్

దేవరకొండ జనంసాక్షి ఫిబ్రవరి 18

తెలంగాణ రాష్ట్ర మహా కుంభమేళ సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా ఈ నెల 18 తేదీ నుండి 25వ తేదీ వరకు దేవరకొండ నుండి 61 బస్సులు,223 ఆర్టీసీ ఉద్యోగులు జాతరకు స్పెషల్ డ్యూటీ కారణంగా వెళ్లినట్లు దేవరకొండ అసిస్టెంట్ భారతి భాయ్ తెలిపారు. ఈనెల 25వ తారీకు వరకు దేవరకొండ నుండి కేవలం హైదరాబాదు, నల్లగొండ, మిర్యాలగూడ, కల్వకుర్తి, అచ్చంపేట రూట్లు మాత్రమే బస్సులు నడుస్తాయని అన్నారు. బస్సులు మరియు ఆర్టీసీ ఉద్యోగులు తక్కువగా ఉన్న నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే రూట్లు రద్దు చేసినట్లు తెలిపారు. కనుక ప్రయాణికులు అందరూ గమనించి సహకరించగలరని కోరారు.

ఐటీడీఏలకు నిధులు ఇవ్వకుండా

నిర్వీర్యం చేసిన గత ప్రభుత్వం

- ఐటీడీఏలకు పూర్వ వైభవం తీసుకువస్తాం
- ఇందిర జలప్రభ పున ప్రారంభిస్తాం
- వడ్డీ లేని రుణాలు తిరిగి ఇస్తాం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

ఖమ్మంజిల్లా బ్యూరో,ఫిబ్రవరి 18 (జనంసాక్షి): తొమ్మిది సంవత్సరాల పాలనలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం అస్తిత్వం లేకుండా, నిధులు ఇవ్వకుండా నిర్వీర్యం చేసిన ఐటీడీఏల ను ఇందిరమ్మ రాజ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి పూర్వ వైభవం తీసుకువస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ద్వాక్రా సంఘాల్లోని మహిళలకు వడ్డీ లేని రుణాలు, గిరిజన రైతులు చేసుకునే సాగును ప్రోత్సహించేందుకు ఇందిరా జలప్రభ పథకాన్ని పున ప్రారంభిస్తామని వెల్లడించారు. భద్రాచలం ఐటీడీఏ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన ఐటీడీఏ పాలకవర్గ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగిరిజన కుటుంబాలకు మేలు జరిగే విధంగా ముఖ్యంగా విద్యా వైద్యం ఆశ్రమ పాఠశాలలో మరియు గురుకులాలలో విద్యా వ్యవస్థ అనేది ప్రతిష్టంగా ఉండాలని ఆ దిశగా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. ముఖ్యంగా గిరిజన గ్రామాలలో నివసించే ఆదివాసి గిరిజనులకు గిరిజన పిల్లలకు విద్యా వైద్యం ఉపాధికి బాటలు వేసే విధంగా ఐటిడిఏ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, ఐటీడీఏ పరిధిలో గిరిజన జీవనస్థితిగతులు మెరుగుపడాలంటే విద్య అనేది అభివృద్ధి చెందాల్సిన అవసరం ఎంతైనా ఉందని అలాగే రెసిడెన్షియల్ ఆశ్రమ ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థుల ఉత్తీర్ణ శాతం పెంచడానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని, పదవ తరగతి ఉత్తీర్ణత పొందిన విద్యార్థులు ఉన్నత చదువులు వెళ్లడానికి కావలసిన సహాయ సహకారాలు మరియు విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించాలని జూనియర్ కళాశాలలో విద్యార్థుల ఉత్తీర్ణ శాతం పెంచాలని ఇంటర్నుండే ఉన్నది చదువులకు వెళ్ళని విద్యార్థులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు. గిరిజన గ్రామాలలో పోడు భూముల సమస్యలు అధికంగా ఉన్నందున 2005 సంవత్సరం ఆగస్టు 9వ తారీఖు నాడు మూడున్నర లక్షల ఎకరాలకు సోనియా గాంధీ మరియు అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ ఉన్న సమయంలో దివంగతులైన రాజశేఖర్ రెడ్డి సీఎం గారి హయాంలో పోడు పట్టాలు పంపిణీ చేయడం జరిగిందని, అలాగే ఆ రోజులలో పాఠశాలలు హాస్టల్స్ ను స్వయంగా పర్య టించి వాటి సమస్యలన్నీ తెలుసుకొని చాలా వరకు అన్ని మౌలిక వసతులు కల్పించడం జరిగిందని ఆయన అన్నారు. మారుమూల గిరిజన గ్రామా లలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్ల సమస్య మరియు ఏఎన్ఎం అంబులెన్స సమస్య అధికంగా ఉన్నట్లు మా దృష్టికి వచ్చినందున ప్రస్తుతం రిమోట్ ఏరియా పి హెచ్ సి లలో సరిపడే సిబ్బంది లేకపోతే లోకల్ గా ఉన్న నిరుద్యోగ గిరిజన యువతి యువకులకు కాంట్రాక్టు బేస్ పై నియమించి గిరిజనులకు వైద్య సేవలు అంది విధంగా చూడాలని అలాగే 100 పడకల ఆస్పత్రి మొదలుకొని పీహెచ్సీలలో అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని 24 గంటలు పని చేసే విధంగా సంబంధిత వైద్య అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు. ఐటీడీఏలు అభివృద్ధి చెందడానికి అన్ని విధాల చర్యలు చేపడతామని ముఖ్యంగా గిరిజనులకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా పండ్ల తోటల పెంపకం కొరకు ప్రతి మండలంలో ఫ్రూట్ ప్లానిషన్స్ విరివిగా చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని గిరిజన రైతులకు అధిక శాతంలో నిధులు ఇచ్చి ఆయిల్ ఫామ్ సాగు చేసుకోవడానికి ఆర్థికపరమైన వెసులుబాటు కల్పిస్తామని ఆ దిశగా గిరిజన రైతుల కొరకు జిల్లా కలెక్టర్ ప్రాజెక్ట్ అధికారి దృష్టి పెట్టాలని అలాగే గిరిజన రైతులకు భూ సమస్యలు ఎక్కడ ఉన్న వాటిని పరిష్కరించే భూ పంపిణీ చేసి వ్యవసాయం అభివృద్ధికి పాటుపడతామని ఆయన అన్నారు. ఇందిరా జల ప్రభ కార్యక్రమంలో గిరిజన రైతులకు సబ్సిడీపై కరెంటు మోటార్లు భూముల అభివృద్ధి చేయడం జరిగిందని మరల ఆ పథకాన్ని పున ప్రారంభించడానికి వాటికి సంబంధించిన యాక్షన్ ప్లాన్ తయారు చేసే పంపిస్తే త్వరలో ఇందిరా జల ప్రభ పథకాన్ని ప్రారంభిస్తామని ఆయన అన్నారు. అలాగే గిరిజన గ్రామాలలోని రైతులకు పాసుబుక్కుల విషయంలో చాలా సమస్యలు ఉన్నాయని ఆ సమస్యలు తీర్చడానికి ధరణి కమిటీని వేశామని కమిటీ ద్వారా రిపోర్టు రాగానే భూ సమస్య అనేది పరిష్కారం చేస్తామని, భద్రాచలంలోని గోదావరి కరకట్టను పెంచడానికి కృషి చేస్తామని గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములకు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారు ఆటంకం కలిగించకూడదని గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అలాగే అంగన్వాడి కేంద్రాల్లో పని చేసే టీచర్లకు ఆయాలకు పెండింగ్ వేతనాలు త్వరలో అందే విధంగా చర్యలు తీసుకుంటామని మహిళా సంఘాల గ్రూపులకు వడ్డీ లేని రుణాలు అందించి సంఘాలు బలోపేతం అయ్యేలా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. గిరిజన గ్రామాలలో ఉన్న ప్రజా ప్రతినిధులు ఎంపీ ఎమ్మెల్యే ఎమ్మెల్సీ జిల్లా అధికారుల సమన్వయంతో గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కలిసికట్టుగా సహాయ సహకారాలు అందిం చాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్చార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పార్ల మెంటు సభ్యులు కవిత, ఎమ్మెల్యేలు రాందాస్ నాయక్, పాయ వెంకటే శ్వర్లు, కూనంనేని సాంబశివరావు, జాలే ఆదినారాయణ, కోరం కనకయ్య, వెంకట్ రావు, ఎమ్మెల్సీ తాత మధు, ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ ప్రతీక్ జైన్, కలెక్టర్లు గౌతం, ప్రియాంక, ఎస్పీ రోహిత్ రాజు తదితరులు పాల్గొన్నారు.

జాఫర్ బావి పునరుద్ధరణ, సుందరీకరణ పనులను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి18,(జనంసాక్షి): రూ. 61.80 లక్షల వ్యయంతో చేపట్టిన స్థానిక ఖిలాలోని జాఫర్ బావి పునరుద్ధరణ, సుందరీకరణ పనులను జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మెట్ల మార్గాన్ని, లైటింగ్ ని ప్రారంభించారు. చారిత్రక సంపదను పరిరక్షించుకోవాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ సందర్భంగా చేపట్టిన ప్రేరణి నృత్యం, ఖవ్వాలి లు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, శిక్షణా సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, కార్పొరేటర్లు, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ సంపత్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో ఉండి, ఉపయోగంలో లేదు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి18,(జనంసాక్షి) పాత మునిసిపల్ కార్పొరేషన్ భవనాన్ని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ ఆదర్శ్ సురభితో కలిసి శనివారం పరిశీలించారు. భవనం శిథిలావస్థలో ఉండి, ఉపయోగంలో లేదని కలెక్టర్ అన్నారు. పెవిలియన్ గ్రౌండ్ వద్ద ఉన్న జిల్లా గ్రంథాలయం ఇటీవల కూలిపోగా, అట్టి ప్రదేశంలో నిర్మించనున్న నూతన భవన నమూనాను కలెక్టర్ ఈ సందర్భంగా పరిశీలించారు. పాఠకులకు అన్ని వసతులతో భవన నిర్మాణానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా శిక్షణా సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, గ్రంథాలయ కార్యదర్శి మంజువాణి, విద్యాశాఖ ఇఇ నాగశేషు, మునిసిపల్ డిఇ మాధవి, టిపిఓ సాయి, అధికారులు తదితరులు ఉన్నారు.

వరల్డ్ బ్రాహ్మణ పరిషత్ తెలంగాణ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలుగా అవ్వ విజయలక్ష్మి

మధిర ఆర్సి, ఫిబ్రవరి 18 (జనంసాక్షి): ప్రపంచ బ్రాహ్మణ పరిషత్ మహిళా విభాగం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలుగా ఖమ్మం జిల్లా మధిరకు చెందిన సీనియర్ న్యాయవాది అవ్వా విజయలక్ష్మి ఈరోజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అవ్వ విజయలక్ష్మి గతంలో బ్రాహ్మణ పరిషత్ లో రాష్ట్రస్థాయిలో అనేక పదవులు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలక రాజకీయ నాయకురాలుగా ఉన్నారు. ఆమె ఎన్నిక పట్ల పలువురు నాయకులు అభినందనలు తెలిపారు.

అభయాంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి విరాళం అందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

నల్గొండటౌన్, ఫిబ్రవరి 18(జనంసాక్షి): నల్గొండ మున్సిపాలిటీ ఓల్డ్ సిటీ హనుమాన్ నగర్ లో నూతనంగా నిర్మించే అభయాంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి 25 లక్షల విరాళం అందిస్తాను అని హామీ ఇచ్చి నేడు 10లక్షల రూపాయల విరాళం మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డి మరియు మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ ద్వారా ఆలయ కమిటీ సభ్యులకు అందజేసిన మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.అంటే కాకుండా ఆలయంలో ప్రతిష్ట చేసిన 18 అడుగుల హనుమాన్ విగ్రహం కూడా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ భైరగోని రాజా గౌడ్ జడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య కౌన్సిలర్ కేసాని వేణుగోపాల్ రెడ్డి గుండెబోయిన వెంకటేశ్వర్లు (దేవుని వెంకన్న) మద్ది శ్రీను మామిడి కార్తీక్ శేఖర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

టాటా పంచ్ నుంచి డిస్ కంటిన్యూ..

దేశీయ ఆటోమొబైల్ కంపెనీల్లో టాటా మోటార్స్ ఒకటి.. దేశంలోనే అత్యంత పాపులర్ మోడల్ ఎస్‌యూవీల్లో టాటా పంచ్ కూడా ఉంది. టాటా పంచ్ విషయమై టాటా మోటార్స్ కీలక నిర్ణయం తీసుకున్నది. ఇప్పటి వరకు తయారు చేస్తున్న 10 వేరియంట్ల పంచ్ మోడల్ కార్లను తొలగించనున్నది. వాటి స్థానే క్రియేటివ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్, క్రియేటివ్ ఫ్లాగ్ షిప్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్, క్రియేటివ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ వేరియంట్లను మార్కెట్లో ప్రవేశ పెట్టింది.

డిస్ కంటిన్యూ చేస్తున్న టాటా పంచ్ కార్లలో కామో అడ్వెంచర్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్, కామో అడ్వెంచర్ రిథం మాన్యువల్ ట్రాన్స్‌మిషన్, కామో అడ్వెంచర్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్, కామో అకంప్లిష్డ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్, కామో అడ్వెంచర్ రిథమ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్, కామో అకంప్లిష్డ్ డాజిల్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్, కామో అకంప్లిష్డ్ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్, కామో అకంప్లిష్డ్ డాజిల్ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్, క్రియేటివ్ డ్యుయల్ టోన్, క్రియేటివ్ ఫ్లాష్ షిప్ ఎంటీ డ్యుయల్ టోన్ వర్షన్ వేరియంట్లు ఉన్నాయి.

టాటా పంచ్ క్రియేటివ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ ధర రూ.8.85 లక్షలు (ఎక్స్ షోరూమ్), క్రియేటివ్ ఫ్లాగ్‌షిప్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ రూ.9.60 లక్షలు (ఎక్స్ షోరూమ్), క్రియేటివ్ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ రూ.9.45 లక్షలు (ఎక్స్ షోరూమ్) పలుకుతాయి. ఇటీవలే టాటా మోటార్స్ తన టాటా పంచ్ కారు ధరలు పెంచేసింది. దీని ప్రకారం వివిధ రకాల వేరియంట్ల ధరలు రూ.17 వేలు పెరిగాయి.

ప్రస్తుతం టాటా పంచ్ కారు ధర రూ.6.13 లక్షల నుంచి రూ.10.20 లక్షల మధ్య (ఎక్స్ షోరూమ్) పలుకుతున్నాయి. హ్యుండాయ్ ఎక్స్‌సెంట్, సిట్రోన్ సీ3, రెనాల్ట్ కైగర్, నిసాన్ మ్యాగ్నైట్, మారుతి సుజుకి ఫ్రాంక్, మారుతి సుజుకి ఇగ్నిస్ మోడల్ కార్లతో టాటా పంచ్ పోటీ పడుతుంది.

2021 అక్టోబర్‌లో టాటా పంచ్ కారు తొలిసారి భారత్ మార్కెట్లో ఆవిష్కరించారు. గతేడాది ఆగస్టులో ట్విన్ సిలిండర్ టెక్నాలజీతో పంచ్ ఐసీఎన్జీ కారు ఆవిష్కరించారు. మైక్రో ఎస్‌యూవీ కార్ల సెగ్మెంట్లో ట్విన్ సిలిండర్ టెక్నాలజీ ఐసీఎన్జీ కారు 'టాటా పంచ్' అత్యంత చౌక. దీని ధర రూ.7.22 లక్షల నుంచి ప్రారంభం అవుతుండగా, కిలో సీఎన్జీపై 26 కి.మీ మైలేజీ ఇస్తుంది. అత్యంత చౌక కారు టాటా పంచ్ ఐసీఎన్జీ 5-స్టార్ సేఫ్టీ రేటింగ్ కలిగి ఉంటుంది.

ఆస్ట్రేలియాలో ఎన్ఎండీసీ పసిడి వేట

వచ్చే రెండు నెలల్లో ఉత్పత్తి

హైదరాబాద్: ప్రభుత్వ రంగంలోని ఎన్ఎండీసీ లిమిటెడ్.. ఆస్ట్రేలియాలో పసిడి వేట ప్రారంభించింది. ఇందుకోసం ఆ దేశ పశ్చిమ ప్రాంతంలోని మౌంట్ బేవన్ ప్రాంతంలో ఒక గని తవ్వకం ప్రారంభించింది. ఒకటి రెండు నెలల్లో ఈ గని నుంచి పసిడి ఉత్పత్తి ప్రారంభం అవుతుందని మూడో త్రైమాసిక ఆర్థిక ఫలితాల తర్వాత విడుదల చేసిన ప్రకటనలో ఎన్ఎండీసీ సీఎండీ అమితవ ముఖర్జీ తెలిపారు. వచ్చే ఏడాదిన్నర, రెండేళ్ల కాలంలో ఈ ప్రాంతంలో మరిన్ని గనులు తవ్వేందుకూ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు ప్రకటించారు.

లిథియం కోసం అన్వేషణ

ఇనుప ఖనిజ ఉత్పత్తిలో అగ్రగామిగా ఉన్న ఎన్ఎండీసీ లిథియం ఉత్పత్తికీ సిద్ధమవుతోంది. విద్యుత్ వాహనాల బ్యాటరీల తయారీలో లిథియం కీలక ముడి పదార్థం. మన దేశంలో లిథియం నిక్షేపాలు చాలా పరిమితంగానే ఉన్నాయి. దీంతో ఆస్ట్రేలియాతో సహా వివిధ దేశాల్లో ఈ నిక్షేపాల గనుల కోసం ఎన్ఎండీసీ ప్రయత్నిస్తోంది. ఇందుకోసం ఇప్పటికే హాన్‌కాక్ అనే ఆస్ట్రేలియా కంపెనీతో ఒప్పందం కుదుర్చుకుంది. మౌంట్ బేవన్ ప్రాంతంలోనే లిథియం నిక్షేపాలు కూడా ఉన్నట్టు భావిస్తున్నారు. వచ్చే రెండు మూడు నెలల్లో హాన్‌కాక్ కంపెనీతో కలిసి ఈ ప్రాంతంలో లిథియం నిక్షేపాల కోసం అన్వేషణ ప్రారంభించనున్నట్టు ముఖర్జీ తెలిపారు.

నెక్ గుడ్ల ధరలు	ఫామ్‌గేట్	డజన్
హైదరాబాద్	₹ 530	₹ 64
వరంగల్	₹ 532	₹ 64

బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్
₹63,760 (24 క్యారెట్లు)
₹58,600 (22 క్యారెట్లు)

చెన్నై
₹58,600 (22 క్యారెట్లు)
₹46,230 (18 క్యారెట్లు)

వెండి ధరలు (కేజీ)
హైదరాబాద్
₹76,500

నోవార్టిస్ ఇండియాపై డాక్టర్ రెడ్డీస్ నజర్!

మెజారిటీ వాటా కోసం చర్చలు

న్యూఢిల్లీ: దేశ ఫార్మా రంగంలో మరో భారీ డీల్‌కు రంగం సిద్ధమవుతోంది. స్విట్జర్లాండ్‌కు చెందిన నోవార్టిస్ ఏజీ భారత్‌లోని తన అనుబంధ సంస్థ నోవార్టిస్ ఇండియాను అమ్మకానికి పెట్టింది.

ఈ లిస్టెడ్ కంపెనీలో తనకున్న 70.68 శాతం వాటాను విక్రయించే విషయాన్ని పరిశీలిస్తోంది. ఈ వాటా కొనుగోలుకు హైదరాబాద్ కేంద్రంగా పని చేసే డాక్టర్ రెడ్డీస్ లేబరోటరీస్ ఆసక్తి వ్యక్తం చేస్తున్నట్టు సమాచారం. అయితే ఈ వార్తలపై స్పందించేందుకు డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్ నిరాకరించింది. నోవార్టిస్ ఇండియా మాత్రం 'నోవార్టిస్ ఏజీ భారత్‌లోని తన వ్యాపారాలను వ్యూహాత్మకంగా సమీక్షిస్తోంది. నోవార్టిస్ ఇండియా ఈక్విటీలో ఉన్న 70.68 శాతం వాటా అమ్మకం కూడా ఇందులో భాగం. అయితే దీనిపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు' అని తెలిపింది.

డాక్టర్ రెడ్డీస్‌తో మార్కెటింగ్ డీల్

నోవార్టిస్ ఇండియా ఇప్పటికే అమ్మకాలు, మార్కెటింగ్ నుంచి తప్పుకుంది. కంపెనీ ఉత్పత్తి చేసే ఔషధాలను డాక్టర్ రెడ్డీస్ లేబరోటరీస్ మార్కెట్ చేస్తోంది. ఇందుకోసం రెండు కంపెనీల మధ్య 2022 ఫిబ్రవరిలోనే ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం కింద నోవార్టిస్ ఇండియా ఉత్పత్తి చేసే వోవెరన్, కాల్షియం, మెథెర్జిన్ ఔషధాలను డాక్టర్ రెడ్డీస్ మార్కెట్ చేస్తోంది. నోవార్టిస్ ఇండియా ఈక్విటీలో 70.68 శాతం వాటా కొనుగోలు ద్వారా ఫార్మా రంగంలో తన స్థానాన్ని మరింత పటిష్ఠం చేసుకోవాలని డాక్టర్ రెడ్డీస్ యోచిస్తున్నట్టు సమాచారం.

ఎల్ఐసీ సరికొత్త పాలసీ.. పిల్లల కోసం అమృత్‌బాల్

ముంబై, ఫిబ్రవరి 18: ప్రభుత్వ రంగ బీమా దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసీ).. పిల్లల కోసం 'అమృత్‌బాల్' పేరిట ఓ సరికొత్త పాలసీని పరిచయం చేసింది. ఇదో వ్యక్తిగత, సేవింగ్స్, జీవిత బీమా, నాన్-లింక్డ్, నాన్-పార్టిసిపేటింగ్ ప్లాన్. పిల్లల ఉన్నత విద్య, ఇతర అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ పాలసీని రూపొందించారు. ఏజెంట్లు, ఇతర మధ్యవర్తుల ద్వారా దీన్ని కొనవచ్చు. సంస్థ అధికారిక వెబ్‌సైట్ www.licindia.in ద్వారా ఆన్‌లైన్‌లోనూ కొనుక్కోవచ్చు. 30 రోజులు-13 ఏండ్ల పిల్లలు అర్హులు. మెచ్యూరిటీ కనీస వయస్సు 18 ఏండ్లు. గరిష్ఠం 25 సంవత్సరాలు.

షార్ట్ ప్రీమియం పేమెంట్ టర్మ్ 5, 6 లేదా 7 ఏండ్లు.

కనీస పాలసీ టర్మ్ కోసం లిమిటెడ్ ప్రీమియం పేమెంట్ 10 ఏండ్లు. సింగిల్ ప్రీమియం పేమెంట్ కోసం 5 ఏండ్లు.

గరిష్ఠ పాలసీ టర్మ్ కోసం లిమిటెడ్/సింగిల్ ప్రీమియం పేమెంట్ 25 ఏండ్లు. పీవోఎస్పీ-ఎల్ఐ/సీపీఎస్‌సీ-ఎస్పీవీ ద్వారా పొందే పాలసీలకు 20 ఏండ్లు.

మినిమం సమ్ అష్యూర్డ్ రూ.2 లక్షలు. గరిష్ఠ బేసిక్ సమ్ అష్యూర్డ్ కోసం పరిమితి లేదు (షరతులు వర్తిస్తాయి).

షరతులకు లోబడి పాలసీ వ్యవధిలో రుణ సదుపాయం లభిస్తుంది.

అర్హత నిబంధనలకు లోబడి అదనపు ప్రీమియం చెల్లిస్తే ఎల్ఐసీ ప్రీమియం వైవర్ బెనిఫిట్ రైడర్ సదుపాయం.

హై బేసిక్ సమ్ అష్యూర్డ్, ఆన్‌లైన్ సేల్ కింద పూర్తయిన ప్రతిపాదనకు రిబేటు.

మెచ్యూరిటీ మొత్తాన్ని పొందేందుకు 5, 10 లేదా 15 ఏండ్ల వాయిదాల్లో సెటిల్మెంట్ ఆప్షన్లు.

మెచ్యూరిటీ తేదీ, మెచ్యూరిటీ సమ్ అష్యూర్డ్‌లపై పాలసీ వ్యవధిలో గ్యారంటీడ్ అడిషన్స్.

విమానంతో విల్లా..

ఆనంద్ మహీంద్రా ఆసక్తికర ట్వీట్

సామాజిక మాధ్యమాల్లో వినూత్నంగా, ఆసక్తి కలిగించే ప్రతి విషయాన్ని తన ఫాలోవర్లతో పంచుకోవడంలో ముందుంటారు ప్రముఖ వ్యాపార వేత్త ఆనంద్ మహీంద్రా.

పాడుబడ్డ బోయింగ్ 737 విమానాన్ని ప్రైవేట్ లగ్జరీ విల్లాగా మార్చిన వీడియోను తాజాగా.. 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు. ఇలాంటి నవీన ఆలోచనకు కార్య రూపం ఇచ్చిన వ్యక్తిని ప్రశంసించారు. రష్యాకు చెందిన ఫెలిక్స్ డెమిన్ పాడుబడ్డ బోయింగ్ 737 విమానాన్ని విలాసవంతమైన విల్లాగా మార్చాడు. అందులో రెండు పడక గదులు, స్విమ్మింగ్ పూల్, విలాసవంతమైన హోటల్ ఉంది. కాక్‌పిట్‌ను బాత్‌రూమ్‌లా మార్చాడు. ఇలా విమానంలో ప్రతి స్థలాన్ని తనకు నచ్చినట్లు ఎంతో అందంగా తీర్చిదిద్దాడు. సముద్రపు ఒడ్డున నిర్మించిన విల్లాలోని ప్రత్యేకతలు, ఆశ్చర్యపరిచే విషయాలన్నింటినీ ఓ వీడియోగా తీసి సామాజిక మాధ్యమంలో పోస్ట్ చేశాడు. ఈ వీడియోను ఆనంద్ మహీంద్రా తన 'ఎక్స్' ఖాతాలో షేర్ చేశారు. 'సమాజంలో కొందరు వ్యక్తులు మాత్రమే కలల్ని సాకారం చేసుకొనే అదృష్టం కలిగి ఉంటారు. ఈ వ్యక్తి మాత్రం తన కలలపై ఎలాంటి పరిమితులు విధించినట్లు కనిపించడం లేదు. ఇక్కడ బస చేయాలని ఆసక్తి కలుగుతుందో లేదో చూడాలి' అంటూ మహీంద్రా తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. మహీంద్రా షేర్ చేసిన ఈ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఇప్పటివరకు 53 లక్షలకు పైగా వీక్షించారు. పాత విమానాన్ని అద్భుతమైన విల్లాగా మార్చిన వ్యక్తిపై నెటిజన్లు ప్రశంసలు కురిపించారు.

జాతీయం అంతర్జాతీయం

ఛత్తీస్‌గఢ్‌లో దారుణం

మావోయిస్టుల చేతిలో పోలీసు ఆఫీసర్ మృతి

రాయ్‌పూర్ : ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో మావోయిస్టులు హత్యకు పాల్పడ్డారు. దర్బాలో ప్రతి ఆదివారం జరిగే మార్కెట్‌లో పోలీసు ఆఫీసర్లు విధులు నిర్వర్తిస్తుంటారు. ఈ క్రమంలో పోలీసు ఆఫీసర్ తేజో రామ్ భూర్య మార్కెట్‌లో విధులు నిర్వర్తిస్తుండగా, మావోయిస్టులు దాడి చేశాడు. గొడ్డలితో తేజో రామ్‌ను నరికి చంపారు. ఈ ఘటనపై బీజాపూర్ ఎస్పీ జితేంద్ర యాదవ్ స్పందించారు. పోలీసు ఆఫీసర్ తేజో రామ్‌ను మావోయిస్టులు హత్య చేసినట్లు ఎస్పీ ధృవీకరించారు. తేజో రామ్ ఛత్తీస్‌గఢ్ ఆర్మ్‌డ్ ఫోర్స్‌కు చెందిన ఫోర్త్ బెటాలియన్‌లో కంపెనీ కమాండర్ గా పని చేస్తున్నారు. ఈ బెటాలియన్‌ను దర్బా క్యాంపులో విధుల్లో ఉంచారు. అయితే మావోయిస్టులు గ్రామస్తుల మాదిరిగానే మార్కెట్‌లోకి ప్రవేశించి, ఈ దారుణానికి పాల్పడినట్లు తేలింది.

వజ్రపు తునకలా మెరుస్తున్న భూమి

ఫొటో తీసి పంపిన నోవా-సి లాండర్

చంద్రుడిపైకి అమెరికా పంపించిన తొలి ప్రైవేట్ ల్యాండర్ 'నోవా-సి' ప్రస్తుతం మార్గమధ్యంలో ఉంది. ఈ నెల 15న కేప్ కానవెరాల్ లోని కెన్నడీ స్పేస్ సెంటర్ నుంచి ఫాల్కన్ 9 రాకెట్లు ఈ ల్యాండర్ ను అంతరిక్షంలోకి చేర్చాయి. అటుపై ల్యాండర్ చంద్రుడివైపు దూసుకెళుతోంది. ప్రయాణంలో ఈ ల్యాండర్ తీసి పంపిన ఫొటోలను అమెరికా కంపెనీ ఇనిషియేటివ్ మెషిన్ (ఐఎం) తన ట్విట్టర్ ఖాతాలో పోస్ట్ చేసింది. ఈ ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. భూమి వజ్రపు తునకలా మెరిసిపోతూ కనిపిస్తోందంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. అంతరిక్షం నుంచి భూమి ఎలా కనిపిస్తుందనేది గతంలో చాలా ఫొటోలు చూసినా నోవా- సి పంపిన ఫొటోలు అద్భుతంగా ఉన్నాయని మెచ్చుకుంటున్నారు. నోవా-సి ల్యాండర్ ఈ నెల 22న చంద్రుడిపై దిగనుంది. అంతా అనుకున్నట్లు జరిగితే చంద్రుడిపై దిగిన తొలి ప్రైవేట్ ల్యాండర్ గా నోవా-సి, తొలి కంపెనీగా ఇనిషియేటివ్ మెషిన్స్ చరిత్ర సృష్టిస్తాయి. అంతేకాదు, 1972 తర్వాత చంద్రుడిపైకి అమెరికా పంపిన తొలి ల్యాండర్ గా ఇది రికార్డులకెక్కనుంది. చంద్రుడిపైకి మరోసారి మానవ సహిత వ్యోమనౌకలను పంపించాలని అమెరికా ప్రయత్నిస్తోంది. ఇందుకోసం ఆర్టెమిస్ మూన్ ప్రోగ్రామ్ ను చేపట్టింది. ప్రస్తుతం పంపించిన నోవా- సి ల్యాండర్ ఈ ప్రాజెక్టులో తొలి అడుగు అని నాసా శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

జైన ముని ఆచార్య విద్యాసాగర్

మహారాజ్ కన్నుమూత

ప్రధాని మోదీ సంతాపం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) : ప్రఖ్యాత జైన ముని ఆచార్య విద్యా సాగర్ మహారాజ్ పరమపదించారు. కొన్ని రోజులుగా ఆయన అనారోగ్యంతో ఉన్న ఆయన.. ఛత్తీస్‌గఢ్‌లోని డోంగర్‌ఘర్‌లోని చంద్రగిరి తీర్థంలో కన్నుమూశారు. 3 రోజుల పాటు ఉపవాస దీక్ష చేసిన అనంతరం.. ఆదివారం తెల్లవారు జామున 2.30 గంటలకు తుదిశ్వాస విడిచారు. ఆయన సమాధి కావడంతో జైన సమాజం మొత్తం శోకసంద్రంలో మునిగిపోయింది. ఆచార్య విద్యాసాగర్ పరమపదించడంతో మధ్యప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర సంతాప దినాలను ప్రకటించింది. విద్యాసాగర్ జీ మహారాజ్ మృతిపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంతాపం తెలిపారు. ఆయన ఆశీర్వాదం తీసుకోవడం గౌరవంగా భావిస్తున్నానని ట్వీట్ చేశారు." నా ఆలోచనలు, ప్రార్థనలు ఆచార్య శ్రీ విద్యాసాగర్ జీ మహారాజ్ జీ భక్తులతో ఉన్నాయి. సమాజానికి ఆయన చేసిన అమూల్యమైన కృషికి, ముఖ్యంగా ప్రజలలో ఆధ్యాత్మిక జాగృతికి చేసిన కృషి మర్చిపోలేం. పేదరిక నిర్మూలన, వైద్యం, విద్య, మరిన్నింటి సౌకర్యాల కోసం ఆయన చేసిన కృషికి రాబోయే తరాలకు గుర్తుండిపోతాయి. ఇన్నాళ్లకు విద్యాసాగార్ మహారాజ్ ఆశీస్సులు అందుకున్న ఘనత నాకు దక్కింది. గత ఏడాది చివర్లో ఛత్తీస్‌గఢ్‌లోని డోంగర్‌ఘర్‌లోని చంద్రగిరి జైన మందిరాన్ని సందర్శించడం నేను ఎప్పటికీ మర్చిపోలేను. ఆ సమయంలో నేను ఆచార్య శ్రీ విద్యాసాగర్ జీ మహారాజ్ జీ ఆశీస్సులు పొందాను." అని ప్రధాని నరేంద్ర మోదీ ట్వీట్ చేశారు.

ఇండియా కూటమికి గుడ్ బై చెప్పిన బీహార్ అధికారపక్షం జేడీయూ అధినేత, సీఎం నితీశ్ కుమార్ ఎన్డీయే కూటమిలో చేరిన సంగతి తెలిసిందే. బీజేపీతో కలిసి బీహార్ లో సరికొత్త ప్రభుత్వం ఏర్పాటు చేసిన నితీశ్ కుమార్... బలపరీక్షలోనూ నెగ్గారు.

ఐసిస్ ఉగ్రవాదులకు అడ్డాలుగా మారిన ఆఫ్రికన్ దేశాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) : 'ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఇరాక్ అండ్ సిరియా ' ఉగ్రవాద సంస్థ ఆఫ్రికా దేశాల్లో తన ప్రాబల్యాన్ని మరింత పెంచుకుంటోంది. ఏటికేడు కొత్త స్థావరాలను ఏర్పాటు చేసుకుంటోంది. ఏండ్లుగా ఆకలితో అలమటిస్తూ అల్లకల్లోలంగా మారిన పశ్చిమ ఆఫ్రికా దేశాలు ఇప్పుడు ఐసిస్‌కి అనువైన గమ్యస్థానాలయ్యాయి. ఐసిస్ కార్యకలాపాలకు అడ్డాలుగా మారాయి. ప్రస్తుతం పశ్చిమాఫ్రికా దేశాలు పేదరికం, ఆకలితోపాటు అంతర్యుద్ధంతో తల్లడిల్లుతున్నాయి. నైగర్, మాలి, బుర్కినాఫాసో లాంటి పశ్చిమాఫ్రికా దేశాలు దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. ఈ పరిస్థితులను ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాదులు తమకు అనుకూలంగా మార్చుకుని స్థావరాలను ఏర్పాటు చేసుకుంటున్నారు. పశ్చిమాఫ్రికా దేశాల్లో నెలకొన్న రాజకీయ అస్థిరతతోపాటు, అక్కడ ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాద స్థావరాలు పెరుగుతుండటం ముప్పుగా పరిణమించిందని ఐక్యరాజ్యసమితి ఆందోళన వ్యక్తం చేసింది. ఐసిస్ ఉగ్రవాదులు పశ్చిమాఫ్రికాలో స్థావరాలు ఏర్పాటు చేసుకుని ఇతర దేశాల్లో దాడులకు కుట్రలు చేస్తున్నారని నిఘా వర్గాల ద్వారా తెలిసిందని పేర్కొంది.

విశ్వసనీయతకు, వంచనకు మధ్య జరుగుతున్న యుద్ధం

- ఉమ్మడి అనంతపురం జిల్లా రాప్తాడులో సిద్ధం సభ
- విపక్షాలపై ధ్వజమెత్తిన సీఎం జగన్
- మరోసారి తనను తాను అర్జునుడిగా అభివర్ణించుకున్న సీఎం జగన్
- టీడీపీని కౌరవసేనతో పోల్చిన వైనం

ఉమ్మడి అనంతపురం జిల్లా రాప్తాడులో సిద్ధం సభకు హాజరైన సీఎం జగన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఫ్యాన్ ఎప్పుడూ ఇంట్లో తిరుగుతుండాలని, సైకిల్ ఇంటి బయట ఉండాలని, తాగేసిన టీ గ్లాసు సింక్ లోనే ఉండాలని తనదైన శైలిలో పేర్కొన్నారు. ఇది విశ్వసనీయతకు, మోసకారితనానికి మధ్య జరుగుతున్న యుద్ధం... ఇది రెండు సిద్ధాంతాల మధ్య యుద్ధం అని అభివర్ణించారు. కౌరవసేన వంటి టీడీపీ కూటమికి ఎదురుగా వెళుతున్నది అభిమన్యుడు కాదు... గాండీవి అర్జునుడు అని సీఎం జగన్ స్పష్టం చేశారు. తన వెనుక శ్రీకృష్ణుడిలా ప్రజలు ఉన్నారని తెలిపారు. రాయలసీమకు సముద్రం లేకపోవచ్చు కానీ, ఇవాళ రాప్తాడులో జనసముద్రం కనిపిస్తోందని చమత్కరించారు.

ఈ గడ్డపై మమకారంతో నేను ఇక్కడే ఇల్లు కట్టుకున్నాను. కానీ వేరే రాష్ట్రంలో ఉంటూ ప్రజలను మోసం చేసేందుకు అప్పుడప్పుడు వచ్చే వారితో నేను యుద్ధం చేస్తున్నాను. ఇది పేదలకు, పెత్తందార్లకు మధ్య జరుగుతున్న యుద్ధం. ఈ సభా ముఖంగా చంద్రబాబుకు సవాల్ విసురుతున్నా. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా చేశారు... మూడు పర్యాయాలు సీఎం పీఠం ఎక్కారు... మరి చంద్రబాబు పేరు చెబితే రైతులకు గుర్తుకు వచ్చే పథకం ఒక్కటైనా చెప్పగలరా? చంద్రబాబు పేరు చెబితే అక్కచెల్లెమ్మలకు గుర్తుకు వచ్చే పథకం ఒక్కటైనా ఉందా? బడికి వెళ్లే పిల్లలకు, కాలేజీకి వెళ్లే పిల్లలకు గుర్తుకు వచ్చే పథకం ఏమైనా ఉందా? అని అడుగుతున్నా. ఆయన ఏదైనా మంచి పని చేస్తే కదా గుర్తుకురావడానికి!

అయ్యా చంద్రబాబూ... ఓ ఊరి మధ్యలోనైనా నిలబడి మీరు ఏర్పాటు చేసిన పరిపాలన వ్యవస్థ ఒక్కటైనా కనిపిస్తుందేమో చూడండి. కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు బాబు మార్కు ఎక్కడైనా కనిపిస్తుందా?

టీడీపీ మూడు సార్లు అధికారంలోకి వచ్చింది... చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన ప్రతి సందర్భంలోనూ మేనిఫెస్టో పేరిట వంచన చేశారు. ఇచ్చిన హామీల్లో కనీసం 10 శాతం కూడా అమలు చేయలేదు. ప్రజలు అన్నీ మర్చిపోయి మళ్లీ తనకు ఓటేస్తారని చంద్రబాబు భావిస్తున్నారు. కలర్ ఫుల్ మేనిఫెస్టోతో, ఆరు స్కీములు పేరిట ప్రజలకు ఎర వేస్తున్నాడు... అంటూ సీఎం జగన్ ధ్వజమెత్తారు.

ఇజ్రాయెల్‌లో హమాస్ నరమేధం.. 'ఉగ్రవాదం'

- ఇజ్రాయెల్‌లో హమాస్ దాడులు ఉగ్రవాదమేనని వ్యాఖ్యానించిన జైశంకర్
- గాజాలో దాడుల విషయంలో ఇజ్రాయెల్ అంతర్జాతీయ మానవతా చట్టాలను పాటించాలని సూచన

గతేడాది అక్టోబర్ 7న ఇజ్రా యెల్‌లో హమాస్ ఉగ్రవాదులు సృష్టించిన నరమేధంపై భారత విదేశాంగ మంత్రి జై శంకర్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ఇజ్రాయెల్ నగరాలపై హమాస్ జరిపిన దాడులను 'ఉగ్ర వాదం'గా ఆయన అభివర్ణించారు. ఇక గాజాలో ఇజ్రాయెల్ దాడులను ప్రస్తావిస్తూ.. ఇజ్రాయెల్ కూడా అంతర్జాతీయ మానవతా చట్టాలను గౌరవించాలని, వాటిని పాటించాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. పౌరుల ప్రాణనష్టం విషయంలో ఇజ్రాయెల్ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని జైశంకర్ సూచించారు. జర్మనీలోని మ్యూనిచ్‌లో జరిగిన భద్రతా సదస్సులో భాగంగా నిర్వహించిన ఇంటరాక్టివ్ సెషన్‌లో ఎస్ జైశంకర్ ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్, జర్మనీ విదేశాంగ మంత్రి అన్నాలెనా బేర్‌బోక్ సమక్షంలో జైశంకర్ ఈ వ్యాఖ్యలు చేశారు. హమాస్ చెరలో ఉన్న బంధీలను తప్పనిసరిగా వెనక్కు తీసుకురావాలని జైశంకర్ ఆకాంక్షించా రు. ఇక పాలస్తీనా - ఇజ్రాయెల్ మధ్య పరిస్థితుల ఉపశమనం కోసం మానవతా కారిడార్‌ను ఏర్పా టు చేయాల్సిన అవసరం ఉందన్నారు. శాశ్వత పరిష్కారం అవసరమని, లేదంటే తిరిగి ఇలాంటి పరిస్థితులే పునరావృతం అయ్యే అవకాశం ఉంటుందని జైశంకర్ అభిప్రాయపడ్డాడు. పాలస్తీనా సమస్య విషయంలో శాశ్వత పరిష్కారం దిశగా ఇరుదేశాలు అడుగులు వేయాలని భారత్ కొన్ని దశాబ్దాలుగా సూచిస్తోందని భారత్ వైఖరిని జైశంకర్ స్పష్టం చేశారు. కొత్త దేశాల ఏర్పాటు అంశం మునుపటిలా కాకుండా ప్రస్తుతం 'అత్యవసరం'గా పరిణమించాయని ఎస్ జైశంకర్ వ్యాఖ్యానించారు. ప్రపంచంలో నేడు చాలా దేశాల మధ్య పరిష్కారం అవసరం ఉందని ఆయన ప్రస్తావించారు.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
19.02.2024

సింగరేణి కార్మికుడి దాతృత్వం

నడవలేని స్థితిలో ఉన్న ఇద్దరు యువకులకు వీల్ చైర్స్ అందజేత

రామగిరి(జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్ల గ్రామం గోకుల్ నగర్ కు చెందిన కోయ్యడ కిష్టయ్య కుమారుడు అనిల్ , గంగినేని చంద్రయ్య కుమారుడు పవన్ కుమార్ వీరిద్దరు నడవలేని పరిస్థితుల్లో ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న సింగరేణి కార్మికుడు రెండ్ల కుమార స్వామి సొంత డబ్బులు 20,000 రూపాయలతో వీరిద్దరికీ బ్రేక్ వీల్ చేర్, అలయ్ వీల్ చైర్ లను తెప్పించి ఆదివారం వారికి అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా రేండ్ల కుమార స్వామి మాట్లాడుతూ.. గ్రామంలో తన దృష్టికి వచ్చే ప్రతి సమస్య పరిష్కారానికి శాయశక్తులా తన వంతు కృషి చేస్తాన న్నారు. ఈ కార్యక్రమంలో కొయ్యడ కిష్టయ్య, కోయ్యడ కొమురయ్య,గడ్డి మల్లయ్య బొబ్బిలి మోహన్, కోయ్యడ సంపత్,జంగిలి కుమార్, శీలం లచ్చయ్య,కురుమల జగ్గయ్య,బుస జగన్,చిగురు సూర్యం,గోనె రాము, కురుమల శ్రీనివాస్, కోయ్యడ స్వామి,ఉప్పరి కుమార్, కోయ్యడ కిరణ్ పాల్గొన్నారు.

జేపీ నడ్డా పదవీకాలం పొడిగింపు

పార్టీ పార్లమెంటరీ బోర్డు ఆమోదంతో వ్యక్తిగత నిర్ణయాలు తీసుకునే అధికారం నడ్డాకు అప్పగించినట్లు భాజపా తెలిపింది. 2019 వరకు పార్టీ చీఫ్‌గా అమిత్ షా వ్యవహరించారు. ఆ తర్వాత నడ్డా పార్టీ అధ్యక్ష బాధ్యతను స్వీకరించారు.దిల్లీలో జరుగుతున్న పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశాలకు భాజపా అగ్రనేతలతో పాటు వేల మంది కార్యకర్తలు హాజరయ్యారు. త్వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో మరోసారి అధికారం చేజిక్కించుకునేందుకు భాజపా తీవ్రంగా యత్నిస్తోంది. 2019 ఎన్నికల్లో పార్టీ కోల్పోయిన 161 స్థానాలపై దృష్టిని కేంద్రీకరిస్తోంది. వీటిలో 67 స్థానాల్లో కచ్చితంగా విజయం సాధించాలని ప్రధాని మోదీ లక్ష్యంగా విధించినట్లు కార్యకర్తలకు తెలిపారు. ఈ సారి భాజపా 370 సీట్లు.. సీట్లకు పైగా సొంతం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.

మరో 62 మంది డీఎస్పీల బదిలీ

బదిలీ చేసింది. డీజీ ఆఫీస్‌లో వెయిటింగ్‌లో ఉన్న డీఎస్పీ లందరికీ పోస్టింగ్ ఇచ్చారు. కాగా, రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు 300 పై చిలుకు డీఎస్పీలను బదిలీ చేసింది. అయితే, రాబోయే రోజుల్లో మరికొన్ని శాఖల్లోనూ అధికారుల బదిలీలు చేపట్టనున్నట్లు తెలుస్తున్నది.

కనుల పండువగా బ్రహ్మోత్సవాలు

అంగరంగ వైభవంగా లక్ష్మీ పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి కళ్యాణం

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) కరీంనగర్ పట్టణంలోని శ్రీ లక్ష్మి పద్మావతి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి కళ్యాణం అంగరంగా వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలోఅమ్మవారి తరపున మంత్రి పొన్నం ప్రభాకర్ , స్వామి వారి తరుపున ఆలయ ఈ.ఓ , ఆలయ ధర్మకర్త మండలి చైర్మన్ చకిలం శ్రీనివాస్‌లు వేదుకలో పాల్గొనగా వేద పురోహి తుల మంత్రోచ్చారణల మధ్య, మంగళ వాయిద్యా ల మధ్య సుముహూర్త గడియల్లో కళ్యాణదాస కార్యక్రమంతో పాటు శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం వేలాది మంది భక్తుల కన్నులు వేచి చూస్తుండగా సమస్త దేవతలను సమాయత్త పరిచే వేద మంత్రాల మధ్య కన్నుల పండువగా జరిగింది. లక్ష్మీ నారాయణ ధ్యానంతో, గోవింద నామస్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగాయి, వేద పండితులు కళ్యాణం యొక్క విశిష్టతను భక్తులకు వివరించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు, అడిషనల్ కలెక్టర్ ప్రవుల్ దేశాయ్ దంపతులు, బాలయ్య ఈవో, చైర్మన్ దంపతులు వదూవరులకు అలంకరించే నృత్యాలు చేశారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ ఏర్పాటు చేసిన అన్న ప్రసాదంతో పాటు తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని భక్తులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో రవాణా, బీసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, అడిషనల్ కలెక్టర్ ప్రవుల్ దేశాయ్, అధికారులు, పోలీస్ శాఖ అధికారులు, ఆలయ కమిటీ ఽ ధర్మకర్త మండలి చైర్మన్ చకిలం శ్రీనివాస్ , ఆలయ ఈఓ, నాయకులు, వాలంటీర్లు, భక్తులు వేల సంఖ్యలో పాల్గొన్నారు.

మంథని పోలీస్ స్టేషన్ తనిఖీ

మంథని, (జనంసాక్షి) : నూతనంగా గోదావరి ఖని ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన మడత రమేష్ పోలీస్ స్టేషన్ తనిఖీ లో భాగంగా ఆదివారం మంథని పోలీస్ స్టేషన్ సందర్శించి పలు రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఏసిపి సిబ్బందికి పలు సూచనలు చేశారు. రాను న్న ఎలక్షన్ లో సమర్థవంతంగా పనిచేయాలని, అదేవిధంగా సైబర్ క్రైమ్, గంజాయి వినియోగదారులు సరఫరా ధరలపై ప్రత్యేక నిఘా పెట్టాలని, అలాగే ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంథని సీఐ. బి. రాజు, మంథని ఎస్సైలు కృష్ణ , రాణి మంథని పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మళ్లీ అధికారం బీజెపీదే

- 400 సీట్లతో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటు..

- నేషనల్ కౌన్సిల్ మీటింగులో జేపీ నడ్డ..

గోదావరిఖని(జనంసాక్షి):కేంద్రంలో మళ్లీ అధికారం బీజేపీదేనని.. 400సీట్లలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటు చేయబోతోందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డ అన్నారు.న్యూఢిల్లీలోని ప్రగతి కన్వెన్షన్ లో నిర్వహిస్తున్న భారతీయ జనతా పార్టీ నేషనల్ కౌన్సిల్ మీటింగ్ రెండవ రోజు ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోం శాఖ మాత్యులు అమిషా ప్రసంగించారు.నేషనల్ కౌన్సిల్ మీటింగ్ పలకడం జరిగింది. హర్ ఘర్ మే మోదీ హర్ ఘర్ మే కమల్ 400 పార్లమెంటు సీట్లు సాధించిన విలక్షంగా బూత్ స్థాయి నుండి కొత్త ఓటర్లందరినీ కలిసి కమల వికాసాన్ని చాటాలని అన్నారు. గత డెబ్బై సంవత్సరాల వివిధ పార్టీల పరిపాలనలో దాదాపు 16 మంది ప్రధాన మంత్రులు పరిపాలించి ఈ దేశ స్థితిగతులను మార్చడంలో విఫలమైనారని పేర్కొన్నారు. నరేంద్ర మోడీ నేతృత్వంలో భారతదేశం ఎంతో ఘననీయమైన అభివృద్ధి సాధించిందని, అభివృద్ధి పథంలో చివరి నుండి 5వ క్రమంలో ఉన్నటువంటి భారతదేశాన్ని మొదటి నుండి 5వ స్థానం చేసిన చేర్చన ఘనత నరేంద్ర మోడీదని, వివిధ దేశాల

తలసర యాదాయ పెరుగుదలను కూడా చూసుకున్నట్టయితే అభివృద్ధి చెందినటువంటి దేశాల కంటే కూడా ముందు వరుసలో ఉంటూ 6.3% పెంచడం జరిగిందన్నారుఏక్ బార్ మోడీ సర్కార్ మరోసారి మోడీ ప్రభుత్వం వస్తే 2029 పేదరికం లేని భారతదేశంలో చూపిస్తామన్నారు. ప్రపంచంలో మూడవ స్థానానికి భారతదేశాన్ని తీసుకుపోవడానికి ఒకసారి నరేంద్ర మోడీ ప్రభా ప్రభుత్వ రావాల్సిన అవసరం ఉందని పిలుపునివ్వడం జరిగింది. నేషనల్ కౌన్సిల్ మీటింగ్లో జాతీయ ఎస్సీ మోర్చా కార్యదర్శి ఎస్. కుమార్, భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి పార్లమెంటు ప్రబారి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొప్పు భాష, పెద్దపల్లి పార్లమెంటు కో కన్వీనర్ గుండబోయిన లక్ష్మణ్ యాదవ్, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి రఘునాథ్, పార్లమెంట్ కన్వీనర్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ బీజేపీదే అధికారం

దేశ ప్రజలకు అనుమానమే లేదు: షా

దిల్లీ(జనంసాక్షి):ప్రధాన మంత్రి మోదీ మరోసారి అధికారాన్ని నిలబెట్టు కుంటారనే అంశంలో దేశ ప్రజలకు ఎలాంటి అనుమానం లేదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. దేశంలో ఉగ్రవాదం, నక్సలిజం అంత్య దశకు చేరుకున్నాయని.. వచ్చే మోదీ 3.0 ప్రభుత్వంలో అవి పూర్తిగా తుడిచిపెట్టుకుపోతాయని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే లోక్‌సభ ఎన్నికలను మహాభా రత యుద్ధంతో పోల్చిన ఆయన.. మోదీ ఒకవైపు.. కుటుంబ పార్టీలకు నేతృ త్వం వహిస్తున్న కాంగ్రెస్ మరోవైపు ఉన్నాయని వ్యాఖ్యానించారు. దిల్లీలోని భారత మండపంలో జరుగుతున్న భాజపా జాతీయ మండలి సమావేశాల్లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మోదీ పేద ప్రజలు, దేశ అభివృద్ధి కోసం ఆలో చిస్తారని షా అన్నారు. మరోవైపు ప్రతిపక్ష కూటమి 'ఇండియా' కూటమి నేతలు తమ వారసులను ముఖ్యమంత్రి, ప్రధానమంత్రిని చేయడంలో నిమగ్నమ య్యారని విమర్శించారు. భాజపాలోనూ ఇదే తరహా విధానం ఉండి ఉంటే ఒక చాయ్‌వాలా కుమారుడు ప్రధాని అయ్యేవాడు కాదని అన్నారు. మోదీని ఓడించేందుకు రాకుమారులంతా ఏకమయ్యారని పరోక్షంగా ప్రతిపక్ష కూటమి పార్టీ నేతలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. బుజ్జగింపు రాజకీయాల వల్లే రామమందిర ప్రాణప్రతిష్ఠ ఆహ్వానాన్ని కాంగ్రెస్ నిరాకరించిందని ధ్వజమెత్తారు.

'ఆటో బతుకులు' పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

గోదావరిఖని,(జనంసాక్షి):ఆటో డ్రైవర్ల బతుకు పోస్టర్ రామగుండం ఎంఎల్ఏ ఆదివారం ఆవిష్కరించారు.మున్సిపల్ ఏరియా ఆటో యూనియన్ అధికార ప్రతినిధి మాదాసు మని ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఎంఎల్ఏ ముఖ్య అతిథిగా హాజయ్యారు.ఈ సందర్భంగా పోస్టర్ ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆటో కార్మికుల సంక్షేమం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని, అందుకోసం మా ప్రభుత్వం సంవత్సరానికి 12,000 రూ.ల ఆర్థిక సాయని ఇదివరకే ఆటో కార్మికులకు ప్రకటించి ఉన్నామని తెలిపారు. దీనిని కొందరు రాజకీయం చేస్తున్నారని, వారి కుట్రాలను ఆటో కార్మికులు గమనిస్తున్నారని ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో చిత్ర హీరో మంద రవికుమార్, మహంకాళి స్వామి, ఎ సి పి ఎం రమేష్, సిఐ లు ప్రమోదరావు, ప్రసాద్ రావు, ఎస్.కె చోటు వర్కింగ్ ప్రెసిడెంట్, మడిపల్లి మల్లేష్, కనుకుంట్ల నారాయణ, బొంతల రాజేష్, కండే కృష్ణ, కాంపల్లి స్వామి, ముస్తఫా, దిటి బాలరాజ్, గట్ల రమేష్ పాల్గొన్నారు.

మంత్రి శ్రీధర్ బాబును కలిసిన ముస్త్యాల శ్రీనివాస్

రామగిరి, (జనంసాక్షి) : ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును రామగిరి మండల కాంగ్రెసు పార్టీ ప్రచార కమిటీ చైర్మెన్ ముస్త్యాల శ్రీనివాస్ కలిసి మేడారం వన దేవతలు సమ్మక్క సారక్కల తీర్థ ప్రసాధములను అందజేశారు. ఆ మేడారం సమ్మక్క సారక్క దీవెనలతో తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖా సంతోషాలతో అయురారోగ్యలతో ఉండాలని మంత్రి శ్రీధర్ బాబు ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

అల్ఫోర్స్ విద్యార్థులకు రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంకులు

అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.నరేందర్ రెడ్డి

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) : భారతదేశంలో సైన్స్లో పలు సంస్కరణలను ప్రవేశపెట్టి చరిత్రలో నిల్చిపోయినటువంటి గొప్ప వ్యక్తి సి.వి రామన్ అని వారు తెలుపుబడిన సిద్ధాంతాలు నేటికి ఎంతో మందికి మార్గదర్శకమని సైన్స్ కు దిక్సూచి అని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో నిర్వహింపబడినటువంటి అభినందన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సివిరామన్ సైన్స్లో అనేక విషయాలను రూపొందించారని ఆ విషయాల ద్వారా సైన్సు చాలా సులభంగా నేర్చుగోల్గుతున్నారని అభిప్రాయపడుతూ ప్రతి ఒక్కరు వారు తెలుపబడిన నిబంధలను పాటించి సైన్స్లో ముందంజలో ఉండాలని తెలిపారు. సైన్స్లో పట్టు సాధింపచేయడానికై ప్రాథమికంగా పాఠశాలలో అర్హత పరీక్షలను నిర్వహించి అద్భుత ప్రదర్శన కనబర్చిన విద్యార్థులను వివిధ స్థాయిలలో నిర్వహింపబడే పరీక్షలకు ఎంపిక చేస్తూన్నామని కావల్సిన వనరలతో పాటు పోత్సాహాన్ని అందిస్తూన్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా గడిచిన నెలలో ప్రముఖ పోటి పరీక్షల సంస్థ వారు నిర్వహించిన రాష్ట్ర స్థాయి సివిరామన్ సైన్స్ ఒలంపియాడ్లో పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యధిక రాష్ట్ర స్థాయి ప్రథమ ర్యాంకులు సాధించడం చాలా గొప్ప విషయమని తెలుపుతూ వారిని ప్రశంసించారు. రాష్ట్ర స్థాయిలో శివస్మరణ్ రెడ్డి, ప్రథమ, అన్నుల్, 7వ తరగతి, ప్రథమ కె. శ్రీచరణ్ రెడ్డి, నాల్గోర్యాంకు సాధించారు.జిల్లా స్థాయి ర్యాంకులలో ఎన్.పి.క్రిష్ణ చైతన్య 6 తరగతి ప్రథమ ర్యాంకు, ఎన్.వినాయక్ 6వ తరగతి ద్వీతీయ ర్యాంకు, జి.సాయి సంహీత్ 7వ తరగతి, సహార్ష్ 6వ తరగతి, ద్వీతీయ ర్యాంకు, చాలా మంది విద్యార్థులకు జిల్లా స్థాయి ర్యాంకులు సాధించారని హార్షం వ్యక్తం చేశారు. విజేతలందరికి పుష్పగుచ్చాలను అందచేసి భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కమాన్‌పూర్‌లో దుద్దిల్ల శ్రీను బాబు పర్యటన

కమాన్ పూర్(జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం కేంద్రంలోని గుండారం గ్రామములో రాచకొండ రమ్య శ్రీ సాయికుమార్ వివాహ వేడుకల్లో, జంగిలి నర్సయ్య కుమార్తె వివాహ వేడుకల్లో, తెనుగుపల్లే లో తాల్ల రూప రాజశేఖర్ వివాహ వేడుకల్లో ఆదివారం ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సోదరుడు దుద్దిల్ల శ్రీను బాబు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే కమాన్ పూర్ లో గడియారం సత్యనారయణ శర్మ మనువడి ఉపనయం కార్యక్రమానికి హాజరై దుద్దిల్ల శ్రీను బాబు వారిని ఆశీర్వదించారు.

ఎమ్మెల్యే కుమారుని వివాహానికి హాజరైన కెప్టెన్

ఎడపల్లి (జనంసాక్షి): నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి కుమారుడు వివాహానికి ఆదివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కెప్టెన్ కరుణాకర్ రెడ్డి, ఎడపల్లి మండల మాజీ ఎంపీపీ రాచర్ల భాస్కర్ రాజ్, మార రాజేందర్ గుప్తలు హాజరయ్యారు. ఈ మేరకు కెప్టెన్ కరుణాకర్ రెడ్డితో పాటు ఇతర నాయకులు నూతన వధూవరులను ఆశీర్వదించారు.

ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ కలిసిన గౌడ సంఘం నాయకులు

బోధన్(జనంసాక్షి):ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ను బోధన్ డివిజన్ గౌడ సేవా సమితి అధ్యక్షుడు పి గంగాధర్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనతో పాతు నాయకులు సాయాగౌడ్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ను కలవడంతోపాటు భవిష్యత్ లో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఒక గౌడ బిడ్డ గా కోరుకుంటున్నట్లు స్పష్టం చేశారు. గౌడ జాతి రాజకీయంగా ఎదిగేలా ప్రోత్సహించాలని, ఆర్థికంగా అభివృద్ధి చెందాటానికి ప్రభుత్వ తోడ్పాటుకు తగిన కృషి చేయాలని గౌడసేవా సమితి బోధన్ డివిజన్ అధ్యక్షుడు పి. గంగాధర్ గౌడ్ కోరారు.



దళిత జనోద్ధారకుడు భాగ్యరెడ్డి వర్మ

దళిత సంఘాల ఆధ్వర్యంలో 85 వ వర్ధంతి కార్యక్రమం

నివాళులర్పించిన దళిత సంఘాల నాయకులు

కరీంనగర్ ఫిబ్రవరి 18 (జనం సాక్షి) :తెలంగాణ దళిత ముద్దుబిడ్డ, హిందూ ఉద్యమ పితామహుడు, దళిత జనోద్ధారకుడు, సంఘసంస్కర్త, విద్యా ప్రదాత, మాదరి భాగ్యరెడ్డి వర్మ 85వ వర్ధంతి కార్యక్రమాన్ని స్థానిక మాత శిశు ఆసుపత్రి వద్ద భాగ్యరెడ్డి వర్మ చౌరస్తాలో దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భాగ్యరెడ్డి వర్మ విగ్రహంకు పూలమాలతో అలంకరించి, జ్యోతిని వెలిగించి ఆయనను స్మరించుకొని మౌనం పాటించారు. నాయకులు మాట్లాడుతూ... తెలంగాణ గడ్డపై పుట్టిన మొట్టమొదటి దళిత ఉద్యమ నాయకుడు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రియ శిష్యుడు, హైదరాబాద్ అంబేద్కర్ గా పేరుగాంచిన భాగ్య రెడ్డి వర్మను సంఘసంస్కర్త గా అభివర్ణించారు. ఆయన విద్యా ప్రదాత గా ఎంతోమంది బడుగు బలహీన వర్గాల పేద విద్యార్థులను ఉచిత విద్యను అందించి వారిని ఉన్నతమైన చదువులకు తోడ్పడి ఎంతో మంది కలెక్టర్లు, ఇంజనీర్లు, డాక్టర్లను చేసిన ఘనత మాదరి భాగ్యరెడ్డి వర్మ కి దక్కుతుందని 150 స్కూల్స్ భాగ్యనగర్ హైదరాబాదులో స్థాపించి ఎంతోమంది జీవితాలకు మార్గదర్శి అయ్యారని ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేయడానికి ఎంతో కృషి చేశారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్, మేడి మహేష్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యులు, కొరివి వేణుగోపాల్, ప్రజా మిత్ర వ్యవస్థాపకులు, తాళ్ల వెంకటేష్, మాల మహానాడు రాష్ట్ర నాయకులు, గంటల మహేందర్ మాల మహానాడు రాష్ట్ర నాయకులు, పాటాకుల భూమయ్య బుద్ధిస్ట్ సొసైటీ అధ్యక్షులు, నాయని ప్రసాద్ అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు, కుక్క లక్ష్మీరాజం రిటైర్డ్ సిటిఓ, కర్నే పవన్ కుమార్,ప్రభుత్వ ఉద్యోగి, సానాది వెంకటేష్ జిల్లా కాంగ్రెస్ నాయకులు, కాంపల్లి రమణ కుమార్ మాజీ అంబేద్కర్ క్లబ్ అధ్యక్షులు, ఇరుకుల్ల యాదగిరి మాల మహానాడు నాయకులు, గోపాల భూషణ్ రావు, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు ,బుర్ర సోమయ్య, శ్రీపాది సదానందం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లు

సమ్మక్క సారలమ్మ జాతర కమిటీ ధర్మకర్త పాడి ఉదయ్ నందన్ రెడ్డి

వీణవంక (జనంసాక్షి):రాష్ట్రంలో మినీ మేడారంగా పేరు గాంచిన వీణవంక సమ్మక్క సారలమ్మ జాతరను ఆదివారం సమ్మక్క సారలమ్మ జాతర కమిటీ ధర్మకర్త యఫ్ టివి ఆది నేత పాడి ఉదయ్ నందన్ రెడ్డి.వీణవంక సమ్మక్క సారలమ్మ జాతర కమిటీ చైర్మన్ పాడి రామ కృష్ణారెడ్డి ఆధ్వర్యములో కొనసాగుతున్న సమ్మక సారలమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించి,అనంతరం సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద వనదేవతలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పాడి ఉదయ్ నందన్ రెడ్డి మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ ఈనెల 21నుంచి 23 వరకు జరిగే జాతరకు వచ్చే భక్తులకు నీటి సౌకర్యం పక్కనే గల గల పారే వాగు కలదు. వైద్య సౌకర్యం. విద్యుత్ సౌకర్యం కలదు. కరీంనగర్ జిల్లా తోపాటు పక్క జిల్లాల నుండి సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు బస్సు సౌకర్యం కలదు.ఆయా రాష్ట్రాల నుండి జమ్మికుంట కు వచ్చే భక్తులు రావడానికి రైళ్ల సౌకర్యం కలదు.భక్తులకు నివాసయోగ్యమైన సౌకర్యములు కల్పించడం జరుగుతుంది.పలు రాష్ట్రాల నుండి వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. వారి వెంట మండల కో ఆప్షన్ మేంబర్ అబ్దుల్ హమీద్.మాజీ జెడ్పిటిసి దాసరపు ప్రభాకర్.కమిటీ సభ్యులు సముద్రాల బిక్షపతి. అమృత ప్రభాకర్. మేకల ఎల్లారెడ్డి.ఎండి సాహెబ్ హుస్సేన్.మాదాసి సునీల్.మేకల సమ్మిరెడ్డి.అప్పని కొమురయ్య.నారాయణ వంశీ. శ్రీధర్.చిన్నాల శ్రీకాంత్.నీలా ఎల్లయ్య. తిరుపతి గౌడ్ తో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

నిజామాబాద్‌లో పసుపు బోర్డు త్వరగా ఏర్పాటు చేయండి

చేస్తున్నారు, దానికి అవసరమైన బడ్జెట్ ప్రతిపాదన లేకుండా కేవలం కమిటీ సభ్యుల నియామకానికి సంబంధించి వివరాలను మాత్రమే గెజిట్?లో పేర్కొన్నట్లు మంత్రి తెలిపారు.ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర పసుపు రైతుల ప్రయోజనాలపై సంబంధిత కేంద్ర ప్రభుత్వ శాఖలతో బోర్డు ఏర్పాటుకు ప్రయత్నాలను ముమ్మరం చేసిందని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పేర్కొన్నారు. రాష్ట్రంలో 2019-20 ఏడాదిలో 1,39,698 ఎకరాల విస్తీర్ణంలో పసుపు సాగు చేయగా 3,35,425 మెట్రిక్? టన్నుల ఉత్పత్తి వచ్చిందని లేఖలో వివరించారు. అదే విధంగా 2022-23 సంవత్సరంలో 56,174 ఎకరాల విస్తీర్ణంలో సాగు చేయగా 1,73,610 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి జరిగిందని తెలిపారు.ఇప్పుడు 2023-24 ఏడాదిలో మాత్రం 34,978 ఎకరాల సాగు విస్తీర్ణానికి పసుపు సాగు పరిమితం అయిందని లేఖలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు(బీఎఎజీశ్రీజీ ఔజీణవబలిజీతీజీ ఖీజీనీ) ఆవేదన వ్యక్తం చేశారు. పసుపు రైతులను బలోపేతం చేయడం కోసం ధరల స్థిరీకరణతో పాటు సాగు విస్తీర్ణం పెంచడానికి పసుపు అనుబంధ విలువ ఆధారిత ఉత్పత్తులను తయారు చేసి ఎగుమతి అవకాశాలు పెంచడానికి జాతీయ పసుపు బోర్డును తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేస్తే పసుపు రైతులకు మేలు జరుగుతుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కోరారు. నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు గురించి ఆ ప్రాంత రైతులు ఎన్నో ఉద్యమాలు చేశారు. జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు చేయాలని నిరసిస్తూ 2019 పార్లమెంటు ఎన్నికల్లో సుమారు 179 మంది రైతులు నామినేషన్? వేసి లక్ష ఓట్లు సాధించారు. అయితే 2023లో రాష్ట్ర శాసనసభ ఎన్నికల పర్యటనలో భాగంగా పాలమూరు జిల్లాలో నిర్వహించిన బీజేపీ ప్రజాగర్జన సభలో మోదీ జాతీయ పసుపు బోర్డును నిజామాబాద్ జిల్లాలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

ప్లాస్టిక్ ను నిర్మూలించాలి

సామాజిక కార్యకర్త నలుబాల వేణుగోపాల్

హుజూరాబాద్(జనంసాక్షి):ప్లాస్టిక్ ను పూర్తిగా నిర్మూలించాలని కోరుతూ హుజూ రాబాద్ పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త నలుబాల వేణుగోపాల్ విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నాడు. బస్టాండ్లో ఆదివారం 'ప్లాస్టిక్ కోరల్లో ప్రపంచ, ప్లాస్టిక్ సంచులు వద్దు - బట్ట సంచులు ముద్దు అనే నినాదాన్ని ప్రదర్శిస్తూ మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్తున్న

భక్తులకు, ప్రయాణికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ...ప్లాస్టిక్ వల్ల భూమి, నీరు, కలుషితం అవుతుందన్నారు. భవిష్యత్ తరాలకు మంచి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే మనం ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని కోరారు. ప్లాస్టిక్ వల్ల మనుషుల ప్రాణాలకు ముప్పుపొంచి ఉందని వెల్లడించారు. కాగా నలుబాల వేణుగోపాల్ ప్లాస్టిక్ నిర్మూలన కోసం పాటుపడుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తుండటం గొప్ప సామాజిక సేవ అని అభినందిస్తున్నారు

జార్ఖండ్ సీఎం శిబిరంలో కొత్త కుంపటి

తేల్చి చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో జేఎంఎం నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వంతో 47 ఎమ్మెల్యేలు ఉన్నారు. వీరిలో 29 మంది జేఎంఎంకు చెందినవారు.. కాంగ్రెస్-ఆర్జేడీకి చెందిన మరో 17 మంది ఉన్నారు. అసెంబ్లీలో మొత్తం 81 స్థానాలున్నాయి. పార్టీ నేత గులాం అహ్మద్ మిర్, పీసీసీ చీఫ్ రాజేష్ వారిని సముదాయించారు. "మాకు ఒక్కో డివిజన్ నుంచి మంత్రి పదవి కావాలి. రాష

రాజ్‌కోట్ టెస్టులో ఇంగ్లండ్‌ను చిత్తుగా ఓడించిన భారత్ ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో తిరిగి రెండో స్థానానికి చేరుకుంది. గత వారం న్యూజిలాండ్.. స్వదేశంలో దక్షిణాఫ్రికాపై వరుసగా రెండు టెస్టులు గెలిచి అగ్రస్థానం దక్కించుకోగా ఫస్ట్ ప్లేస్‌లో ఉన్న ఆసీస్ రెండో స్థానానికి పడిపోగా.. భారత్ మూడో స్థానానికి పరిమితమైంది. కానీ తాజాగా ఇంగ్లండ్‌ను 434 పరుగుల భారీ తేడాతో ఓడించిన రోహిత్ సేన.. ఆస్ట్రేలియాను వెనక్కినెట్టి రెండో స్థానానికి ఎగబాకింది.

ఆల్‌రౌండ్ షోతో అదుర్స్..

టీమిండియా ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా రాజ్‌కోట్ టెస్టులో మరోసారి తానెంత విలువైన ఆటగాడో నిరూపించుకున్నాడు. వికెట్లు తీయడానికి మూడు రోజుల పాటు ఇంగ్లండ్ బౌలర్లు తంటాలు పడ్డ నిర్జీవమైన రాజ్‌కోట్ పిచ్‌పై నాలుగో రోజు తన స్పిన్‌తో మాయ చేశాడు. ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లు తీసి ఆ జట్టు ఓటమిని శాసించాడు. రెండో ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లు తీయడంతో పాటు తొలి ఇన్నింగ్స్ లో సెంచరీ చేయడం ద్వారా జడ్డూ అరుదైన ఘనతను అందుకున్నాడు. ఒక టెస్టులో బ్యాట్‌తో సెంచరీ చేసి బంతి తో ఐదు వికెట్లు తీసిన భారత క్రికెటర్లలో నాలుగోవాడిగా నిలిచాడు. ఈ జాబితాలో విను మన్కడ్, పాలి ఉమ్రిగర్, రవిచంద్రన్ అశ్విన్‌లు జడేజా కంటే ముందున్నారు. జడేజా నాలుగో స్థానంలో ఉన్నాడు. కాగా జడేజాకు ఈ ఘనత అందుకో వడం ఇది రెండోసారి కావడం గమనార్హం. 1952లో విను మన్కడ్ తొలిసారి.. ఇంగ్లండ్‌పై ఆడిన టెస్టులో బ్యాట్‌తో 184 పరుగులు చేయడమే గాక బంతితో ఐదు వికెట్లు (5/196) పడగొట్టాడు. 1962లో పాలి ఉమ్రిగర్.. వెస్టిండీస్ తో ఆడిన టెస్టులో బ్యాట్‌తో 172 రన్స్ చేశాడు. బంతితో ఐదు వికెట్లు (5/107) తీశాడు జడేజా.. 2022లో శ్రీలకంతో మొహాలీ వేదికగా ముగిసిన మ్యాచ్‌లో 175 పరుగులు చేయడమే గాక ఐదు వికెట్ల (5/41) ఘనత అందుకున్నాడు. తాజాగా రాజ్‌కోట్ టెస్టులో బ్యాట్‌తో 112 రన్స్ చేసి బంతితో 5 వికెట్లు (5/41) సాధించాడు. ఈ ప్రదర్శనతో జడ్డూకే ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

అల్లాడిపోయిన ఇంగ్లండ్

ఇంగ్లండ్‌ను 434 పరుగుల భారీ తేడాతో ఓడించిన టీమిండియా

- 557 పరుగుల భారీ లక్ష్యఛేదనలో 122 రన్స్‌కే కుప్పకూలిన ఇంగ్లండ్
- సొంతగడ్డపై 5 వికెట్లతో రాణించిన జడేజా
- 236 బంతుల్లో 214 పరుగులు చేసిన జైస్వాల్
- 14 ఫోర్లు, 12 సిక్సులతో విధ్వంసం
- వరుసగా రెండో అర్ధసెంచరీ సాధించిన సర్ఫరాజ్ ఖాన్

రాజ్ కోట్ టెస్టులో టీమిండియా ఘనవిజయం సాధించింది. అన్ని రంగాల్లో ఆధిపత్యం కనబర్చిన టీమిండియా 434 పరుగుల భారీ తేడాతో ఇంగ్లండ్ ను చిత్తుగా ఓడించింది. 557 పరుగుల టార్గెట్ తో బరిలో దిగిన ఇంగ్లండ్ 39.4 ఓవర్లలో 122 పరుగులకే కుప్పకూలింది. లెఫ్టార్మ్ స్పిన్నర్ రవీంద్ర జడేజా 5 వికెట్లతో ఇంగ్లండ్ పతనాన్ని శాసించాడు. సొంతగడ్డ రాజ్ కోట్ పిచ్ పై జడేజా బంతితో విజృంభిస్తుండడంతో ఇంగ్లండ్ దిక్కుతోచని స్థితిలో వికెట్లు అప్పగించింది.

ఇంగ్లండ్ ఇన్నింగ్స్ లో బౌలర్ మార్క్ ఉడ్ సాధించిన 33 పరుగులే అత్యధికం. చివర్లో వచ్చిన మార్క్ ఉడ్ 15 బంతులు ఎదుర్కొని 6 ఫోర్లు, 1 సిక్స్ కొట్టాడు. జో రూట్ (7), జానీ బెయిర్ స్టో (4), కెప్టెన్ బెన్ స్టోక్స్ (15) విఫలం కావడం ఇంగ్లండ్ ఇన్నింగ్స్ ను ప్రభావితం చేసింది. ఇవాళ ఆటకు నాలుగో రోజు కాగా... లంచ్ తర్వాతి సెషన్ లో టీమిండియా తన రెండో ఇన్నింగ్స్ ను 430/4 స్కోరు వద్ద డిక్లేర్ చేసింది. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్ 50 పరుగులకే 7 వికెట్లు కోల్పోయింది. అయితే టెయిలెండర్లు పోరాడడంతో ఇంగ్లండ్ స్కోరు 100 మార్కు దాటింది. బెన్ ఫోక్స్ 16, టామ్ హార్ట్ లే 16 పరుగులు చేశారు. ఇవాళ్టి ఆటలో టీమిండియా యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ డబుల్ సెంచరీ హైలైట్ గా నిలిచింది. రాజ్ కోట్ లో నాలుగు రోజుల్లోనే ముగిసిన ఈ టెస్టులో.... టీమిండియా తొలి ఇన్నింగ్స్ లో 445 పరుగులు చేయగా... ఇంగ్లండ్ 319 పరుగులకు ఆలౌట్ అయింది. ఈ టెస్టులో విజయం సాధించిన టీమిండియా ఐదు టెస్టుల సిరీస్ లో 2-1తో ఆధిక్యంలోకి వెళ్లింది. ఇరు జట్ల మధ్య నాలుగో టెస్టు ఫిబ్రవరి 23 నుంచి రాంచీలో జరగనుంది.

అమ్మాయిలు భళా!

బ్యాడ్మింటన్ ఆసియా ఛాంపియన్‌షిప్‌లో తొలి స్వర్ణం

మలేషియాలో జరిగిన ఆసియా టీమ్ ఛాంపియన్‌షిప్‌లో టీమ్‌ఇండియా చరిత్ర సృష్టించింది. ఆదివారం జరిగిన ఫైనల్స్‌లో థాయ్‌లాండ్‌పై 3-2 తేడాతో భారత మహిళల జట్టు గెలుపొందింది. ఈ నేపథ్యంలో బ్యాడ్మింటన్ ఆసియా టీమ్ ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను గెలుచుకుని తొలి స్వర్ణాన్ని తన ఖాతాలో వేసుకుంది. రెండు సింగిల్స్, ఒక డబుల్ మ్యాచ్‌లో మన ప్లేయర్లు విజయాన్ని సాధించారు. గాయత్రీ గోపిచంద్-త్రిశా జోలీ జోడీ, పీవీ సింధు, అన్‌మోల్ ఖర్బ్ తమ మ్యాచుల్లో గెలిచారు. అంతకుముందు జరిగిన సెమీఫైనల్లోనూ సత్తా చాటిన టీమ్‌ఇండియా జపాన్ ప్లేయర్లను చిత్తుచేశారు.

236 బంతుల్లో 214 పరుగులు చేసిన జైస్వాల్

- 14 ఫోర్లు, 12 సిక్సులతో విధ్వంసం
- వరుసగా రెండో అర్ధసెంచరీ సాధించిన సర్ఫరాజ్ ఖాన్

రాజ్ కోట్ టెస్టులోనూ టీమిండియా యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ బ్యాట్ కు ఎదురులేకుండా పోయింది. ఇంగ్లండ్ ను బౌలర్లను తుక్కు తుక్కుగా కొట్టిన ఈ లెఫ్ట్ హ్యాండర్ ఈ సిరీస్ లో రెండో డబుల్ సెంచరీ చేసి ఔరా అనిపించాడు. విశాఖ టెస్టులోనూ డబుల్ సెంచరీతో అలరించిన ఈ డాషింగ్ బ్యాట్స్ మన్, రాజ్ కోట్ లో జరుగుతున్న మూడో టెస్టులోనూ విరుచుకుపడ్డాడు. 236 బంతుల్లో 214 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. జైస్వాల్ స్కోరులో 14 ఫోర్లు, 12 సిక్సులు ఉన్నాయంటే ఇంగ్లండ్ బౌలర్లను ఎలా ఉతికారేశాడో అర్థం చేసుకోవచ్చు.ఈ సందర్భంగా యువ జైస్వాల్ ఒక రికార్డు కూడా నమోదు చేశాడు. ఒక టెస్టు ఇన్నింగ్స్ లో అత్యధిక సిక్సర్లు కొట్టిన ఆటగాడిగా పాకిస్థాన్ దిగ్గజం వసీమ్ అక్రమ్ రికార్డును సమం చేశాడు. అక్రమ్ 1996లో జింబాబ్వేపై ఆడుతూ ఓ టెస్టు ఇన్నింగ్స్ లో 12 సిక్సర్లు బాదాడు.

ఇక, మ్యాచ్ విషయానికొస్తే... టీమిండియా తన రెండో ఇన్నింగ్స్ ను 4 వికెట్లకు 430 పరుగుల స్కోరు వద్ద డిక్లేర్ చేసింది. తద్వారా ఇంగ్లండ్ ముందు 557 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. టీమిండియా రెండో ఇన్నింగ్స్ లో లంచ్ తర్వాత సెషన్ లో సర్ఫరాజ్ ఖాన్ కూడా మంచి బ్యాటింగ్ ప్రదర్శన కనబరిచాడు. కెరీర్ లో తొలి టెస్టు ఆడుతున్న సర్ఫరాజ్ మొదటి ఇన్నింగ్స్ లో మాదిరే రెండో ఇన్నింగ్స్ లోనూ సాధికారికంగా బ్యాటింగ్ చేశాడు. 72 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్సులతో 68 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. సర్ఫరాజ్ తొలి ఇన్నింగ్స్ లో కూడా అర్ధసెంచరీ చేయడం తెలిసిందే. అంతకుముందు, శుభ్ మాన్ గిల్ 91 పరుగుల వద్ద రనౌటై నిరాశగా పెవిలియన్ చేరాడు. నిన్న నైట్ వాచ్ మన్ గా బరిలో దిగిన కుల్దీప్ యాదవ్ 3 ఫోర్లు, 1 సిక్సుతో 27 పరుగులు చేయడం విశేషం. ఇంగ్లండ్ బౌలర్లలో జో రూట్ 1, టామ్ హార్ట్ లే 1, రెహాన్ అహ్మద్ 1 వికెట్ తీశారు. ఈ మ్యాచ్ లో టీమిండియా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. టీమిండియా తొలి ఇన్నింగ్స్ లో 445 పరుగులు చేయగా... ఇంగ్లండ్ 319 పరుగులకే ఆలౌట్ అయింది. దాంతో టీమిండియాకు 126 పరుగుల కీలక తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది.

భారత్‌కు భారీ గెలుపు

ఈ టెస్టులో భారత్ నిర్దేశించిన 557 పరుగుల ఛేదనలో ఇంగ్లండ్.. 122 పరుగులకే ఆలౌట్ అయింది. తద్వారా భారత్ 434 పరుగుల తేడాతో భారీ విజయాన్ని అందుకుంది. ఈ మ్యాచ్ కంటే ముందు భారత్.. 2021లో ముంబై వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో 372 పరుగుల తేడాతో గెలవడమే ఇప్పటివరకు రికార్డు. 400 ప్లస్ పరుగుల తేడాతో గెలవడం భారత్‌కు ఇదే తొలిసారి. ప్రపంచ క్రికెట్‌లో చూస్తే పరుగులపరంగా భారత్.. 8వ స్థానంలో ఉంది. ఇంగ్లండ్ జట్టు.. 1928లో ఆసీస్‌పై 675 రన్స్ తేడాతో ఓడించింది.

ఇంగ్లండ్‌కు దారుణ ఓటమి..

ఇంగ్లండ్‌కు టెస్టులలో ఇది రెండో అతిపెద్ద ఓటమి. ఇంతకుముందు ఆ జట్టు 1934లో ఆస్ట్రేలియా చేతిలో 562 రన్స్ తేడాతో ఓడింది. 2000వ శతాబ్దంలో మాత్రం ఆ జట్టుకు ఇదే తొలి అతిపెద్ద ఓటమి.

తప్పించుకున్న నేషనల్ క్రష్

యానిమల్' సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్‌ను ఖాతాలో వేసుకుంది కన్నడ సోయగం రష్మిక మందన్న. ఈ సినిమా ఇచ్చిన జోష్‌తో ప్రస్తుతం వరుస సినిమాలను లైన్‌లో పెట్టింది. అయితే వరుస షూటింగ్‌లతో బిజీగా ఉన్న రష్మికకు తాజాగా చేదు అనుభవం ఎదురైంది. ఆమె తృటిలో విమాన ప్రమాదం నుంచి తప్పించుకుంది. రష్మిక ఇటీవల ముంబయి నుంచి హైదరాబాద్‌కు విమానంలో ప్రయాణించింది. అయితే రష్మిక ప్రయాణిస్తున్న విమానంలో సాంకేతిక సమస్య ఏర్పడడంతో ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేయాల్సి వచ్చింది. ఈ ఘటనతో రష్మిక ఎంతో కంగారు పడింది. ప్రస్తుతం ఆమెకు ఎలాంటి గాయాలు కాలేదు. ఇక రష్మికతో పాటు టాలీవుడ్ హీరోయిన్ శ్రద్ధా దాస్ కూడా విమానంలో ఉన్నారు. అయితే ఈ ఘటన అనంతరం ఇదే విషయాన్ని రష్మిక ఇన్‌స్టాగ్రామ్ వేదికగా తెలియజేస్తూ.. ఈరోజు మేము 'చావు నుంచి తప్పించుకున్నాము' అంటూ శ్రద్ధాకపూర్‌తో కలిసి దిగిన ఫోటోని షేర్ చేసింది. దీంతో రష్మిక పోస్ట్ వైరల్ అయింది.

భార్య కోసం ఐస్ క్యాండీని కొన్న యష్

యష్, భార్య రాధిక పండిట్ మరియు పిల్లలు ఐరా మరియు యథార్వ్‌తో కలిసి ఇటీవల కర్ణాటకలోని షిరాలీలోని చిత్రపూర్ మఠాన్ని సందర్శించారు. రాధికతో పాటు స్థానికం గా ఉన్న నటుడి రెండు ఫోటోలు వైరల్ అవుతున్నాయి. సూపర్ స్టార్ స్థానిక దుకాణంలో కనిపించాడు మరియు అతని అభిమానులు సోషల్ మీడియాలో ఫోటోలను ట్రెండ్ చేస్తున్నా రు. కర్ణాటక గ్రామమైన షిరాలీలో స్థానిక కిరాణా దుకాణం వెలుపల యష్ కనిపించాడు. కేజీఎఫ్ స్టార్ తన భార్య రాధిక కోసం ఐస్ క్యాండీని కొనుగోలు చేయడం కనిపించింది, ఆమె కూడా ఫ్రేమ్‌లో బంధించబడింది. సూపర్‌స్టార్ యొక్క సింప్లిసిటీని ఇంటర్నెట్‌లో పొంద లేము మరియు ఫోటో లు వైరల్ అవుతున్నాయని ప్రత్యేకంగా చెప్పన వసరం లేదు.యష్ యొక్క Instagram ప్రొఫైల్ అతని కుటుం బం యొక్క ఫోటోలతో నిండి ఉంది. ఇటీవలి వాటిలో ఒకటి అభిమానులకు తన అందమైన నూతన సంవత్సర శుభాకాంక్షలు. అతను ఇలా వ్రాశాడు, "ప్రేమ బేషరతుగా ఉంటుం ది, నవ్వు వడ కట్టబడదు మరియు కలలు నిజమవుతాయి, మీ అందరికీ మా కుటుంబం నుండి మీ నూతన సంవత్సర శుభాకాంక్షలు."

'సేవ్ ది టైగర్స్' సీక్వెల్

తెలుగు వెబ్ సిరీస్‌లలో వచ్చిన రీసెంట్ బెస్ట్ కామెడీ సిరీస్ 'సేవ్ ది టైగర్స్. డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో వచ్చిన ఈ సిరీస్ రికార్డు వ్యూస్‌తో కామెడీ ఎంటర్‌టైనర్‌గా మంచి విజయాన్ని అందుకుంది. తేజ కాకుమాను దర్శకత్వం వహించిన ఈ సిరీస్ లో ప్రియదర్శి, అభినవ్ గోమటం, చైతన్య కృష్ణ, పావని, జోర్దార్ సుజాత, దేవయానిలు ప్రధాన పాత్రలను పోషించారు. ఇక ఈ సిరీస్ సీజన్ 2 ఎప్పుడు వస్తుందా ఎప్పుడెప్పుడు చూద్దామా అంటూ ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే వారి నిరీక్షణకు తెరదించుతూ పార్ట్ 2 అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. 'సేవ్ ది టైగర్స్' సీజన్ 2 ను త్వరలోనే హాట్ స్టార్ లో స్ట్రీమింగ్ కానున్నట్లు మేకర్స్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. నిత్య జీవితంలో మగవారు ఎదుర్కొంటున్న సమస్యల ఆధారంగా ఈ వెబ్ సిరీస్ తెరకెక్కింది. పూర్తిగా కామెడీ టచ్‌తో వస్తున్న ఈ వెబ్ సిరీస్‌పై మరిన్ని వివరాలను త్వరలోనే ప్రకటించనున్నట్లు మేకర్స్ తెలిపారు.

దసరా కానుకగా 'తాండల్' విడుదల

కార్తికేయ 2 దర్శకుడు చందూ మొండేటితో నాగ చైతన్య తన తదుపరి సినిమాని ప్రకటించిన సంగతి అందరికి తెలిసిందే. ఈ చిత్రానికి "తాండల్" అనే టైటిల్ ని మూవీ మేకర్స్ లాక్ చేసారు. ఈ చిత్రం ప్రస్తుతం శరవేగంగా నిర్మాణం జరుపుకుంటోంది. లేటెస్ట్ రిపోర్ట్స్ ప్రకారం, దసరా పండుగ సందర్భంగా అక్టోబర్ 10, 2024న ఈ సినిమా విడుదల కావచ్చని వుకార్లు వినిపిస్తున్నాయి.ఈ లవ్-యాక్షన్ డ్రామాలో సాయి పల్లవి కథానాయికగా నటించింది. ఈ చిత్రంలో చైతన్యకారునిగా కనిపించనున్నారు. ఈ చిత్రం 2018లో ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళంలో జరిగిన వాస్తవ సంఘటనల నుండి స్ఫూర్తిని పొందింది. పిక్చర్స్ పతాకంపై బన్నీ వాస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు.

ఆ పదం తొలగించండి

సాయిధరమ్ తేజ్ సినిమాకు టీఎస్ న్యాబ్ నోటీసులు

మెగా కాంపౌండ్ హీరో సాయిధరమ్ తేజ్ హీరోగా నటిస్తున్న 'గాంజా శంకర్' సినిమా పేరుపై వివాదం నెలకొన్నది. గాంజా శంకర్ టైటిల్‌పై నార్కొటిక్ బ్యూరో ఆగ్రహం వ్యక్తంచేసింది. సినిమా పేరులో గంజాయి పదం తొలగించాలని సూచించింది. సినిమా పేరు మార్చాల్సిందేనంటూ చిత్ర యూనిట్‌కు టీఎస్ న్యాబ్ పోలీసులు నోటీసులు జారీచేశారు. మూవీ ట్రైలర్ కూడా యువతపై ప్రభావం చూపేలా ఉన్నదని, దానిని కూడా మార్చాలని ఆదేశించారు. సినిమాలో మాదక ద్రవ్యాలకు సంబంధించిన అభ్యంతకరమైన దృశ్యాలుంటే ఎన్డీపీఎస్-1985 చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సినిమా ఆర్టిస్టులు, ఇతర సెలబ్రిటీలు సామాజిక బాధ్యతతో నడుచుకోవాలని నోటీసుల్లో పేర్కొన్నది. సినిమాల్లో గంజాయి, డ్రగ్స్‌ని ప్రోత్సహించే సన్నివేశాలు ఉంటే తొలగించాలని తెలిపారు. సినిమాల్లో గంజాయి, డ్రగ్స్‌ని ఎట్టిపరిస్థితుల్లో చూపెట్టవద్దని ఆదేశించారు.

ఫుడ్ బిజినెస్‌లోకి చిరంజీవి భార్య ఎంట్రీ

పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవి సతీమణి సురేఖ పుట్టినరోజు నేడు. ఈ సందర్భంగా సురేఖకు చిరంజీవి, రామ్ చరణ్‌తో పాటు సినీ ప్రముఖులు కూడా శుభాకాంక్షలు తెలుపుతున్న విషయం తెలిసిందే. కోడలు ఉపాసన కూడా సోషల్ మీడియా ద్వారా విషెస్ తెలుపుతూ.. 'అత్తమ్మాస్ కిచెన్' పేరుతో ఆన్‌లైన్ ఫుడ్ బిజినెస్‌లోకి అత్తమ్మ (సురేఖ) ఎంట్రీ ఇస్తున్నట్లు ప్రకటించింది. అత్తమ్మ పుట్టిన రోజు సందర్భంగా మా వ్యవస్థాపక వెంచర్‌ను ప్రారంభించడం ఆనందంగా ఉంది. సంప్రదాయానికి అనుగుణంగా రుచి ఉన్న ఆ వంటశాలలో బంధాలు తరతరాలుగా నిర్మించబడతాయి. ఇప్పుడు మా వంటగది నుంచి మీ వద్దకు రెడీ మిక్స్ రూపంలో కొన్ని ఆహార ప్రొడక్ట్స్ వస్తున్నాయి.. మీరు కూడా మీ ఇంట్లోనే వాటిని ఆస్వాదించండి. అని ఉపాసన ఇన్‌స్టా వేదికగా రాసుకోచ్చారు. ఇందులో ఉండే ఫుడ్ ప్రొడక్ట్స్ రెసిపీలన్ని మెగాస్టార్ సతీమణి సురేఖ చేసినవి కావడం విశేషం. కాగా.. ఈ ఫుడ్ ప్రొడక్ట్స్ అన్నీ athammaskitchen.com వెబ్‌సైట్ ద్వారా అందుబాటులో ఉండనున్నట్లు ప్రకటించారు.

తొలి సూపర్ వుమెన్ మూవీ ఇంద్రాణి

యానీయా భరద్వాజ్, కబీర్ దుహాన్ సింగ్ ప్రధాన పాత్రలలో నటిస్తోన్న లేటెస్ట్ మూవీ ఇంద్రాణి. అత్యాదునిక సాంకేతిక ప్రమాణాలతో, వినూత్నభరితమైన టైమ్ ట్రావెల్ కాన్సెప్టుతో తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషలలో ఈ మూవీ తెరకెక్కుతోంది.

ఇక ఈ సినిమాతో స్టీఫెన్ పల్లం దర్శకుడిగా పరిచయ మవుతుండగా వెరోనికా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై స్టాన్లీ సుమన్ బాబు, సుధీర్ వేల్పుల, KK రెడ్డి, జైసన్ సహా నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. సాయి కార్తిక్ సంగీత దర్శకత్వం వహించిన ఈ సినిమాకి ప్రనయిత జిజిన, గరీమా కౌశల్, ప్రతాప్ సింగ్, అజయ్, సప్తగిరి తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. ఇక ఇప్పటికే విడుదలైన టీజర్‌కి మంచి రెస్పాన్స్ రాగా తాజాగా ఈ మూవీ ట్రైలర్‌ను హైదరాబాద్‌లోని పార్క్ హయాత్ హోటల్‌లో రిలీజ్ చేశారు. ఇక ఈ కార్యక్రమానికి మెలోడి బ్రహ్మ మణిశర్మ, ప్రముఖ నిర్మాత అనీల్ సుంకర ముఖ్య అతిథులుగా హాజర య్యారు. ఇక ప్రముఖ నిర్మాత అనీల్ సుంకర మాట్లాడుతూ అమెరికాలో ఉంటూ కూడా ఇక్కడ మూవీ నిర్మించిన కేకే రెడ్డికి వారి మిత్రులకి ఆల్ ది బెస్ట్, అక్కడ ఉండి సినిమా నిర్మించడం ఎంత కష్టమో నాకు తెలుసు. సినిమా మీద ప్యాషన్ ఉంటే తప్ప అది సాధ్యం కాదన్నారు. వారు నా మిత్రులు అని చెప్పుకోవడానికి నేనే గర్వపడుతున్నా, ఇంద్రాణి పేరులోనే క్రియేటివిటీ ఉంది. పోస్టర్ చూడగానే డైరెక్టర్ విజన్ అర్థమైంది, ట్రైలర్ చాలా గ్రాండ్‌గా ఉంది. వారి కష్టం, ఖర్చు రెండు కనిపిస్తున్నాయి, ఏప్రిల్ 5న రిలీజ్ చేస్తున్నారు. వారికి మంచి సక్సెస్ రావాలని కోరుకుంటు న్నానన్నారు. డైరెక్టర్ స్టీఫెన్ పల్లం మాట్లాడుతూ.. ఈ కథ అనుకున్నప్పుడే పెద్దగా చేద్దాం అనుకున్నా, ట్రైలర్ చూస్తే ఇదే అత్యంత ఎక్కువ నిడివిగల ట్రైలర్, అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్‌తో కూడిన మంచి సైన్స్‌ఫిక్షన్ థ్రిల్లర్. ఈ సినిమా రెండుగంటల నలబై నిమిషాల పాటు ఒక విజువల్ వండర్‌గా ఉంటుంది. టైమ్ మెషిన్, రోబో ఇలా ప్రతీది సినిమా లో కీలకంగా ఉంటుంది, ఈ సినిమా తప్పకుండా ఆడియన్స్‌ని ఎంటర్టైన్ చేస్తుంది. రాబోయో 50 సంవత్సరాల్లో ఇండియా ఎంత అడ్వాన్స్‌డ్‌గా ఉండనుంది అనేది ఈ సినిమాలో చూపించాం. ఈ మూవీ యువతరానికి చాలా స్ఫూర్తి దాయకంగా ఉంటుందన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
19 ఫిబ్రవరి 2024

సేవాభావంతో విధులు నిర్వర్తించాలి

- సిబ్బందికి టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ సూచన
- వరంగల్ జెడ్ఎస్టీసీలో మేడారం జాతర సన్నద్ధత సమావేశం

వరంగల్, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) : మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతరలో సేవా భావంతో విధులు నిర్వర్తిస్తూ, భక్తులకు నాణ్యమైన, మెరుగైన సేవలు అందించాలని తమ సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) సూచించారు. అమ్మవార్లను దర్శించుకోవడానికే వచ్చే భక్తులకు రవాణాపరంగా ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన దిశానిర్దేశం చేశారు. వరంగల్‌లోని జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కాలేజీ (జెడ్ఎస్టీసీ)లో ఆదివారం మేడారం జాతర టీఎస్ఆర్టీసీ సన్నద్ధత సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి సంస్థ ఎండీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి మేడారం జాతరలో విధులు నిర్వర్తించేందుకు వచ్చిన అధికారులనుద్దేశించి ఆయన మాట్లాడారు. జాతరలో సిబ్బందికి కేటాయించిన స్థానాలలో వారు మాత్రమే విధులు నిర్వహించేలా చూడాలని అధికారులకు సూచించారు. భక్తులకు నిస్వార్థమైన సేవలు అందించి సంస్థకు మంచి పేరును తీసుకురావాలన్నారు. మేడారం జాతరకు మహాలక్ష్మీ- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అందుబాటులో ఉంటుందని, సిబ్బంది దీనిని ఒక ఛాలెంజ్‌గా తీసుకుని జాతరలో ఈ పథకాన్ని విజయవంతంగా అమలు చేయాలన్నారు. జీరో ఫెయిల్యూర్స్ తో పాటు యాక్సిడెంట్ ఫ్రీగా జాతర జరిగేలా ప్రతి ఒక్క సిబ్బంది కృషి చేయాలని పిలుపునిచ్చారు. డ్రైవర్లు ప్రమాదాలకు అవకాశం కల్పించవద్దని, భక్తులతో మర్యాదపూర్వకంగా మెలగాలని సూచించారు. మేడారం మహా జాతరలో దాదాపు 15 వేల మంది సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారని, వారికి వసతి సౌకర్యం, భోజన విషయంలో ఎలాంటి రాజీ పడొద్దని అధికారులను ఆదేశించారు. మేడారం జాతరలో విధులు నిర్వర్తించే టీఎస్ఆర్టీసీ సిబ్బంది కోసం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారంతో రూపొందించిన టీ షర్ట్ లను సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఆర్టీసీ సీవోవో డాక్టర్ రవిందర్, జాయింట్ డైరెక్టర్ అపూర్వ రావు, ఈడీలు మునిశేఖర్, కృష్ణకాంత్, వెంకటేశ్వర్లు, రఘునాథ రావు, తదితరులు పాల్గొన్నారు.

డబ్ల్యుబీఏఎఫ్‌లో సీనియర్ అసోసియేట్‌గా
నవాబ్‌మీర్ నాసిర్ అలీ ఖాన్‌కు ఆహ్వానం



హైదరాబాద్, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) : హైదరాబాద్‌లోని రిపబ్లిక్ ఆఫ్ కజకిస్థాన్ కాన్సుల్ డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్ వరల్డ్ బిజినెస్ ఏంజిల్స్ ఇన్వెస్ట్‌మెంట్ ఫోరమ్ (డబ్ల్యుబీఏఎఫ్) తాలూకా ఎంటర్‌ప్రెన్యూర్స్ గ్రూప్‌లో డిప్లమసీ ఇన్ యాక్షన్‌లో సీనియర్ అసోసియేట్‌గా ఉండేందుకు ఆహ్వానం అందింది. వరల్డ్ బిజినెస్ ఏంజిల్స్ ఇన్వెస్ట్‌మెంట్ ఫోరమ్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ బేబర్స్ అల్తుంటాస్ డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్‌కు స్వయంగా ఆహ్వానాన్ని అందించారు. వరల్డ్ బిజినెస్ ఏంజిల్స్ ఏంజిల్స్ ఇన్వెస్ట్‌మెంట్ ఫోరమ్ అనేది జీ20 గ్లోబల్ పార్టనర్‌షిప్ ఫర్ ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్ (జీపీఎఫ్ఐ) అనుబంధ భాగస్వామి. సీనియర్ అసోసియేట్‌గా సహకారాన్ని పెంపొందించడం, గ్లోబల్ బిజినెస్ లో సానుకూల మార్పులో నడిపించడం ఉంటాయి. ఈ సందర్భంగా డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్ మాట్లాడుతూ ప్రతిష్టాత్మక సంస్థలోనికి సభ్యుడిగా ఆహ్వానించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. డబ్ల్యుబీఏఎఫ్ సభ్యులుగా బేబర్స్ అట్లుంటాస్‌తో సహకరించేందుకు ఎదురు చూస్తున్నానన్నారు. గ్లోబల్ బిజినెస్లో సానుకూల మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో పని చేసేందుకు ఆసక్తిగా ఉన్నానని తెలిపారు. విశిష్ట ఆలోచనాపరులు ఉన్నది ఈ వరల్డ్ బిజినెస్ ఏంజిల్స్ ఇన్వెస్ట్‌మెంట్ ఫోరమ్. ఉత్తర మాసిడోనియా 4వ అధ్యక్షుడు ప్రొఫెసర్ జార్జ్ ఇవనోవ్, క్రొయేషియా 3వ అధ్యక్షుడు ప్రొఫెసర్ డాక్టర్ ఎస్సీ ఇవో జోసిపోవిక్, గినియా మాజీ ప్రధాన మంత్రి, ఐక్యరాజ్యసమితి ఆర్థిక, సామాజిక మండలి మాజీ ఉపాధ్యక్షుడు లాన్సనా కౌయాటే, థాయిలాండ్ మాజీ ఉప ప్రధానమంత్రి ప్రొఫెసర్ యంగ్యూత్ యూత్వాంగ్, పోర్చుగల్ మాజీ ఉప ప్రధాన మంత్రి, విద్యా మంత్రి ఆంటోనియో శాంటోస్, కొసోవా మాజీ ఆర్థిక మంత్రి ప్రొఫెసర్ హైక్మేట్ బజ్రామి, కాంగో ఎస్ఎంఈ అభివృద్ధి మాజీ మంత్రి వైనీ అడిలైడ్ మౌగనీ, అల్బేనియాలోని ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ రక్షణ కోసం మాజీ మంత్రి ఎడ్వర్డ్ షాల్సీ, ఘనా టూరిజం మంత్రి డాక్టర్ ఇబ్రహీం మొహమ్మద్ అవల్, కోస్టా రికా మాజీ విదేశాంగ మంత్రి మాన్యుయెల్ ఏ గొంజాలెజ్-సాన్జ్, ట్యునీషియా మాజీ డిజిటల్ ఎకానమీ మంత్రి నూమనే ఫెహ్రీ, సింగపూర్ మాజీ పార్లమెంటు సభ్యుడు ప్రొఫెసర్ ఇంద్రజిత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా మున్సిపాలిటీని
అభివృద్ధికి సహకరిస్తా

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి) : పార్టీలకు అతీతంగా మహబూబ్ నగర్ మున్సిపాలిటీ అభివృద్ధికి అన్నిరకాలుగా సహకరిస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తో కలిసి నూతనంగా ఎన్నికైన మహబూబ్ నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ మహమ్మద్ షబ్బీర్ అహ్మద్ మరియు మద్దతు ఇచ్చిన కౌన్సిలర్లు ముఖ్యమంత్రి ని వారి నివాసం లో కలిశారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కి ప్రతి కౌన్సిలర్ ను ముఖ్యమంత్రికి పరిచయం చేసారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మహబూబ్ నగర్ ఇన్నాళ్లు అభివృద్ధి కి దూరం అయ్యిందని, ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, ప్రజలకు మెరుగైన సేవలు అంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కౌన్సిలర్లకు సూచించారు. నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ , వైస్ చైర్మన్ మహమ్మద్ షబ్బీర్ అహ్మద్ లకు శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ మున్సిపాలిటీని పార్టీలకు అతీతంగా అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకోవాలని అందుకు తమ పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్, మారేపల్లి సురేందర్ రెడ్డి, మహబూబ్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

అ'విశ్వాసం' నెగ్గేనా...?

- నేడే తేలనున్న అవిశ్వాస పరీక్ష
- భారీ బందోబస్తు మధ్య బల నిరూపణ
- జవహర్ నగర్‌లో ఉత్కంఠ లేపనున్న మేయర్ ఎన్నిక

జవహర్ నగర్, ఫిబ్రవరి 18 (జనంసాక్షి): అవిశ్వాసంపై... విశ్వాసం నెగ్గేనా అంటూ జవహర్ నగర్ ప్రజలు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. గత కొంత కాలంగా మేయర్ పై అవిశ్వాసం పెట్టాలని క్యాంపు రాజకీయాలు రసవత్తరంగా సాగుతున్నాయి . రెండు క్యాంపుల్లోని కార్పొరేటర్లు పర్యటనల్లో మునిగితేలుతూ... సోమవారం అవిశ్వాస సమరానికి రానున్నారు. జవహర్ నగర్ కార్పొరేషన్ లో మొత్తం 28 మంది కార్పొరేటర్లు ఉండగా... మేయర్ వ్యతిరేక వర్గంలో 19మంది ఉన్నారు, కావ్యకు అనుకూలంగా 7మంది ఉండగా, తటస్థంగా కాంగ్రెస్ కార్పొరేటర్, 16వ డివిజన్ కార్పొరేటర్ మరణించారు. మేయర్ ను దించడానికి మాజిక్ ఫిగర్ 18మంది అవసరం కాగా 19మంది ఉన్నారు. మేయర్ వర్గం విజయం తమదేనంటూ, మరో వర్గం విజయం మాదే అంటూ ఒకరికోకరు ధీమా వ్యక్తం చేస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే చుట్టే క్యాంపు రాజకీయం... మేయర్ వ్యతిరేక వర్గం కార్పొరేటర్లు మాజీ ఎమ్మెల్యే కనుసన్నుల్లోనే క్యాంపు రాజకీయం చేస్తున్నారని గుసగుసలు. ఎలాగైనా పట్టు సాధించాలని లేకుంటే కాంగ్రెస్ లో గుర్తింపు లభించదని పట్టు విడవని విక్రమార్కుడిలా అన్ని తానై నడిపిస్తున్నాడు. అధికార పార్టీ పెద్దల హస్తంతోనే మేయర్ కావ్యను పదవి దించాలని పన్నాగం పన్నినట్టు తెలుస్తుంది. అవిశ్వాసం నెగ్గిన వెంటనే 19మంది కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీలోకి వస్తారని మాజీ ఎమ్మెల్యే విశ్వాసం. మేయర్ కావ్య కాంగ్రెస్ పార్టీలోకి వస్తానంటే వద్దంటూ ఆపిందని సోషల్ మీడియాలో శిఖార్లు చక్కర్లు కొట్టింది. మేమే నెగ్గుతామంటూ మేయర్ వర్గం ధీమా... అవిశ్వాస పరీక్షలో మేమే నెగ్గుతామంటూ మేయర్ వర్గం కార్పొరేటర్లు ధీమా వ్యక్తం చేస్తున్నారు. వ్యతిరేక శిబిరంలోని కొంత మంది కార్పొరేటర్లు మాతో టచ్లో ఉన్నారని... ఎలాగైనా మాకే ఓటు వేస్తారని ధీమాతో ఉన్నారు. ధీల్ కుదరలేదనే బడా నాయకుడు... మేయర్ కావ్యపై అవిశ్వాసానికి తెరలేపారని మండిపడుతున్నారు. న్యాయం మావైపే ఉందని విశ్వాసం చూపుతున్నారు.

నేడే తేలనున్న అవిశ్వాసం

అవిశ్వాస పరీక్ష సోమవారం ఉదయం 11గంటలకు తేలనుంది. భారీ బందోబస్తు నడుమ సరాలు తెగే ఉత్కంఠకు నేటితో తెరపడనుంది. కొత్త మేయర్ ఎవరనేది జవహర్ నగర్ ప్రజలు ఎదురు చూస్తున్నారు. అవిశ్వాసంతో కార్పొరేషన్ లో అభివృద్ధి కుంటపడిందని... కొత్త మేయర్ వస్తే ప్రగతి చెందాలని జవహర్ నగర్ ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

అనూస్ నేచర్ క్యూర్ క్లినిక్ ప్రారంభం

- ప్రారంభించిన ఐవీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా

హైదరాబాద్, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) : హైదరాబాద్‌లోని ఎన్జీవోస్ కాలనీ, వనస్థలిపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన అనస్ నేచర్ అనూస్ నేచర్ క్యూర్ క్లినిక్‌ను ఐవీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా ప్రారంభించారు. కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా ముందుగా వారికి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతించి, శాలువతో సన్మానించారు. తదనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ అనూస్ నేచర్ క్యూర్ క్లినిక్ సహకారంతో ఏర్పాటుచేసిన ఉచిత హెల్త్ సెంటర్‌ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎన్జీవోస్ కాలనీ ప్రజల కోసం ఏర్పాటు చేయడం అభినందనీయమని, హాస్పటల్లో వైద్య ధరలు పెరుగుతున్న వేళ ఇటువంటి ఉచిత హెల్త్ క్యాంప్‌ను ఏర్పాటు చేసి తమ ఉదారతను చాటుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా అనూస్ నేచర్ క్యూర్ క్లినిక్ యజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవకాశాన్ని కాలనీవాసులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఐవీఎఫ్ రాష్ట్ర సెక్రటరీ జగదీష్, కార్పొరేటర్ లచ్చిరెడ్డి, డా.ఎమ్. అనురాధ, డాక్టర్ ఎంఏ హకీమ్, డా. అదెం మనోహర్ , ఆర్గనైజర్స్, కాలనీవాసులు, ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఏకగ్రీవ ఎన్నిక

మంచిర్యాల, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని జడ్పీ బాలుర పాఠశాల ఆవరణలో ఆదివారం ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఎన్నిక ఏకగ్రీవం జరిగింది, రాష్ట్ర ఒలంపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పి మల్లారెడ్డి ఒలంపిక్ రాష్ట్ర సంఘం తరపున పరిశీలకునిగా వ్యవహరించగా జిల్లా క్రీడా ప్రాధిక సంస్థ పరిశీలకునుగా రాజేష్ వ్యవహరించగా ఎలక్షన్ అధికారిగా అడ్వకేట్ నిమ్మతి శ్రీనివాస్ వ్యవహరించారు, ఎన్నికకు ముందు ఉమ్మడి జిల్లాలోని క్రీడా సంఘాలు ఎగ్జిక్యూటివ్ మీటింగ్ పెట్టుకుని జిల్లా ఒలంపిక్ సంఘం కమిటీని ఏకగ్రీవంగా తీర్మానం చేసుకున్నారు, ఎన్నికల పరిశీలకులు, ఎన్నికల అధికారి నూతనంగా ఎన్నిక కాబడిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ కమిటీని ప్రకటించారు. చీఫ్ పాట్రన్ గా డాక్టర్ ఎస్ వేణుగోపాల చారి, చైర్మన్గా కే పార్థసారథి, అధ్యక్షులుగా బి గోవర్ధన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఆర్ నారాయణ రెడ్డి, జనరల్ సెక్రెటరీగా పి రఘునాథరెడ్డి, ట్రెజరర్ గా కనపర్తి రమేష్, ఉపాధ్యక్షులుగా ఈ రామచందర్, ఎన్ శ్రీధర్ రెడ్డి, ఎం సాంబమూర్తి, యు చంద్రమోహన్ గౌడ్, ఎం శ్రీనివాస్, కే చంద్రయ్య, జాయింట్ సెక్రటరీలుగా పుల్లూరి సుధాకర్, సుకుమారా ఫ్రాన్సిస్, బి.రమేష్, కే శేఖర్, కే పాండు నాయక్, కే శ్రీనివాసరాజు, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లుగా ఆర్ శ్రీనివాస్ రెడ్డి, ఈ మారయ్య, ఎల్ శరత్ బాబు, బి శ్రీనివాస్ గౌడ్, డి దేవేందర్, ఎన్ హరిచరణ్, భూమన్న, ఈశ్వర చారి, మహేందర్ సింగ్, చీఫ్ అడ్వైజర్‌గా కే.సుదర్శన్ గౌడ్, అడ్వైజర్స్‌గా బి బాబురావు, పరిమళ, లీగల్ అడ్వైజర్లుగా చిట్ల రమేష్, నిమ్మతి శ్రీనివాస్, టెక్నికల్ అడ్వైజర్ గా ఎండి నజీర్ లను ఎన్నుకున్నారు.

ప్రజలు పుకార్లు నమ్మవద్దు

- అనుమానిత వ్యక్తుల సమాచారం పోలీసు వారికి తెలపాలి
- పిల్లలను కిడ్నాప్ చేసే వారంటూ దాడులు చేయవద్దు
- జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి) : పిల్లలను కిడ్నాప్ చేసే గ్యాంగ్ లు తిరుగుతున్నాయని కొద్ది రోజులుగా పుకార్లు వస్తున్నాయని, ఇలాంటివి ప్రజలు నమ్మవద్దని, ఇది పుకారు మాత్రమేనని, దీనిలో వాస్తవం లేదని, జిల్లా పోలీస్ పటిష్ట నిఘా ఉంచినట్లు జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో తొగర్రాయి గ్రామంలో ప్రజలు అనుమానంతో ఒక వ్యక్తిపై దాడి చేసి పట్టుకుని పోలీసు వారికి అప్పగించారని, కోదాడ రూరల్ పోలీసు వారు ఘటన స్థలానికి చేరుకుని అనుమానిత వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించగా అతని మానసిక స్థితి సరిగా లేదని తెలిసిందన్నారు. పుకార్లు సృష్టించి ప్రజల్లో భయాందోళనలు కలిగించవద్దని కోరారు. ప్రజలు, తల్లిదండ్రులు పుకార్లను నమ్మవద్దన్నారు. అనుమానిత వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసు అధికారులకు, దయల్ 100 కు, సూర్యాపేట జిల్లా పోలీసు స్పెషల్ బ్రాంచ్ కంట్రోల్ నంబర్ 8712686026 తెలపాలని అన్నారు.అనుమానంతో ఎవరిపై భౌతిక దాడులకు పాల్పడవద్దని కోరారు.

స్నేహమంటే ఇదేరా!

- మిత్రుని కుటుంబానికి ఆర్థికసాయం అందించిన చిన్ననాటి మిత్రులు

బచ్చన్నపేట ఫిబ్రవరి 18(జనం సాక్షి) : బచ్చన్నపేటలో ఎస్ఎస్సీ మిలీనియం బ్యాచ్ సహాయనిధి తరఫున కొంత కాలం క్రితం పదవ తరగతిలో చదువుకున్న మిత్రుడు బసిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ బాలగోని పరశురాములు అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబానికి అండగా నిలవాలని గతంలో స్నేహితులందరూ కలిసి ఏర్పాటు చేసుకున్న శాశ్వత సహాయనిధి నుండి పరశురాములు కూతురు పవిత్ర పేరు మీద 50 వేల రూపాయల ఫిక్స్ డిపాజిట్ చేసి బాండును ఆదివారం వారి కుటుంబ సభ్యులకు అందించి స్నేహమంటే ఇదేరా అని గ్రామస్తులతో అభినందనలు పొందారు. రాబోయే రోజుల్లో కూడా ఆ కుటుంబానికి అండగా ఉంటామని అధ్యక్షుడు వెంకటేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సహాయనిది కమిటీ ప్రధాన కార్యదర్శి నీల కుమారస్వామి, కోశాధికారి బొమ్మన శ్రీనివాస్ బ్యాంకు వ్యవహారాల ఇంచార్జ్ వేముల గణేష్, ఉపాధ్యక్షుడు కొత్త శ్రీనివాస్ కార్యదర్శులు కుడికాల సతీష్ ,బుర్ర శ్రీనివాస్, రావుల ఉపేందర్, బొమ్మేన ప్రసాద్ తదితర మిత్రులు ఉన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2002/12105